ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధవారం, సెప్టెంబర్ 03, 2014,

ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము-3, నంబరు-12,

జయనామ సంవత్సరం, భాద్రపదం-12.

**WEDNESDAY, THE 3RD DAY OF SEPTEMBER, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - 3, NO.12,**

**12TH BHADRAPADAM, 1936 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**బుధవారం, సెప్టెంబర్ 03, 2014.**

## అధికార నివేదిక

**---**

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – ప్రకటనలు

(2) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం

(3) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

(4) నియమముల సమితి నివేదిక సమర్పణ

(5) ప్రభుత్వ ప్రతిపాదనలు

(6) ప్రత్యేక ప్రస్తావన

(7) ప్రాథమిక విద్యపై లఘుచర్చ కొనసాగింపు.

---

## ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
## WEDNESDAY, THE 3RD DAY OF SEPTEMBER, 2014

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

### సభా కార్యక్రమం

### ప్రకటనలు

MR. CHAIRMAN:

ANNOUNCEMENT-1

I am to announce to the House that under Rule 10 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the election of the Deputy Chairman will be held at 11.00 A.M. on 4th September, 2014.

Nomination papers for the election of the Deputy Chairman shall be delivered to the Secretary at any time between 10.30 A.M. and 5.00 P.M. on 03.09.2014 either by the Proposer or the Candidate nominated. The nomination papers are available with the Secretary, Legislature."

ANNOUNCEMENT-2

I am to announce to the House that I have received a message from the Deputy Chief Minister (Home) requesting to delete the Paras 3 and 4 of the written statement circulated in the House on 01.09.2014 while answering to Calling Attention notice, given notice of by Smt. Pamidi Samanthakamani, Smt. Nannapaneni Raja Kumari, Smt. Angoori Lakshmi Shiva Kumari and Smt. Balashali Indira.

**Accordingly, the above paras are deemed to have been deleted from the answer and the relevant portions of the Proceedings are expunged.**

### సభా కార్యక్రమం

ADJOURNMENT MOTION

The adjournment motion notice given by Sri M.V.S. Sarma and Sri Y. Srinivasulu Reddy regarding payment of huge amount of dues to the sugarcane need to discuss about the hunger strike of aided school staff at Hyderabad, demanding Implementation of Act 37 with prospective effect by honouring the assurances made by the Government several times in the Council is disallowed.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం) ః అధ్యక్షా, ఒక్క విషయం మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తరపున ముగ్గురు మంత్రులు ఇక్కడే ఉన్నారు కాబట్టి ఈ విషయాలను పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఒక అసాధారణమైన పరిస్థితి విజయనగరం జిల్లాలో నెలకొని వుంది. సీతానగరం మండలం, లచ్చాయిపేట దగ్గర ఎన్‌సిఎస్ షుగర్స్ పేరుతో ఒక ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీ నడుస్తోంది. జనవరి, 2014 నుండి నేటి వరకు సుమారు రూ.30 కోట్ల వరకు ఈ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు బకాయిపడి ఉన్నారు. కొన్ని వందల కోట్ల మేర వాళ్లు బకాయిపడి ఉన్నారు. రైతులకు

చెల్లించాల్సిన డబ్బులతో విజయనగరం జిల్లాలో ఆయన పెద్ద షాపింగ్ మాల్ కట్టుకుని, దాని మీద వ్యాపారం చేసుకుంటున్నాడు, వేరే ప్రైవేటు సంస్థలు నడుపుకుంటున్నాడు. ప్రభుత్వం ఎనిమిదిసార్లు జోక్యం చేసుకుని, మేం బకాయిలిప్పిస్తామని చెప్పి రైతులను సంతృప్తి పరిచి, మళ్లా వాళ్ల చేత పంట వేయించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, అదే రైతులకు బకాయిలు చెల్లించాల్సిన యాజమాన్యం పట్ల కూడా కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సమస్య విషయంలో ప్రభుత్వ ప్రతినిధులు ఎవరైనా హామీనిస్తే మంచిది. ఎందుకంటే ఆ రైతులు నిన్నటి నుండి రోడ్డు మీద బైఠాయించారు. ఆ సీతానగరం రోడ్డు మీద పది వేల మంది చెరుకు రైతులు చాలా ఆందోళనలో ఉన్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఇది రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమ ప్రభుత్వం కాబట్టి, వెంటనే స్పందించి మంత్రివర్యులు ఎవరన్నా మాట్లాడితే బాగుంటుంది. ఎందుకంటే, అక్కడ చాలా పెద్ద ఎత్తున ఆందోళన ఉంది. రైతులకు చెల్లించాల్సిన డబ్బులు తీసుకెళ్లి షాపింగ్ మాల్ కట్టుకుని దాంతో అతను వ్యాపారం చేసుకుంటున్నాడు. జిల్లా కలెక్టర్ చెప్పినా కూడా అతను ఖాతరు చేయని పరిస్థితి ఉంది కాబట్టి, ప్రభుత్వం దాని మీద స్పందించాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః ఈ సీతానగరం షుగర్ ఫ్యాక్టరీ విషయాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లండి.

శ్రీ శిద్ధా రాఘవరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శర్మ గారు చెప్పిన విషయాన్ని నేను వెంటనే మంత్రిగారికి తెలియపరిచి, దాని మీద తగు చర్యలు తీసుకునేలా చూస్తాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ఒక్క నిమిషం. ప్రత్యేక ప్రస్తావన ఉంది. అధ్యక్షా, ఒంగోలు పట్టణానికి సమీపంలోని పేర్నమిట్ట గ్రామం దగ్గర శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల, శ్రీ గురుదత్త కళాశాలలు అనేక సంవత్సరాలుగా నిర్వహించబడుతూ, అనేక వేల మంది బాలబాలికల్ని హాస్టళ్లలో ఉంచి, అక్కడ విపరీతమైన దోపిడీ చేస్తున్నారు. దీనికి అదనంగా ఇంకో సంఘటన జరిగింది. నిన్నటి రోజున ఎనికపాటి వాణీ అనే అమ్మాయి, బ్రహ్మయ్య అనే అతను ఆమె తండ్రి. ఆ అమ్మాయిపై పదవ తరగతి నుండి కళాశాల డైరెక్టరు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదు చేసినా, వారు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, విద్యా శాఖాధికారులు కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని, ఆ అమ్మాయి తల్లిదండ్రుల్ని సైతం బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిసింది.

మిస్టర్ ఛైర్మన్ః చంద్రశేఖర్ రావు గారూ, మీరు ఈ అంశాన్ని ప్రత్యేక ప్రస్తావన క్రింద ఇచ్చారు.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావుః అవును సార్.

MR. CHAIRMAN: You please mention this after tea break. So that, somebody will answer. మీరు ప్రత్యేక ప్రస్తావన క్రింద రాసిచ్చారు. కాబట్టి, టీ బ్రేక్ తరువాత టేకప్ చేద్దాము. Now, I am taking up the Question No. 5 (7308) – ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు.

### ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు

ప్రశ్న నెం.7308 (115)
శ్రీ పి.జె. చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) విశాఖపట్నం జిల్లాలోని 11 ఏజెన్సీ మండలాలలో సరి అయిన రోడ్లు లేని విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, రోడ్లు వేయడం కోసం ప్రతిపాదనల వివరాలేమిటి?

గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ శిద్దా రాఘవరావు):

అ & ఆ) లేదండీ. విశాఖపట్నం జిల్లాలోని 11 ఏజెన్సీ మండలాలలో ప్రస్తుతమున్న రోడ్లు, భవనాల శాఖ రోడ్డు నెట్ వర్కు సరిగానే వుంది. రోడ్డు నెట్ వర్కు మొత్తం పొడవు 637.740 కిలోమీటర్లు. అందులో అధిక భాగం మంచి స్థితిలోనే వుంది. భారీ వర్షాలు, మంచు వంటి గాలి వానలతో కూడిన వాతావరణ పరిస్థితుల కారణంగా ఆ రోడ్లు దెబ్బతిన్నందున 11 ఏజెన్సీ మండలాలలోని కొన్ని రోడ్ల మార్గాలను బాగు చేయవలసిన అవసరం వుంది.

అమలు వివిధ దశలలో ఉన్న వివిధ పథకాల క్రింద చేపట్టిన పనుల జాబితాలను 1వ అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది. తదుపరి అభివృద్ధి కోసం ట్రైబల్ నోడల్ ఏజెన్సీకి సమర్పించిన పనుల జాబితాను II-వ అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

## ప్రశ్న నెం.7308 కు సంబంధించిన అనుబంధం-I

### అమలు వివిధ దశలలో ఉన్న వివిధ పథకాల క్రింద చేపట్టిన పనుల జాబితా

| వరుస సంఖ్య | పథకం పేరు | పనుల సంఖ్య | కిలో మీటర్ల సంఖ్య | వంతెనలు | మొత్తం (లక్షలలో) | స్థితి |
|---|---|---|---|---|---|---|
| 1. | కొరినెట్ | 1 | 15 | -- | రూ.1000.00 | ఎ/ఎస్ అంగీకరించింది. టి/ఎస్ అంగీకరించాల్సి ఉంది మరియు ఏజెన్సీని ఏర్పాటు చేయవలసి ఉంది. |
| 2. | నాబార్డు | 17 | 40 | 13 | రూ. 4466.00 | పనులన్నీ కొనసాగుతున్నాయి. |
| 3. | ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ | 7 | 77.74 | -- | రూ. 4055.00 | కొనసాగుతున్నాయి. |
| 4. | ఎపిఆర్డిఎఫ్ | 19 | 81.819 | -- | రూ. 1477.00 | కొనసాగుతున్నాయి. |
| 5. | 13వ ఎఫ్‌సి | 9 | 93.60 | -- | రూ. 1031.00 | పూర్తయినాయి. |
| 6. | గిరిజన ఉప-ప్రణాళిక | 42 | 265.57 | -- | రూ. 13322.00 | 22-పనులు పూర్తయినాయి. 3-పనులు కొనసాగుతున్నాయి. 3 - పనులు ఒప్పందాన్ని కుదుర్చుకొని పనిని ప్రారంభించవలసిఉంది. 14-పనులు టెండరు దశలో ఉన్నాయి. |
| 7. | ప్రత్యేక మరమ్మతుల కార్యక్రమం | 9 | 67.97 | 1 | రూ. 1272.00 | 8 పనులు పూర్తయినాయి. 1 పని టెండరు దశలో ఉంది. |

సిద్దా రాఘవరావు,
రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి

ప్రశ్న నెం.7308 కు సంబంధించిన అనుబంధం-II

కొనసాగుతున్న ఉన్న వివిధ పథకాల క్రింద చేపట్టిన పనుల జాబితా

| వరుస సంఖ్య | పనిపేరు | పథకం | పొడవు కి.మీ.లలో | అంచనా మొత్తం |
|---|---|---|---|---|
| | సిఆర్ఎఫ్ | | | |
| 1. | విశాఖపట్నం జిల్లాలో 96/0 కి.మీ. నుండి 97/6 & 117/0 నుండి 120/0 వరకు నర్సీపట్నం-చింతపల్లి-సీలేరు రోడ్డును పటిష్టపరచడం. | సిఆర్ఎఫ్ | 4,600 | 190.00 |
| 2. | విశాఖపట్నం జిల్లాలోని 86/3 కి.మీ. నుండి 90/0 వరకు నర్సీపట్నం-చింతపల్లి-సీలేరు రోడ్డును పటిష్టపరచడం. | సిఆర్ఎఫ్ | 3,700 | 100.00 |
| 3. | విశాఖపట్నం జిల్లా, చింతపల్లి బ్రాంచి రోడ్డును 0/0 కి.మీ. నుండి 0/900 కి.మీ. వరకు వెడల్పు చేసి, పటిష్టపరచడం. | సిఆర్ఎఫ్ | 0.900 | 225.00 |
| | నాబార్డు | | | |
| 4. | విశాఖపట్నం జిల్లాలోని పాడేరు-సుజనకోట - దుడుమ రోడ్డులో 48/8-10 కి.మీ. ల వంతెన నిర్మాణం | నాబార్డు | వంతెన | 120.00 |
| | టిఎస్పి | | | |
| 5. | కె.డి.పేట నుండి చింతపల్లి రోడ్డు వరకు 3/0 కి.మీ. ల నుండి 9/0, 27/0 నుండి 28/0 మరియు 35/0 నుండి 36/0 మేరకు అభివృద్ధి పనులు. | టిఎస్పి | 8.000 | 150.00 |

-2- p.t.o

| | | | | |
|---|---|---|---|---|
| 6. | విశాఖపట్నం జిల్లా, పాడేరు-సుజన కోట- నుండి 97/6 & 117/0 నుండి దుడుమ రోడ్డుకు 48/8-10 కి.మీ. ల వంతెనను పునర్ నిర్మించడం. | టిఎస్‌పి | వంతెన | 120.00 |
| 7. | విశాఖపట్నం జిల్లాలోని వడ్డాది-పాడేరు రోడ్డుకు 16/8 కి.మీ. ల నుండి 21/6, 22/8 నుండి 28/0, 30/7 నుండి 31/0, 34/0 నుండి 35/0 కి.మీ. మరియు 36/0 కి.మీ. నుండి 36/8 కి.మీ. వరకు మెరుగుదలలు. | టిఎస్‌పి | 12.100 | 160.00 |
| 8. | విశాఖపట్నం జిల్లాలో 10.8 కి.మీ.ల నుండి 23.40 కి.మీ.ల వరకు సుర్మట్టి, మద్దిగరువు & బొండపల్లి మీదుగా పిఎల్.రోడ్డు నుండి బంగారుమెట్ట రోడ్డుకు మెరుగుదలలు. | టిఎస్‌పి | 12.600 | 160.00 |
| 9. | 68/0 కి.మీ. ల నుండి 78/0 కి.మీ. వరకు (3.66 నుండి 5.50 మీ.) ఎన్‌సిఎస్ రోడ్డును వెడల్పుచేయడం. | టిఎస్‌పి | 10.000 | 1000.00 |
| 10. | 78/0 కి.మీ. ల నుండి 88/0 కి.మీ. వరకు (3.66 నుండి 5.50 మీ.) ఎన్‌సిఎస్ రోడ్డును వెడల్పుచేయడం. | టిఎస్‌పి | 10.000 | 1000.00 |
| 11. | 95/0 కి.మీ.ల నుండి 105/0 కి.మీ. (3.66 నుండి 5.50 మీ.) వరకు ఎన్‌సిఎస్ రోడ్డును వెడల్పుచేయడం, పటిష్టపరచడం. | టిఎస్‌పి | 10.000 | 1000.00 |

-3-

| | | | | |
|---|---|---|---|---|
| 12. | 105/0 నుండి 115/0 కి.మీ. వరకు (3.66 నుండి 5.50 మీ.) ఎన్‌సిఎస్ రోడ్డును వెడల్పుచేయడం, పటిష్టపరచడం. | టిఎస్‌పి | 10.000 | 1000.00 |
| 13. | 0/0 కి.మీ. ల నుండి 6/0 కి.మీ. వరకు లంబసింగి నుండి తాజంగి వరకు రోడ్డు మెరుగుదలలు. | టిఎస్‌పి | 6.000 | 100.00 |
| 14. | ఎ) విశాఖపట్నం జిల్లాలోని అడ్డుమంద రోడ్డు మీదుగా పాడేరు-అరకు (ఆర్&బి) రోడ్డు నుండి చిలకమామిడి గెడ్డ చెక్‌పోస్టు వరకు 0/0 కి.మీ.నుండి 5/7 కి.మీ. ల వరకు రోడ్డు మెరుగుదలలు.<br><br>(బి) విశాఖపట్టణం జిల్లాలోని అదరిమెట్ట రోడ్డు మీదుగా పాడేరు-అరకు (ఆర్&బి) రోడ్డు నుండి సన్యాసమ్మపాలెం రోడ్డు వరకు మెరుగుదలలు. | టిఎస్‌పి | 6.390 | 90.00 |
| 15. | విజయనగరం జిల్లాలోని వడ్డాది-పాడేరు రోడ్డుకు 16/4 కి.మీ. ల నుండి 28/0 కి.మీ.లకు నుండి రక్షణ గోడలు, పిట్టగోడలు, క్రాష్ బారియర్లను నిర్మించడం. | టిఎస్‌పి | సిడి పనులు | 200.00 |
| 16. | విశాఖపట్టణం జిల్లాలోని వడ్డాది - పాడేరు రోడ్డుకు 44/2-4 కి.మీ.ల నుండి 40/8-10 కి.మీ.ల వరకు కల్వర్టులను పునర్‌నిర్మించడం. | టిఎస్‌పి | 2 సిడి పనులు | 40.00 |
| 17. | సుజన కోట బ్రాంచి రోడ్డు 0/4 & 4/2 కి.మీ. లకు దెబ్బతిన్న కాజ్‌వేల పునర్‌నిర్మాణం. | టిఎస్‌పి | 2 సిడి పనులు | 120.00 |

-4-

| | | | | |
|---|---|---|---|---|
| 18. | విజయనగరం జిల్లాలో నూర్‌మతి, మద్దిగరువు, బొండపల్లి మీదుగా పిఎల్ రోడ్డు నుండి బంగారు మెట్ట రోడ్డు వరకు 2/4 కి.మీ. నుండి 13/6-8 కి.మీ. వరకు దెబ్బతిన్న కల్వర్టుల పునర్‌నిర్మాణం | టిఎస్‌పి | 2 సిడి పనులు | 45.00 |
| | ఎస్‌ఆర్‌పి | | | |
| 19. | విశాఖపట్టణం జిల్లాలో 0/100 కి.మీ. నుండి 6/0 కి.మీ. వరకు లమ్మసింగి నుండి తాజంగి వరకు ప్రత్యేక మరమ్మతులు. | ఎస్‌ఆర్‌పి | 5.900 | 80.00 |
| 20. | విశాఖపట్టణం జిల్లాలో వడ్డాది - పాడేరు రోడ్డుకు 16/8 కి.మీ. నుండి 21/6, 22/8 నుండి 28/0 వరకు, 30/7 నుండి 31/0, 34/0 నుండి 35/0 వరకు మరియు 36/0 కి.మీ. నుండి 36/8 కి.మీ. వరకు ప్రత్యేక మరమ్మతులు. | ఎస్‌ఆర్‌పి | 12.100 | 153.00 |
| | ఐఎస్‌సి | | | |
| 21. | విశాఖపట్టణం జిల్లాలో 1/2 కి.మీ. నుండి 38/220 కి.మీ.లకు పాడేరు నుండి అరకు రోడ్డు వెడల్పు చేసి, పటిష్ఠ పరచడం, మెరుగుదల పనులు. | ఐఎస్‌సి | 37.020 | 3000.00 |
| | ఆర్‌డిసిని వెడల్పు చేయడం & పటిష్ఠపరచడం | | | |
| 22. | 0/0 కి.మీ. నుండి 17/0 కి.మీ. వరకు కే.డి. పేట చింతపల్లి రోడ్డును పటిష్ఠపరచడం | ఆర్‌డిసి వెడల్పు చేయడం, పటిష్ఠపరచడం | 17.000 | 400.00 |

-5-

| | | | | |
|---|---|---|---|---|
| 23. | 0/0 కి.మీ. నుండి 36/800 వరకు వడ్డాది పాడేరు రోడ్డును పటిష్టపరచడం. | ఆర్‌డిసి వెడల్పు చేయడం, పటిష్టపరచడం | 36.800 | 1500.00 |
| 24. | 86/3 కి.మీ. నుండి 120/0 కి.మీ.లకు నర్సీపట్నం - చింతపల్లి రోడ్డును పటిష్టపరచడం. | ఆర్‌డిసి వెడల్పు చేయడం, పటిష్టపరచడం | 33.700 | 300.00 |
| 25. | 0/0 కి.మీ. నుండి 0/9 కి.మీ. వరకు చింతపల్లి బ్రాంచి రోడ్డును పటిష్టపరచడం. | ఆర్‌డిసి వెడల్పు చేయడం, పటిష్టపరచడం | 9.000 | 180.00 |
| | | | 245.81 కి.మీ. | 11433.00 లక్షలు |
| | | | +2 వంతెనలు<br>+7 సిడి పనులు | |

సిద్దా రాఘవరావు,
రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి

ఉ.10.10

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు ప్రాంతంలో లేటరేట్ అక్రమ రవాణాకు సంబంధించి నేను వేసిన ప్రశ్నకు గనుల శాఖ మంత్రి గారు కూడా సమాధానం చెప్పారు. ఈ లేటరేట్‌ను అక్రమంగా తరలిస్తున్నటువంటి కాంట్రాక్టర్లు అక్కడున్న గ్రామాల ప్రజలు క్రిందికి రావడానికి రోడ్డు సౌకర్యం లేదు కాబట్టి, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కాబట్టి కాంట్రాక్టర్లే ఆ గనుల నుండి వచ్చే ముడి పదార్థాన్ని రవాణా చేసుకోవడానికి వీలుగా రోడ్లను నిర్మిస్తూ, మీకు రోడ్లు ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి గనుల త్రవ్వకానికి అభ్యంతరం పెట్టవద్దని అక్కడ నివసించే అమాయకులైన గిరిజనులను, ఆ గ్రామాలకు చెందిన సర్పంచులను మేనేజ్ చేసుకొని ఈ గనులలో ఉన్న ముడి పదార్థాలన్నింటిని తరలించుకుపోతున్నారు. ఈ ఓర్‌ను తరిలించేటప్పుడు అక్కడ నివసించే ప్రజల ఆరోగ్యానికి సంబంధించి కాని, ఆ ఓర్‌ను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో అక్కడున్న రోడ్లను వినియోగించుకొని కాంట్రాక్టర్లు అక్కడ నివసించే గిరిజనులను మోసం చేస్తున్న పరిస్థితులలో వారికి రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఉన్న రోడ్ల నిర్వహణ గురించి మాత్రమే మంత్రి గారు చెప్పారు. సంతోషం. కాని, ఇంకా రవాణా సౌకర్యం లేనటువంటి ఏజెన్సీ ప్రాంతాలు నూటికి 70 శాతానికి పైగా విడివిడిగా తండాలుగా, గ్రూపులుగా ఉన్నటువంటి వారికి ఏ విధమైన రోడ్డు connectivityని ఇస్తున్నామనే విషయం మీద స్పష్టమైన సమాధానం ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ సంవత్సరం టిఎస్‌పి గ్రాంటు క్రింద ఇచ్చిన దానిలో 30 శాతం వరకు అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అవి ఆర్ అండ్ బి రోడ్లు కాదని మంత్రి గారి సమాధానంలో వచ్చింది. ఈ టిఎస్‌పి గ్రాంట్ నుండైనా డబ్బును మంజూరు చేసి పాడేరు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. అధ్యక్షా, మనం కూడా ఇంతకుముందు అక్కడకు వెళ్లినప్పుడు వాళ్లు మాకు రోడ్డు వసతి లేదని చెప్పడం జరిగింది కాబట్టి ఆ రోడ్లను ఆర్ అండ్ బి ద్వారానే టిఎస్‌పి గ్రాంటు నుండి తీసుకొని అభివృద్ధి చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ సిద్ధా రాఘవరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, ఆ ఏరియాలో రోడ్ల పరిస్థితి బాగా లేదని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. తప్పకుండా అధికారులను అక్కడ పంపించి, పరిశీలించి అవి ఆర్ అండ్ బి పరిధిలో ఉంటే వాటిని బాగు చేయించడమా లేక కొత్త రోడ్లు కావాలంటే కొత్త రోడ్లను ఇవ్వడమనే దాని గురించి ప్రభుత్వ పరంగా తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అలాగే, గౌరవ సభ్యులు చంగల్ రాయుడు గారు అడిగినట్లు పాడేరు ఏరియాలో కాని, ట్రైబల్ ఏరియాలో కాని రోడ్లన్నింటిని re-organise చేయడం జరుగుతుంది. ప్రభుత్వం కూడా గిరిజనులకు అన్ని సౌకర్యాలను కల్పించాలి, అవసరమైన రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలనే సదుద్దేశంతో ముందుకు పోతుంది కాబట్టి ఆ రోడ్లు పంచాయితీలో ఉన్నాయా లేక జిల్లా పరిషత్తులో ఉన్నాయా అనేది చూచుకొని అవసరమైతే సంబంధిత శాఖలతో చేయించడం, లేని పరిస్థితులలో ట్రాన్స్‌ఫర్ చేసుకొని ఆర్ అండ్ బి ద్వారా చర్యలు తీసుకొని గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్లను నిర్మించే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళతామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## వృద్ధులకు నివాసాలు

ప్రశ్న నెం.7406(111)

సర్వశ్రీ రుద్రరాజు పద్మరాజు, మహమ్మద్ జానీ, బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో వృద్ధాప్య సదనాలను స్థాపించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

ఇ) వృద్ధాప్య పింఛనులను పెంచటానికి, వారికి ఆరోగ్య సదుపాయాలను విస్తరించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి**?**

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత)ః

అ) అవునండీ.

ఆ) ఒక్కొక్క సదనానికి 50 మంది ప్రవేశ సామర్థ్యంతో నియోజక వర్గాలన్నిటిలో 175 వృద్ధాప్య సదనాలను స్థాపించాలని ప్రతిపాదించడమయింది. ఒక్కొక్క వృద్ధాప్య సదనానికి ఏడాదికి దాదాపు రూ.25.59లక్షల వ్యయం అవుతుంది, మరియు రాష్ట్రంలోని నియోజక వర్గాలన్నిటిలోని 175 వృద్ధాప్య సదనాలకు రూ.44.78కోట్లు అవుతుంది.

**ఇ) వృద్ధాప్య పింఛనుల పెంపుదల ః**

02-10-2014 నుండి చెల్లించే విధంగా 2014, సెప్టెంబరు నుండి వృద్ధాప్య పింఛనులకు నెలకు రూ.1000/-లకు పింఛనుల రేటును పెంచుతూ 19-6-2014 తేదీ గల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి.I) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.113లో ఉత్తరువులను జారీ చేయడమయింది.

**వృద్ధులకు ఆరోగ్య సదుపాయాలను విస్తరించడంః**

2010-11 సంవత్సరంలో వయోవృద్ధుల (ఎన్‌పిహెచ్‌సిఇ) ఆరోగ్య కేంద్రం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక జాతీయ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. 2010-11 ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడానికి విజయనగరం, నెల్లూరు జిల్లాలను గుర్తించడమయింది. 2011-12 సంవత్సరంలో మరో ఆరు జిల్లాలకు అంటే శ్రీకాకుళం, కృష్ణా, ప్రకాశం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని విస్తరింపచేయడమయింది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి నియోజకవర్గంలో కూడా వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నందుకు అభినందిస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా అనేక సందర్భాలలో ఆయన పాదయాత్ర చేసినప్పుడు గాని, ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేస్తామని ప్రామిస్ చేశారు కాబట్టి ఆ ప్రామిస్‌ను అమలులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందుకు సంతోషం. ఇది ఎప్పటి నుండి చేపడతారని అడుగుతున్నాను.

రెండవది, ఇప్పటి వరకు ఎంతమందికి వృద్ధాప్య పెన్షన్లను ఇస్తున్నారు? గత ప్రభుత్వంలో ఇచ్చే రూ.200లను రూ.1000లకు పెంచుతామని అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేయడం జరిగింది. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా పదవీ,బాధ్యతలు స్వీకరించిన రోజునే వృద్ధాప్యపు పెన్షన్లను పెంచుతున్నట్లు దస్త్రంపై సంతకం కూడా చేయడం జరిగింది. వృద్ధాప్యపు పెన్షన్లు అక్టోబర్, 2 వ తేదీ నుండి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు, అది ఓ.కె. ఇదివరలో వృద్ధాశ్రమాలను పెడతామని చెప్పి కొంతమంది దాతలు కావచ్చు. వాలంటరీ ఆర్గనైజేషన్స్ కావచ్చు వారికి ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి సహకారాన్ని అందించారు? ఎవరికైనా వీటిని ఏర్పాటు చేయడం కోసం కొంత భూమిని కేటాయించారా? ఎందుకు అడుగుతున్నానంటే.. ప్రైవేటు పరంగా కూడా వృద్ధాశ్రమాలను అనేక ప్రాంతాలలో పెట్టడం జరిగింది. వారికి ప్రభుత్వం నుంచి కూడా భూములు ఇవ్వడం జరిగింది. కాని, కొంతమంది ధాతృత్వంతో ఆ కార్యక్రమాన్ని చేస్తున్నా, కొంతమంది అవకతవకలు కూడా చేస్తున్నట్లుగా ఈమధ్య వచ్చినటువంటి సమాచారం. దయచేసి, దాని గురించి కూడా సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్‌జీవోలు రన్ చేసే వృద్ధాశ్రమాలు దాదాపు 74 వరకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున రన్ చేసేది ఒకటి మచిలీపట్నంలో ఉంది. ఉమన్ ఓల్డేజ్ హోం వచ్చేసరికి చిత్తూరులో ఉంది. అక్కడ 30 మంది వరకు వృద్ధులున్నారు. వృద్ధాప్యపు పెన్షన్లను రూరల్ డెవలప్‌మెంట్ వాళ్లు చూస్తున్నారు. వృద్ధాశ్రమాలను కట్టిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన దానికి గౌరవ ముఖ్యమంత్రి గారు కట్టుబడి ఉన్నారు. వెంటనే భూమి లభ్యత కాదు కాబట్టి అద్దెకైనా తీసుకొని అయినా త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో కూడా తప్పనిసరిగా రన్ చేద్దామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. వాటిని త్వరలోనే అమలుచేయడానికి ప్రభుత్వ పరంగా ముందుకు వెళతామని తెలియజేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, వృద్ధులకు ఆరోగ్య సదుపాయాలను విస్తరించడం దాని మీద 2010-11 సంవత్సరానికి కేంద్రం నుండి విజయనగరం, నెల్లూరు జిల్లాలను గుర్తించడం జరిగిందని మంత్రి గారు సమాధానం చెప్పారు. అదే విధంగా, 2011-12 సంవత్సరాలలో మరో 6 జిల్లాలను శ్రీకాకుళం, కృష్ణా, ప్రకాశం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరింపచేయడం జరిగిందని చెప్పారు. 2011-12 తరువాత 2012-13, 2013-14 సంవత్సరాలకు సంబంధించి ఏ విధమైన సమాచారాన్ని ఇవ్వలేదు. ఈ సంవత్సరాలకు కూడా విస్తరించే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రంపై ఏమైనా ఒత్తిడి తీసుకువస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, సీనియర్ సిటిజన్స్‌కు, ఓల్డేజ్ వాళ్లకు ఆరోగ్య సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందో వాటన్నిటి మీద కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అవి వచ్చే విధంగా చేస్తామని తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఏదైతే నేషనల్ ప్రోగ్రాం ఫర్ హెల్త్ కేర్ ఆఫ్ ఎల్డర్స్‌కు సంబంధించి హెల్త్ డిపార్ట్‌మెంట్ పరంగా మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి walking sticks, shoulder wheel, pulley, walker-ordinary, nebulizers, ECG Machines, etc. ఇవ్వన్నీ కూడా ఆరోగ్య శాఖ ద్వారా ఇవ్వడం జరుగుతోంది కాబట్టి తప్పనిసరిగా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్ని కూడా వచ్చేలా చేస్తామని తెలియజేస్తున్నాను.

ఉ.10.20

## అంగన్‌వాడీ వర్కర్లకు వేతనాలు

ప్రశ్న నెం.7324(112)

సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, బొడ్డు నాగేశ్వరరావు, బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అంగన్‌వాడి వర్కర్లు మరియు సహాయకుల వేతనాలను పెంచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

ఆ) అయితే, ఎప్పటిలోగా వారి వేతనాలను పెంచడమవుతుంది?

ఇ) వారి సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవనీయులైన మహిళా సాధికారత, శిశు సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత):

అ) ప్రస్తుతం అంగన్‌వాడి వర్కర్లు (ఎడబ్ల్యుడబ్ల్యులు) మరియు అంగన్‌వాడి సహాయకులు (ఎడబ్ల్యుహెచ్‌లు)లకు చెల్లిస్తున్న గౌరవ వేతనాల రేట్లు ప్రస్తుతం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| i) అంగన్‌వాడి వర్కర్లు (ఎడబ్ల్యుడబ్ల్యులు) | – | ఐసిడిఎస్ క్రింద నెలకు రూ.3000/-లు |
| | – | సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు రూ.1200/-లు |
| | | **మొత్తంఃనెలకురూ.4200/-లు** |
| ii) మినీ ఎడబ్ల్యుడబ్ల్యులు | – | ఐసిడిఎస్ క్రింద నెలకు రూ.2,250/-లు |
| | – | సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద రాష్ట్ర ప్రభుత్వం అదనంగానెలకు రూ.950/-లు |
| | – | **మొత్తంఃనెలకు రూ.3200/-లు** |
| iii) అంగన్‌వాడి సహాయకులు | – | ఐసిడిఎస్ క్రింద నెలకు రూ.1,500/-లు |
| | – | సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద రాష్ట్ర ప్రభుత్వం అదనంగానెలకు రూ.700/-లు |
| | | **మొత్తంఃనెలకురూ.2,200/-లు** |

ఈ సందర్భంగా, మహిళాభ్యుదయ, శిశు సంక్షేమ శాఖ కమీషనరు సాధారణ రాష్ట్ర ప్రణాళిక నిధుల క్రింద ఎడబ్ల్యుడబ్ల్యులు, మినీ ఎడబ్ల్యుడబ్ల్యులు మరియు ఎడబ్ల్యుహెచ్‌లకు అదనంగా నెలకు రూ.800/-ల చొప్పున గౌరవ వేతనాన్ని పెంచాలని ఒక ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

ఆ) ఇది వర్తించదు.

ఇ) లేదండి.

శ్రీ ఆదిరెడ్డి అప్పారావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్లకు, మినీ అంగన్‌వాడీ వర్కర్లకు, ఆయాలకు కూడా ఏ విధంగా వేతనాలు ఇస్తున్నారనే దాని మీద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న దానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎంత కలిపి ఇస్తున్నారనే దాని గురించి గౌరవ మంత్రివర్యులు చెప్పడం జరిగింది. అసలు ఈ అంగన్‌వాడీ సెంటర్లు పనిచేసే విధానం, అలాగే ఈ అంగన్‌వాడీ సెంటర్లు ఏ విధంగా నడుపుతున్నారు, వాటిల్లో ఎటువంటి వ్యక్తులు ఉంటున్నారనే విషయాల గురించి మనం ఆలోచిస్తే.. రాష్ట్రంలో ఎవరైతే అతి పేదవారు అయిన గర్భిణీలు కాని, బాలింతలు కాని, చిన్న పిల్లలు కాని సంరక్షించడం కోసం ఏర్పాటు చేసిన ఈ సెంటర్లను నడుపుతున్న విధానం సరిగా లేదనేది నా యొక్క అభిప్రాయం. ఎందుకంటే, అక్కడుండే టీచర్లు కాని, మినీ టీచర్లు కాని, ఆయాలు కాని చేసే సేవలు చాలా ఎక్కువగా ఉంటాయి. గర్భిణీలు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఇచ్చే దాని దగ్గర నుంచి పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, పిల్లలకు పౌష్టికాహారం పెట్టడం, ప్రాథమిక విద్యను నేర్పించడం, శిశు మరణాలను తగ్గించడం కోసం తల్లులను ఎడ్యుకేట్ చేయడం వంటి కార్యక్రమాలన్నింటిని ఈ అంగన్‌వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్లు చేస్తున్నారు. 6 నెలల నుండి 3 సంవత్సరాలలోపున్న పిల్లలకైతే వారానికి 2 గుడ్లు చొప్పున నెలకు 8 గుడ్లు ఉండే విధంగా ఒక పాకెట్‌లో పెట్టి బాలామృతం పేరుతో న్యూట్రిషన్ ఫుడ్ ఇస్తున్నారు. బాలామృతం పేరుతో న్యూట్రిషన్ ఫుడ్‌ను ఇస్తుంటే వాటిని వాడే విధానం మీద సరైన అవగాహన లేక ఆ పిల్లల తల్లిదండ్రులు మాకు బాలామృతం వద్దు, బియ్యం, పప్పు ఇవ్వమని అడుగుతున్నారు. ఈరోజు ఆ పేద కుటుంబాల వారు ఈ బాలామృతాన్ని పిల్లలకు పెట్టేకన్నా బియ్యం, పప్పు ఉంటే మనం తినవచ్చనే ఆలోచనతో బాలామృతం వద్దని చెప్పడం జరుగుతోంది. వీటిని పిల్లల కోసం ఇంటికే పంపిస్తుంటారు. 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలైతే ఒక్కొక్క సెంటర్‌లో 20 మంది నుండి 30 మంది పిల్లల వరకు ఉంటారు. వాళ్లు ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 6 గంటలకు ఇళ్లకు తిరిగి వెళుతుంటారు. ఈ పిల్లలకు వారానికి నాలుగు గుడ్లు చొప్పున, ఆలాగే ఒక రోజు పప్పు, ఆకుకూర, అన్నం, మరొకరోజు అన్నం, సాంబారుతో మధ్యాహ్నం భోజనం పెడుతూ, సాయంత్రం శనగలు వంటి అపరాలను ఉడకపెట్టి పెడుతూ ఆ పిల్లలను అక్కడ పనిచేసే టీచర్లు, ఆయాలు సాకుతూ ఉంటారు. ఇక్కడ మనం గమనించవలసిన విషయం ఏమిటంటే.. ఈ పిల్లలకు భోజనం వండడానికి ఒక బిడ్డకు రూ.1.25 మాత్రమే ఇస్తున్నారు. దీనిలో రూ.1.05లు ఏమో వండడానికి, 20 పైసలేమో గ్యాస్ నిమిత్తం అని మొత్తం రూ.1.25లు ఇస్తున్నారు. అంటే అది చాలీచాలకుండా ఉంది.

తరువాత, గర్భిణీ స్త్రీలు, బాలింతల విషయానికి వస్తే నెలకు 3 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 455 గ్రాముల పామాయిల్, నెలకు 16 గుడ్లు ఇంటికి ఇస్తుంటారు. అయితే ఈ పనులన్నింటిని కూడా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలే చేస్తుంటారు. 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల లోపున్న పిల్లలకు విద్యను కూడా నేర్పిస్తుంటారు. వీటితోపాటు, ఎన్నికలు వస్తున్నాయంటే అంగన్‌వాడీ టీచర్లను బూత్ లెవల్ ఆఫీసర్లుగా వాడుకుంటుంటారు. అలాగే, ఓటర్ల నమోదు కార్యక్రమం వస్తే దాని కోసం ఈ అంగన్‌వాడీ టీచర్లనే ఉపయోగించుకుంటుంటారు. అలాగే, ఏదైనా socio economic survey సర్వే చేస్తుంటే ఆ సర్వేల కోసం కూడా వీరిని కూడా ఉపయోగించుకుంటారు. అంటే వీరికి పని ఎక్కువ, ఇచ్చే గౌరవ వేతనం

మటుకు చాలా తక్కువ. అయితే, ఈ గౌరవ వేతనం  మన రాష్ట్రంలో ఏ విధంగా ఇస్తున్నారు, ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా ఇస్తున్నారనే విషయాన్ని పోల్చి చూస్తే..  మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన రూ.3000లకు అదనంగా రూ.1200లు కలిపి అంగన్‌వాడీ టీచర్లకు ఇస్తున్నారు. ఇక్కడ మనం గమనించవలసిన విషయం ఏమిటంటే.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కంట్రిబ్యూషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాచింగ్‌ను ఇచ్చిన ఘనత రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది. ఆయన టైంలోనే ఇవ్వడం జరిగింది. అయితే, ఇక్కడ మన రాష్ట్రం ఇచ్చే దానితో ఇతర రాష్ట్రాలు ఇచ్చే దానితో కంపేర్ చేసినప్పుడు అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే  గౌరవ వేతనం బాగా తక్కువగా ఉందని నేను చెప్పదలచుకున్నాను. వాళ్లు చేసే పనిని బట్టి గౌరవ వేతనం ఇవ్వడం లేదు. హర్యానాలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.3000లతోపాటు ప్రత్యేకంగా నెలకు రూ.4000లు ఇస్తున్నారు. తమిళనాడులో రూ.6000లు ఇస్తున్నారు. మహారాష్ట్రలో అయితే పదవీ విరమణ చేసే అంగన్‌వాడీ టీచర్లకు రూ.1.00 లక్ష, ఆయాలకు రూ.70వేలు గ్రాట్యూటీగా ఇవ్వడం జరుగుతోంది. కర్నాటకలో అంగన్‌వాడీ టీచర్లకైతే రూ.50 వేలు, ఆయాలకైతే రూ.30వేలు గ్రాట్యూటీ ఇవ్వడం జరుగుతోంది. అయితే మన రాష్ట్రంలో ఆ విధంగా లేదు.  ఓన్లీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానికి సింపుల్ మ్యాచింగ్ కలిపి ఇస్తున్నారు తప్ప సరిగా పట్టించుకోవడం లేదనేది నా యొక్క అభిప్రాయం.

మరొక విషయం ఏమిటంటే.. ఈ అంగన్‌వాడీ సెంటర్లను నడిపే విషయంలో కాంట్రాక్టర్లు సరిగా టైంకు సరుకులను ఇవ్వకపోవడంతో వాళ్లు పిల్లలకు వండి పెట్టలేకపోవడం వంటివి జరుగుతున్నాయి. ఈ విధమైన ఇబ్బందులు అంగన్‌వాడీ సెంటర్లలో జరుగుతున్నాయి. పేద పిల్లలకు పరిపుష్టికరమైన ఆరోగ్యం కోసమే వాళ్లకు పౌష్టికాహారాన్ని పెడుతున్నారు కాబట్టి ఆ ఫుడ్ సరిగా లేకపోతే వాళ్లు బరువు తగ్గుతారు కాబట్టి మంచి ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినటువంటి  అంగన్‌వాడీ సెంటర్ల ఉద్దేశ్యమే మారిపోతుంది.

అధ్యక్షా, రాష్ట్రంలో పేదవారు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారు, వారిని ఏ విధంగా ఆదుకోవాలనే ఆవేదనతో చెబుతున్నాను. ఈరోజు అంగన్‌వాడీ కేంద్రాలు ఏ విధంగా తయారయ్యాయంటే..  పేదవాళ్లు తమ పిల్లలకు ఇంట్లో భోజనం పెట్టలేకపోతున్నాము కాబట్టి కనీసం అంగన్‌వాడీ సెంటర్‌కు పంపిస్తే అక్కడైనా ఒక పూట భోజనం పెడతారనే ఆలోచనతో పంపుతుంటే ఇంట్లోను బువ్వ లేక అంగన్‌వాడీ సెంటర్‌లోనూ బువ్వ లేకపోతే ఆ పిల్లలు ఏమవ్వాలి? ఆ పేదవారి గురించి ఈ ప్రభుత్వం పట్టించుకుంటుందా? అదే మా ఆవేదన. ఎందుకంటే.. ఇటు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణా లేదు. అక్కడ సెంటర్లు సరిగా నడపడం లేదు. కాంట్రాక్టర్లేమో టైంకు సరిగా సరుకులను అందించడం లేదు.  ఈ విధంగా  అంగన్‌వాడీ సెంటర్లను నడుపుతున్నారు.  అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడంతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చే గౌరవ వేతనాలను పెంచుతామని చెప్పడం జరిగింది. వారు చెప్పిన విధంగా అంగన్‌వాడీ సెంటర్లను మెరుగు పరచాలి. వాటి పనితీరును మెరుగుపరచాలి. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడానికి  అవసరమైన ఏర్పాట్లను అధికారుల పర్యవేక్షణలో జరగాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అలాగే, అంగన్‌వాడీ కేంద్రాలలో పనిచేసే టీచర్ల గౌరవ వేతనాన్ని పెంచుతున్నామన్నారు. దానిని రూ.800లు పెంచే ప్రతిపాదన ఉందని మంత్రివర్యులు చెబుతున్నారు. కాని, పెరిగిన ఖర్చుల దృష్ట్యా అది ఏ మాత్రం సరిపోదు కాబట్టి కచ్చితంగా గౌరవ వేతనాన్ని రూ.10వేలకు

పెంచాలని, అలాగే అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు గ్రాట్యూటీని చెల్లించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాము. అలాగే, అంగన్‌వాడీ వర్కర్ల సర్వీసులను క్రమబద్ధీకరించే విధానం ఏదైనా ఉందా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. కాని, మంత్రి గారు లేదని అన్నారు. క్రమబద్ధీకరించకపోయినా కనీసం రూ.10వేలు అయినా గౌరవ వేతనం ఇవ్వకపోతే వారి యొక్క జీవితాలు నడవవు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జీతాలు పెంచుతున్నామన్నారు. ఏదైతే పెంచుతామని ప్రతిపాదించారో అది సరిపోదు కాబట్టి మా డిమాండ్ మేరకు రూ.10వేలు ఇచ్చే అవకాశం ఏమైనా ఉందేమో ఆలోచించమని మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అంగన్‌వాడీ కేంద్రాలను సరైన విధంగా క్రమపద్ధతిలో నడిపించకపోతే పేద గర్భిణీ, బాలింతలు కూడా ఇబ్బందులు పడతారని తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఉ.10.30

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు (పట్టభద్రుల నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు) : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో 41,982, పట్టణ ప్రాంతాలలో 4,248, గిరిజన ప్రాంతాలలో 2,169, మిని అంగన్‌వాడీలు 6,625 మొత్తం 55,024 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లక్షలాది మంది బిడ్డలకు, మాతృమూర్తులకు, గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందించే మహత్తర కార్యక్రమం జరుగుతున్నది. దాదాపు 1,10,048 మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల ద్వారా ఈ మహత్తర కార్యక్రమం జరుగుతున్నది. ఇంతవరకూ అంగన్‌వాడీ వర్కర్లు వీధిన పడకుండా, ఆందోళన చేయకుండా ఏ ఒక్క బెనిఫిట్ వాళ్లకు ఇచ్చిన పరిస్థితి లేదు. అదే సందర్భంలో జి.వో.3 ప్రకారం వారికి కనీస వేతనం రూ.6,500 ఇవ్వవలసిన అవసరం ఉన్నది. దానిని కూడా పక్కన పెట్టి ఒకసారి పోరాటం చేస్తే, ఆ పోరాటానికి ఫలితంగా అంగన్‌వాడీ వర్కర్లకు రూ.3,700 నుండి 4,200, హెల్పర్లకు రూ.1700 నుండి రూ.2,200లకు అంటే రూ.500లు పెంచారు. అప్పటివరకూ ఉన్న పనిగంటల ప్రకారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1గంటల వరకూ పని చేసేవారు. తరువాత దానిని ఉ. 9 నుండి మధ్యాహ్నం 3.40ని. వరకూ పొడిగించారు. ఒక పక్క రూ.500లు వేతనం పెంచుతూ మరో పక్క పనిగంటలను 3 గంటలు అదనంగా పెట్టారు. గతంలో ఉదయం, సాయంత్రం వేరే పని చూసుకునే పరిస్థితి ఉండేది. ఈరోజు పూర్తిస్థాయి ఉద్యోగులు వలె అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పనిచేస్తున్నారు. అలాగే, గౌరవ సభ్యులు చెప్పినట్లు వారు అన్ని పనులు చేస్తూ ఉంటారు. అనేకచోట్ల ఐడెంటిఫికేషన్ పనుల కోసం వీరిని పెడితే, తన్నులు తిన్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా అనేక బాధ్యతలను వీళ్ల మీద పెడుతూ, ఫుల్‌టైం ఎంప్లాయిస్‌గా పరిగణించకపోవడం, వారికి కనీస వేతనాలను కూడా ఇవ్వకపోవడం దారుణం. గత ప్రభుత్వ హయాంలో వీరికి రూ.4,200 నుండి రూ.5,000 చేస్తాము, రూ.2,200 నుండి రూ.3,000లు చేస్తామని అగ్రిమెంట్ ఉన్నది. కనీసం దానిని కూడా పరిశీలించలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు వారికి కనీస వేతనం రూ.10,000లు ఉండాలని, పౌష్టికాహారాన్ని మెరుగుదల చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : మన రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను కార్మికులుగా గుర్తించే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉన్నదా? రాష్ట్ర ప్రభుత్వం అన్‌స్కిల్డ్, స్కిల్డ్ క్యాటగిరీలలోని కార్మికులకు ఇస్తున్న వేతనాలను అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ఇవ్వవలసిన ప్రాథమిక కర్తవ్యాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందా? మానవాభివృద్ధి సూచికలు సమర్థవంతంగా అమలు చేయాలంటే

అంగన్‌వాడీ సెంటర్లు పటిష్టంగా పనిచేయాలి. దీనిని విద్యాశాఖకు ఎక్స్‌టెన్షన్ చేసి ప్రీ స్కూలింగ్ విధానం ద్వారా నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి వంటి విధానం ద్వారా అంగన్‌వాడీ సెంటర్లను విద్యాశాఖతో అనుసంధానం చేసి ఈ వ్యవస్థను మెరుగుపరచే నూతన మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తుందా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్త్‌కు కూడా సంబంధించినటువంటి అంశం. అంగన్‌వాడీకి రెండు శాఖలు కలిసి సర్వీసు చేస్తున్నటువంటి వ్యవస్థ. ఇందులో కేంద్రప్రభుత్వం ఇస్తున్నటువంటి నిధులు, మిగతా రాష్ట్రాలలో ఇస్తున్నటువంటి జీతాలు మొత్తం కలుపుకుంటే మా ప్రభుత్వ హయాంలో మేము కొంత పెంచడం జరిగింది. కానీ, దాంతో మేము తృప్తి చెందకుండా వారితో పాటు ఆందోళనలు చేశాము. వారి శాపాలు కూడా మాకు తగిలాయి. అందులో ఏమీ అనుమానం లేదు. వాళ్లచేత గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నాము. కానీ, జీతాలు పెంచడంలో వైఫల్యం చెందాము. ఎలక్షన్ మానిఫెస్టోలో ఏం చెప్పారో నాకు తెలియదు కానీ, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల జీతాలు పెంచవలసిన అవసరం ఉన్నది. వాళ్ల ఆహార పదార్థాల విషయంలో కూడా కొన్ని మార్పులు తీసుకురావలసిన అవసరం ఉన్నది. రాయలసీమ జిల్లాలో బాలామృతం అనే పేరుతో ఉదయాన్నే రాగిగంజి ఇస్తున్నారట. ఏ జిల్లాకు ఆ జిల్లా, ఏ ప్రాంతానికి చెందిన ఫుడ్ ఉపయోగించుకోవడానికి న్యూట్రిషియన్ విభాగం వారు అంగీకరించరు. ఆహారం విషయంలో జనరలైజ్ చేసి హోం సైన్స్ వాళ్లు ఇచ్చినదానిని అందరిమీద రుద్దడం మంచిది కాదని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, గ్రామాలలో అంగన్ వాడీ వర్కర్స్ వాళ్లు అనేక అభివృద్ధి కార్యక్రమాలలో కూడా పాలుపంచుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో వర్కర్లకు రూ.3,000లు, అసిస్టెంట్స్‌కు రూ.1,500లు గౌరవ వేతనం ఇచ్చారు. ఇప్పుడు కనీసం రూ.5,000లు అయినా ఇవ్వకపోతే వారు బ్రతకడం కష్టం. వారికి ఖచ్చితంగా వేతనాలు పెంచాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు (స్థానిక సంస్థలు, శ్రీకాకుళం): అధ్యక్షా, జిల్లాలలో చాలా అంగన్‌వాడీ సెంటర్లకు సరైన భవనాలు లేక చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారు. ఇంకా 50 శాతం భవనాలు పూర్తి కావాలి. వాటిని త్వరగా పూర్తిచేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, గౌరవ సభ్యులు అందరూ ముక్తకంఠంతో వేతనాలు పెంచాలని చెప్పారు. గ్రౌండ్ లెవల్లో అంగన్‌వాడీ వర్కర్ల చేత చాలా పనులు చేయించుకుంటున్నారు. మా ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు నెలలు అయింది. ఒకదాని తరువాత ఒకటిగా శాఖలన్నింటినీ గౌరవ ముఖ్యమంత్రిగారు సమీక్ష చేస్తున్నారు. అసెంబ్లీలో కూడా ఈ ప్రశ్న వచ్చింది. అసలు ఎంత వస్తుంది, ఎంత పెంచితే ఎంతవుతుందనే వివరాలను తయారు చేయమని నేను అధికారులతో కూడా చెప్పడం జరిగింది. త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాము. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి మాటకు మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. Actually, they are honorarium workers. కేంద్రప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం వీరిని క్రమబద్ధీకరించడమనేది రాష్ట్రప్రభుత్వ పరిధిలో లేదు. కేంద్రం మాకేమైనా ఆదేశాలిస్తే మేము తప్పకుండా గౌరవ సభ్యులందరినీ సంప్రదించి ముందుకెడతామని మనవి చేస్తున్నాను. అంగన్‌వాడీ

కేంద్రాలలో పౌష్టికాహార లోపం, బాలామృతం గురించి కూడా గౌరవ సభ్యులు ప్రస్తావించారు. దాని గురించి తగిన చర్యలు తీసుకుంటాము. గౌరవ ముఖ్యమంత్రిగారు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని, అక్రమాలకు, అన్యాయాలకు తావు లేకుండా ప్రభుత్వ పరంగా ఇస్తున్న ప్రయోజనాలు పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు చేరాలనే సంకల్పంతో ఉన్నారు. ఈ పథకాలలో ఏ విధంగా పౌష్టికాహారం ఇస్తే వారికి మేలు జరుగుతుంది అనే విషయాలపై మేము మరింత శ్రద్ధ తీసుకుంటాము. ఇందుకు సంబంధించి ఎక్కువగా కేంద్రప్రభుత్వం నిధులిస్తుంది. కాబట్టి, కేంద్రప్రభుత్వంతో మాట్లాడి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసి, రాబోయే రోజులలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా స్కూలు పిల్లలను తీర్చిదిద్దడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సిద్ధంగా ఉన్నారని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

ఉ10.40

గౌరవ సభ్యులు చెప్పినట్లు మనకు ఇంకా శాశ్వత భవనాలు రాలేదు. చాలాచోట్ల పంచాయతీ భూముల్లో సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. వారు ఇవ్వడం లేదు. అందుకని కమ్యూనిటీ హాల్స్‌లో పెడుతున్నారు. కాబట్టి, ఎన్ ఆర్‌ఈజిఎస్ నుండి వస్తున్న నిధులను ఉపయోగించి శాశ్వత భవనాలు నిర్మించాలని ఉంది. రాబోయే రోజుల్లో అవి కూడా పూర్తి చేస్తామని ప్రభుత్వ పరంగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : డ్యూటీల విషయం కూడా చెప్పాలి.

శ్రీమతి పీతల సుజాత : ఖచ్చితంగా డ్యూటీల విషయం కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా సవరణలు చేసేందుకు చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా మరియు గుంటూరు) : అంగన్‌వాడి వర్కర్స్ వేతనాలకు సంబంధించిన ఫైల్ ఆరు మాసాలుగా నడుస్తోంది. అందుకని ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో ఆ సమయం చెప్పాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు): వేతనాల పెరుగుదల కూడా మానవతా దృక్పథంతో ఏమేరకు ఇవ్వగలరో చెప్పాలి.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా, ప్రభుత్వ పరంగా వేతనాలు ఏమేరకు పెంచగలమనేది మేము కూడా చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నాము. ఒకవేళ గౌరవ సభ్యులు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దకు చర్చకు వస్తే, వారితో మాట్లాడి ఖచ్చితంగా న్యాయం చేద్దాం వారికి.

## రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్షా అభయాన్

ప్రశ్న నెం.7368(113)

సర్వశ్రీ కె.యస్. లక్ష్మణరావు, విటపు బాలసుబ్రహ్మణ్యం, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన మానవవనరుల అభివృద్ధి, సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రీ య ఉచ్చతార్ శిక్ష అభయాన్ (ఆర్.యు.ఎస్.ఏ) పథకం క్రింద మంజూరు అయిన మొత్తం ఎంత?

ఆ) కొత్త విద్యాసంస్థలను ఎక్కడ ఏర్పాటు చేయాలని ప్రతి పాదిస్తున్నారు? ఆ ప్రదేశాల వివరాలు ఏమి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) ఈ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి16.78 కోట్ల రూపాయలు మంజూరు చేసింది.

**ఆ)** విభజన దృష్ట్యా మునుపటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపంపిన వివరాలు సవరించాలనికేంద్రప్రభుత్వం ఆదేశించింది. అందువల్ల రాష్ట్రం కోసం తాజా ప్రతిపాదనలు రూపొందిస్తుంది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, ఈ రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్ష అభియాన్(ఆర్.యు.ఎస్.ఏ) పథకం రాష్ట్రంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం. రెండేళ్లుగా దీనిమీద చర్చ జరుగుతోంది. రూ.16.00కోట్లు కేవలం ఆయొక్క పథకాన్ని రూపకల్పన చేయడానికి కేటాయించిన నిధులు మాత్రమే. ఈ పథకం క్రింద ఏ, ఏ ప్రాంతాల్లో కళాశాలలు ప్రారంభిస్తాం, మోడల్ కళాశాలలు పెడుతున్నామనే విషయాల మీద చాలా వార్తలు వచ్చాయి. అందుకని ఇది సమగ్రమైన సమాధానం కాదని మీద్వారా గౌరవ మంత్రి వర్యులకు తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి 13జిల్లాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ఏ, ఏ ప్రతిపాదనలు సమర్పించారు? ఈ ప్రతిపాదనలు సమర్పించేటప్పుడు కళాశాలలు ఏర్పాటు చేయడానికి తీసుకున్న ఇండికేటర్స్, సూచికలు ఏమిటి? ఇక్కడ కూడా వెనుకబడిన ప్రాంతాలను తీసుకుంటే, ఉదాహరణకు ప్రకాశం జిల్లా ఉంది. ఈ పథకం క్రింద ప్రకాశం జిల్లాలో కళాశాలలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ఏమీ లేవు. 11 జాతీయ విద్యా సంస్థలు పెట్టే దానిలో కూడా ప్రకాశం జిల్లాలో ఒకటి కూడా లేదు. రూసా పథకం ముఖ్యమైనది కాబట్టి, ఏ, ఏ ప్రాంతాల్లో కళాశాలలను ఏర్పాటు చేయాలనే దానిమీద సమగ్రంగా ఆలోచించి అవసరమైతే మరో చర్చ జరిపి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు): అధ్యక్షా, మనకు ప్రాథమిక పాఠశాలలకు సంబంధించి సర్వశిక్ష అభియాన్, ఆర్ఎంఎస్ఏ అనేది కూడా ఉంది. కేంద్రం రకరకాల రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని మరీ ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ఈ పథకాలను రచిస్తోంది. మన రాష్ట్రం దగ్గరకు వచ్చేసరికి, ప్రత్యేకంగా మన అవసరాలకు తగినట్లుగా దీనిని వినియోగించడానికి ఏదైనా ప్రణాళికను రూపొందించారా? ఉదాహరణకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి, కొత్త కోర్సులు అనేటువంటివి లేవు. ఆధునీకీకరణ చెందాల్సిన అవసరం ఉంది. ఇబ్బడిముబ్బడిగా స్థలం కూడా లేకుండా కొత్త కళాశాలలు పెట్టారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని, మరీ ముఖ్యంగా మనం అనుకున్నట్లుగా నాలెడ్జీ సొసైటీకీ అనుగుణమైనటువంటి విధంగా డిగ్రీ కళాశాలల కొరకు అలాగే సాంకేతిక కళాశాలల కొరకు ఏ రకమైన విధానాన్ని ప్రభుత్వం వారు పాటించదలచుకున్నారు? రూసాని వినియోగించుకొనే సమయంలో చాలా ప్రిస్టీజియస్

ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. వాటి మీద కూడా ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడమనేదిది ఏమైనా ఉందా? అనే విషయాలు చెప్పాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయ నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం): అధ్యక్షా డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్నటువంటి పార్ట్ టైమ్ లెక్చరర్స్ ఎవరైతే ఉన్నారో వారిని న్యాక్ ద్వారా ఏ గ్రేడ్, బి గ్రేడ్ వచ్చినటువంటి కళాశాలల్లో వారందరినీ రెగ్యులరైజ్ చేయడం కొరకు గతంలో ప్రభుత్వం ప్రతిపాదనలు తెప్పించుకున్న మాట వాస్తవమేనా? అలా అయితే, ఈ ప్రభుత్వంలో కూడా దానిమీద ముందుకు వెళ్లి వారందరినీ రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉందా? రూసా పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వమే వారి జీతభత్యాలు చెల్లించేటువంటి అవకాశం ఉంది. కాబట్టి, అలాంటి ఆలోచన ఏమైనా ఉందా? ఒకవేళ ఉంటే ఎంత మందిని రెగ్యులరైజ్ చేసే అవకాశం ఉందో తెలపాలని మీద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అన్నట్లుగా రూసా పథకానికి సంబంధించి కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం 65 శాతం నిధులు కేటాయిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం 35శాతం నిధులు కేటాయిస్తుంది. భవిష్యత్తులో ప్రత్యేక రాష్ట్రమని ఏదైనా వస్తే 90 శాతం నిధులు కేంద్రం కేటాయించే అవకాశం ఉంది, రాష్ట్రం నుండి 10శాతం నిధులు కేటాయించే అవకాశం ఉంది. దీని క్రింద మొత్తం 18 అంశాలు కవర్ అయ్యే అవకాశం ఉంది. NIITs, కొత్త యూనివర్సిటీలు, మోడల్ కళాశాలలు అలాగే డిగ్రీ కళాశాలల అప్‌గ్రేడేషన్, క్రొత్త ఇంజనీరింగ్ కళాశాలలు ఇవన్నీ కూడా ఉన్నాయి. రూసా పథకం క్రింద ఉన్నటువంటి గైడ్‌లైన్స్ సభ్యులందరికీ అందజేస్తాం, ఒకసారి అవి కూడా స్టడీ చేయండి. పదమూడు జిల్లాలు కలిగినటువంటి మన రాష్ట్రంలో విజయనగరం, పశ్చిమ గోదావరి మరియు ప్రకాశం జిల్లాల్లో యూనివర్సిటీలు లేవు. మిగతా అన్ని జిల్లాల్లో మంచి యూనివర్సిటీలు ఉన్నాయి. ఏవైతే యూనివర్సిటీలు లేని మూడు జిల్లాలున్నాయో వాటికి ప్రయారిటి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకొంది. దానిలో భాగంగానే విజయనగరంలో ఒక యూనివర్సిటీ వస్తుంది, అలాగే పశ్చిమ గోదావరి మరియు ప్రకాశం జిల్లాల్లో కూడా యూనివర్సిటీలు వస్తున్నాయి. అలాగే ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెంలో మోడల్ కళాశాల వస్తుంది, దానికి రూ.12.00కోట్ల నిధులు శాంక్షన్ అయ్యాయి. అలాగే ఖమ్మంలో ఒక డిగ్రీ కళాశాలను అప్‌గ్రేడేషన్ చేయడానికి ప్రతిపాదనలు పంపించాం. దానితోపాటు మిగతా అన్ని విషయాల్లో కూడా ఖచ్చితంగా మార్గదర్శకాల ప్రకారం ఏవిధంగా చేయవచ్చో, ఆ విధంగా ప్రైయారటైజ్ చేసుకొని యూనిఫాంగా ప్రభుత్వం ప్రతిపాదనలు తయారుచేస్తోంది. ఖచ్చితంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రాంతాలకి ప్రయారిటి ఇస్తున్నాం. అలాగే గౌరవ సభ్యులు అడిగినట్లుగా డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్నటువంటి పార్ట్ టైమ్ లెక్చరర్స్ ఎవరైతే ఉన్నారో వారిని న్యాక్ ద్వారా ఏ గ్రేడ్, బి గ్రేడ్ వచ్చినటువంటి కళాశాలల్లో రెగ్యులరైజ్ చేయడానికి రూసా గైడ్‌లైన్స్ పర్మిట్ చేస్తే ఖచ్చితంగా చేద్దాం.

## ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్య

ప్రశ్న నెం.7289(114)

సర్వశ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, విటపు బాలసుబ్రహ్మణ్యం, యండవలి శ్రీనివాసులు రెడ్డి, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తృతీయపక్షం ద్వారా ఉపాధాయులను నియమిస్తూ కంప్యూటర్ విద్యను బోధించడం జరుగుతున్నదా?

ఆ) అయితే, అందుకు అనుసరించిన విధి విధానాలేమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి( శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, సర్వ శిక్షా అభియాన్ పథకం క్రింద ఈరాష్ట్రంలో ఆరువేల ఐదు వందల సక్సెస్ పాఠశాలలకు గత ప్రభుత్వ కాలంలో కొన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి కంప్యూటర్లను పాఠశాలలకు సర్కులేట్ చేయడం జరిగింది. వాటితో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వేలాది కోట్లు ఖర్చు పెట్టి కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి వాటి నిర్వహణ కోసం ఒక ఏజెన్సీతో తృతీయపక్షం క్రింద రెండు విడుతలుగా ఒప్పందం చేసుకొని, నెలసరి జీతం తృతీయపక్షం వారికి చెల్లిస్తే, వారు కంప్యూటర్ ఆపరేటర్లకు జీతం ఇచ్చేవిధంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందం మార్చి, 2014తో పూర్తయింది. దాంతో ఇప్పుడు మూడు వేల రెండువందల పాఠశాలల్లో కంప్యూటర్ బోధించేందుకు ఉపాధ్యాయులు లేరు. ఏదైతే రెండవ విడత ఉందో అదీ కూడా వచ్చే సంవత్సరం మార్చితో ఆ ఒప్పందం కూడా పూర్తవుతుంది. దానికి కూడా ఇదే పరిస్థితి రాబోతోంది. కాబట్టి, ఇన్ని వేలాది కోట్లు ఖర్చు పెట్టి కంప్యూటర్లు ఇచ్చిన తరువాత కంప్యూటర్ల ఆపరేషన్ నిర్వహణకి తృతీయపక్షం వారిని తొలగించి గతంలో మాదిరిగా ఏదైతే ఆర్వియమ్ ద్వారా గాని, ఆర్ఎమ్ఎస్ఏ ద్వారా గానీ కొనసాగించే విధంగా చేసినట్లయితే పేద పిల్లలకి కంప్యూటర్ ఎడ్యుకేషన్ మీద అవగాహన పెంపొందేందుకు బాగుంటుంది కాబట్టి, ఆ రకంగా చేయాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, మేము మంత్రిగారిని కోరేదేమంటే, ఆధునిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని కంప్యూటర్ విద్య అనేది ఉన్నత పాఠశాలల్లో చాలా కీలకమైనది. ఈ అంశాన్ని బ్రాడ్‌గా చూడండి, ఏదో కేంద్రప్రభుత్వం నిధులిచ్చింది, కంప్యూటర్లను పెట్టాము, దానికొక ఆపరేటర్ ఉన్నాడా, లేడా అనే విధంగా కాదు. కంప్యూటర్ విద్యను 6వ తరగతి నుంచి 10వ తరగతిలోపు పిల్లలకు తప్పనిసరిగా బోధించాలి. కేరళ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షల్లో కంప్యూటర్ విద్య కూడా ఒక పరీక్షగా ఉంది. ఆ రూపంగా తీసుకుని బ్రాడ్‌గా చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ఏజెన్సీలకు అంత దృక్పథం లేదు. 3వ దశలో ప్రారంభమైన ప్రాజెక్టుకు వారు ముందుకే రాలేదు. వారు ఎందుకు రాలేదంటే, ఈ కంప్యూటర్ విద్యను బోధించే

ఉపాధ్యాయులతో మేము వేగలేమని వారు ముందుకు రాలేదు. అలాగే, గత 18 నెలల నుంచి కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను మనం ఉపయోగించుకోలేకపోయాము. గత ప్రభుత్వంతో దానిగురించి మేము ఎన్నిసార్లు మాట్లాడినా పట్టించుకోలేదు. మేము వెళితే అసలు లెక్కే చేయలేదు. మాటిమాటికీ సమావేశాలు నిర్వహించడం తప్ప కాగితం కదలనేలేదు. ఆ 3వ దశ ప్రాజెక్టుకు సంబంధించి మాకు చేదు అనుభవం ఉంది. ఈ ప్రభుత్వం ఈ సబ్జెక్టుపై ఆసక్తి ఉండే ప్రభుత్వం కాబట్టి కాంప్రహెన్సివ్‌గా ఆలోచించాలి. దీనికోసం పెద్ద ఖర్చు కూడా అవదు. ఇప్పటికే కంప్యూటర్లను install చేసేశారు. మొదటిదశలో 35 వేల కంప్యూటర్లు రావడం జరిగింది. రెండవదశలో దాదాపు 15 వేల కంప్యూటర్లు ఉన్నాయి. సుమారు 50 వేల కంప్యూటర్లు, అంతర్జాలం, మౌలిక సదుపాయాలన్నీ ఇప్పటికే మన పాఠశాలల్లో ఉన్నాయి. ఒకరో లేక ఇద్దరో instructors ను ప్రతి పాఠశాలలో నియమించాలి. నా అభిప్రాయం ప్రకారం, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ప్రభుత్వం కంప్యూటర్ విద్యను బోధించడానికి ఒక టీచర్‌ను కూడా నియమించవచ్చు. కొన్నింటిని తగ్గించుకుంటే కొన్నింటిని చేయవచ్చు. ఉదాహరణకు, craft teachers, sewing teachers లాంటి కొన్ని పోస్టులున్నాయి. వాటికి బదులుగా ఆధునిక అవసరాలకు తగినట్లుగా కంప్యూటర్ టీచర్లను ఆ పోస్టులలో నియమిస్తే సరిపోతుంది. కాబట్టి, దీనిని కాంప్రహెన్సివ్‌గా ఆలోచించి, ఖచ్చితంగా కంప్యూటర్ విద్యను బలోపేతం చేయడానికి తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి. వీలైనంత త్వరగా ఎవరో ఒకరిని కంప్యూటర్ విద్యను బోధించడం కోసం నియమించి వారికి ఆ బాధ్యతను అప్పగించాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, బాధ్యతాయుతమైన కంప్యూటర్ విద్యను ఏజెన్సీలకు అప్పజెప్పడం అంత సరైంది కాదు. గతప్రభుత్వం కేవలం రూ. 30 కోట్లతో రూ. 6 వేలు కంప్యూటర్ ఆపరేటర్‌కు ఇచ్చి వీటిని నిర్వహిస్తే ఎలా ఉంటుందని ఒక పరిశీలన చేశారు. దానికి సంబంధించిన ఖర్చును కేంద్రప్రభుత్వం భరించడానికి అనుకూలంగా ఉంటుంది కాబట్టి రూ. 30 కోట్లు ఉంటే ఇది సాధ్యపడుతుంది. రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్ టీచర్‌ను నియమించవచ్చు. ఆ విధంగా విద్యాశాఖ బాధ్యతను తీసుకుని దీనిని ఏజెన్సీలకు అప్పజెప్పకుండా ఉంటే చాలా సవ్యంగా జరుగుతుందని, ఆ దిశగా మంత్రిగారు పరిశీలించాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు: అధ్యక్షా, రాష్ట్రంలో సుమారు 2,841 పాఠశాలల్లో కంప్యూటర్లు, సి.పి.యు. మొదలైనవన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. పాఠశాలకు ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించే విధంగా మంత్రిగారు ఆలోచించాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు: అధ్యక్షా, ప్రాథమిక మరియు ఉన్నత విద్యా విధానంపై ఒక టాస్క్‌ఫోర్స్‌ని నియమించే విషయాన్ని గౌరవ మంత్రిగారు గతంలో ప్రకటించారు. అటువంటి ప్రతిపాదన ఏదైనా జిల్లాలో పెడితే బాగుంటుందని మా సూచన. తప్పనిసరిగా మన రాష్ట్రంలో విద్యావిధానాన్ని మెరుగుపరచడానికి ఒక టాస్క్‌ఫోర్స్‌ని నియమించవలసిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, కంప్యూటర్ విద్యకు సంబంధించి ప్రభుత్వం కూడా చాలా ప్రాముఖ్యతనివ్వాలని నిర్ణయం తీసుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ప్రతి విద్యార్థికి ఒక

ట్యాబ్‌గానీ, ఒక ఐ ప్యాడ్‌గానీ ఇవ్వాలనే ఒక హామీని కూడా ఇవ్వడం జరిగింది. అంతేగాక, మొన్ననే అనంతపురంలో జరిగిన 'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో త్వరలోనే విద్యార్థులకు వాటిని ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ప్రకటించారు. ఖచ్చితంగా ఈ రాష్ట్రాన్ని ఒక డిజిటల్ స్టేట్ గా చేయాలనేదే ప్రభుత్వ ఆలోచన.

మరో విషయం ఏమిటంటే, దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా ప్రప్రథమంగా వచ్చే క్యాబినెట్ సమావేశం 'e-Cabinet' సమావేశంగా జరగబోతోంది. మీటింగ్ అజెండాను కూడా ఐప్యాడ్ ద్వారా పంపిస్తున్నారు. క్యాబినెట్ సమావేశం టేబుల్‌పై ఒక పేపర్ కూడా లేకుండా మొత్తం ల్యాప్‌టాప్ లేదా ఐప్యాడ్‌లో వచ్చే విధంగా భారతదేశంలోనే ప్రప్రథమంగా 'e-Cabinet' జరగబోతోందని సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ రాష్ట్రప్రభుత్వం కంప్యూటర్ విద్యకు చాలా ప్రాధాన్యతనిస్తోంది. అయితే, ఇప్పుడున్న పాతవాటిని ఎలా చేయాలనేది, గౌరవసభ్యులు చెప్పినట్లు, ఆరు సంస్థలు, నిట్, ఐ.ఈ.జి., ఎన్‌రాన్, ఎడ్యుకామ్ సొల్యూషన్స్, సోషల్ కంప్యూటర్స్, ఈ.సి.ఐ.ఎల్. వంటి ఆరు సంస్థలకు రూ. 5 వేలు మరియు రూ. 2 వేల స్కీము ద్వారా అప్పగించడం జరిగింది. ఒక కాంట్రాక్టు 2013వ సంవత్సరానికి అయిపోయింది. మరొక కాంట్రాక్టు 2015వ సంవత్సరానికి అయిపోతుంది. ఆ సంస్థలను మళ్లీ కంటిన్యూ చేయాలంటే ఉన్న సమస్య ఏమిటంటే, ఇంతకుముందు సభ్యులు శ్రీ కె.యస్.లక్ష్మణరావుగారు చెప్పినట్లు అన్ని జిల్లాల్లో ఉన్న పాఠశాలల్లో ఎక్విప్‌మెంట్లు ఉన్నాయి కానీ అవన్నీ outdated గా ఉన్నాయి. ఆ కంప్యూటర్లకు సంబంధించిన టెక్నాలజీ మరియు వేగం ప్రస్తుతం కావలసిన స్పీడుకు సరిపోయేదికాదు. ఉన్న కంప్యూటర్లను ఏదో ఒక instructor ను పెట్టి వాటిని వినియోగించాలా లేక కొత్తగా ఐప్యాడ్‌లు ఇస్తున్నాము కాబట్టి క్లాసుకు ఒక instructor ను పెట్టి చేస్తే బాగుంటుందా అనే విషయంలో ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తోంది. ఏది అన్నింటికంటే మంచిగా ఉంటుందో ఆలోచించి తప్పకుండా చేస్తాము.

సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ, క్రాఫ్ట్ టీచర్లకు బదులుగా కంప్యూటర్ టీచర్లను పెడితే బాగుంటుందని అన్నారు. కానీ, క్రాఫ్ట్ టీచర్లు కూడా కావాలని డిమాండ్ వస్తోంది. విద్యార్థులకు extra curricular activities కూడా ఉండాలని సభ్యులు కూడా చెప్పారు. వాటిని పెడుతూనే కంప్యూటర్ విద్యను ఏ రకంగా విద్యార్థులకు అందించాలి, ఈ ఏజెన్సీలకు ఇవ్వాలా లేక ప్రభుత్వం కంప్యూటర్ టీచర్లను నియమించాలా అనే విషయాలను పరిశీలించి ఏది ఉత్తమంగా ఉంటే దానిని ఖచ్చితంగా అమలుచేస్తాము.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, కంప్యూటర్ విద్యపై ప్రభుత్వానికి ఉన్న ఆసక్తిని మేము కూడా గుర్తించాము, అందుకు వారిని అభినందిస్తున్నాము. కానీ, ఏవైతే ఐప్యాడ్‌లను విద్యార్థులకు ప్రభుత్వం ఇద్దామని ప్రతిపాదన చేస్తుందో అవి ఇవ్వడానికి కొంచెం సమయం పడుతుంది కాబట్టి ఈలోగా పాఠశాలల్లో ఉన్న ఆ కంప్యూటర్లను నిర్వహించడం కోసం ఆర్.వి.ఎమ్., ఆర్.ఎమ్.ఎస్.ఏ ద్వారా కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, నేను ఈ మధ్యనే కొన్ని పాఠశాలలకు ఆకస్మిక తనిఖీల నిమిత్తం వెళ్లాను. ఆ కంప్యూటర్లు కొన్నిచోట్ల స్టోర్‌రూమ్‌లలో పడేసి ఉన్నాయి. నెల్లూరు జిల్లా తప్ప

అన్ని జిల్లాల నుంచి వాటికి సంబంధించిన డేటా వచ్చింది. కంప్యూటర్లు పాఠశాలలో ఉన్నాయి కానీ, అవి old technology ని కలిగి ఉన్నాయి. వాటిని అప్‌డేట్ చేసుకోవలసి ఉంది. సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారు చెప్పినట్లు, ఐప్యాడ్‌లను వారికి ఇచ్చేలోగా ఉన్న కంప్యూటర్లను వాడుకునే అవకాశం ఉన్నదా అనే దానిగురించి తప్పకుండా పరిశీలిస్తాము.

ఈ 5 సంవత్సరాలలో సుమారు 74,740 మంది ఉపాధ్యాయులకు కంప్యూటర్ శిక్షణను ఇవ్వడం జరిగింది. అవసరమైతే పాఠశాలల్లో శిక్షణ తీసుకున్న ఆ ఉపాధ్యాయులను కూడా వాడుకోవచ్చు. తప్పకుండా సభ్యులు చెప్పిన ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తాము.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు: (మైకు లేకుండా) అధ్యక్షా, ఆ శిక్షణను నేను కూడా తీసుకున్నాను. కానీ, అది పిల్లలకు ఉపయోగపడే శిక్షణ కాదు సర్.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి: అధ్యక్షా, సబ్జెక్టు టీచర్లకు సిలబస్ భారం ఎక్కువగా ఉంది. కంప్యూటర్ విద్యను ఒక సబ్జెక్టుగా పెట్టి, దానిని బోధించడానికి ఒక రెగ్యులర్ టీచర్‌ను నియమించవలసిన సందర్భంలో, కంప్యూటర్ విద్యను కూడా ఒక సబ్జెక్టును బోధించే టీచర్ నెత్తిన రుద్దడం ఏ మాత్రం సహేతుకం కాదు. రూ. 6 వేలు ఇచ్చి ఒక టీచర్‌ను పెట్టి విద్యాశాఖద్వారానే చేయవచ్చని గత ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలించింది. ఆ రకంగా తాత్కాలిక ఏర్పాట్లను చేయాలి. లేటెస్ట్ టెక్నాలజీ కలిగిన కంప్యూటర్లు ఈ ప్రభుత్వ హయాంలో కొంటున్నామని అంటున్నారు. చాలా సంతోషం. కానీ, పాత కంప్యూటర్లు కూడా బాగానే పనిచేస్తున్నాయి. అయితే, కంప్యూటర్ విద్యను బోధించే టీచర్ల విషయాన్ని ముందుగా తేల్చవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బచల పుల్లయ్య: (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు) (మైకులేకుండా) అధ్యక్షా, కంప్యూటర్లను స్టోర్ రూములో పెడితే అవి ఇంకా పాడయిపోయే ప్రమాదం ఉంది. వాటిని ఉపయోగంలోకి తీసుకువస్తే అవి పనిచేస్తాయి.

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు: (మైకు లేకుండా) అధ్యక్షా, సుమారు 17 లక్షల మంది పాఠశాల విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమయ్యారు. సుమారు 5,600 మంది ఉపాధ్యాయులు జీవనోపాధిని కోల్పోయారు.

ఉ.11.00

శ్రీ గంటా శ్రీనివాసులు : అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకొని అమలు చేయడానికి ప్రయత్నిస్తాం. అలాగే మధ్యాహ్నభోజన పథకానికి మరి ఇతర పథకాలకు సంబంధించి టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రతి జిల్లా ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తాం.

## పాను పుస్తకాల జారీ

ప్రశ్న నెం.7311( 116 )

సర్వశ్రీ మహ్మద్ జానీ, బి. చెంగల్ రాయుడు, రుద్రరాజు పద్మ రాజు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనేక మంది రైతులకు ఇంకా పట్టదారు పాస్ పుస్తకాలను జారీ చేయవలసి వున్న విషయం వాస్తవమేనా?

ఆ) పట్టాదారు పాస్ పుస్తకాలు లభ్యంగా లేని కారణంగా రైతులు రుణాలు పొందడంలోను, వారి రుణ మాఫీ విషయంలో కష్టాలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, దానిపై తీసుకున్న చర్య ఎమిటి ?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి గారు (శ్రీ. కె.ఈ. కృష్ణమూర్తి):

అ) అవునండీ.

ఆ) లేదండీ, రుణాలను మంజూరు చేయడానికి రెవెన్యూ రికార్డులను పరిశీలించడానికి వెబ్ ల్యాండ్ పోర్టల్‌ను బ్యాంకు వినియోగించుకొనవచ్చు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహమ్మద్ జానీ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, పట్టాదారు పాసుపుస్తకాల జారీ ఈ విషయంలో రైతులకు లేని అడ్డంకులు లేవు. ఆధార్ కార్డులు లేకపోతే పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడంలేదు. మంత్రి గారు ఈ విషయమై పరిశీలించి ఆధార్ కార్డులు లేకుండానే పట్టాదారు పాసుపుస్తకాలు జారీ జరిగేట్టు చూడాలి. ప్రభుత్వం అందించే సామాజిక సేవలకు ఆధార్ కార్డు అవసరం లేదని సుప్రీమ్ కోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయి. కాబట్టి ఆధార్ కార్డులు లేకుండానే రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ అయ్యేట్లు చర్యలు తీసుకోగలరా?

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి : ఆధార్ కార్డులు లేకుండానే పట్టాదారు పాసు పుస్తకాలు కానీ, టైటిల్ డీడ్స్ కానీ వెబ్‌లాండ్ పోర్టల్‌లో లభ్యం అవుతున్నాయి. కాబట్టి ఆధార్ కార్డు అనుసంధానం ఆలస్యం అవుతున్న పక్షంలో ఇంతకు ముందు వెబ్‌లాండ్ పోర్టల్‌లో పెట్టిన పుస్తకాల వివరాల ఆధారంగా బ్యాంకులు అనుసంధానం చేసుకొని రుణాలు ఇవ్వొచ్చని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, రైతులు బ్యాంకులలో రుణాలు పొందడానికి పట్టాదారు పుస్తకాలే ముఖ్యమైన ఆధారాలు. ప్రస్తుతం 10 (1 ) అడంగల్ ఆధారంగా రైతులు రుణాలు తీసుకున్నారు, ఇప్పుడు పట్టాదారు పుస్తకాలు సమర్పిస్తేనే బ్యాంకు రుణ మాఫీ వర్తిస్తుందని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులలో ఉంది. ఒకవేళ పట్టాదారు పుస్తకాలు లేకపోయినా రుణ మాఫీ పొందే విధంగా ఉత్తర్వులలో ఏదైనా మార్పులు చేయగలుగుతారా? లేదా మీరు పుస్తకాలు జారీ చేస్తారా? మీరు పుస్తకాలనైనా జారీ చేయాలి, లేదంటే పుస్తకాలు లేకుండానైనా రుణ మాఫీ వర్తింపజేయాలి.

శ్రీ కె.ఈ. కృష్ణ మూర్తి : అధ్యక్షా, వెబ్ ల్యాండ్ పోర్టల్ ద్వారా రుణాల మంజూరుకు, రద్దుకు అప్లికేషన్ పెట్టుకున్న రైతులందరికీ రుణాల మాఫీని పరిశీలన చేయమని 39 మేజరు బ్యాంకులకు మార్గదర్శకాలను జారీ చేయడం జరిగింది. కానీ బ్యాంకులలో ఏం జరుగుతుందో నాకు తెలుసు, వారికి తెలుసు. ఎటువంటి ఎలిజిబులిటీ కార్డులు కూడా లేకుండా కొన్ని చోట్ల రుణాలు ఇవ్వడం జరుతోంది. గత ప్రభుత్వం 2012లో పాసుపుస్తకాల జారీ కోసం 60 రోజులు కాలయాపన చేశారు, ఆ తరువాత కూడా 30 రోజులు కాలయాపన చేశారు. అయినా ఇప్పటకీ రైతులు సంతృప్తి చెందలేదని మాకు కూడా తెలుసు. కాబట్టి పాసు పుస్తకాల జారీ కోసం క్షుణ్ణంగా పరిశీలన చేసి ఎవరైతే పాసుపుస్తకాలు లేకపోయినా ముందుగా అనుమతి తీసుకొని రుణాలు పొందారో, అటువంటి వారి వివరాలను కలెక్టర్లు పరిశీలించవలసిందిగా కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాం. అదే విధంగా రైతులు సులభంగా రుణాలు పొందే విధంగా నిబంధనలు సడలిస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. రెడ్డెప్పరెడ్డి  (నామినేటెడ్): అధ్యక్షా, రైతులు పట్టాదారు పాసు పుస్తకాల విషయంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఎందుకంటే వీఆర్‌ఓలు పాసుపుస్తకాలను ఆల్‌లైన్‌లో పెట్టాలని డబ్బులు వసూలు చేస్తున్నారు. అందులో తహశీల్దారులకు కూడా భాగముంటోంది. కాబట్టి ఒక నిర్ణీత కాల పరిమితి పెట్టి ఆ లోపు చేయకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పండి. అదే విధంగా టైటిల్ డీడ్‌పై సంతకం కోసం వచ్చిన వినతిని రెవెన్యూ డివిజినల్ ఆఫీసు కార్యాలయంలో 6 నెలలు తమ వద్ద పెట్టుకున్నారు. కాబట్టి కాలపరిమితి నిర్ణయిస్తే, అవినీతి తగ్గుతుంది, అలాగే రైతులకు మేలు జరుగుతుంది.

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఇంతకు ముందు ప్రభుత్వం రైతులకు నోటీసులు ఇవ్వడమంటే గ్రామ చావడికి వెళ్లి నోటీసు అతికించి వచ్చేవారు. అలా కాకుండా రైతులకు నేరుగా నోటీసులు అందించే పద్ధతిని ప్రవేశపెడుతున్నాం. అదే విధంగా ఆర్డీఓ కార్యాలయంలో ఇచ్చే టైటిల్ డీడ్‌కు ఒక నిర్ణీత కాలపరిమితి నియమిస్తాం. వీటన్నిటి ద్వారా రైతులకు సంతృప్తికరంగా లేకపోతే కలెక్టర్లతో జిల్లా కాన్ఫెరెన్స్ ఏర్పాటు చేసి సరిగా విధులు నిర్వర్తించని తహశీల్దారుల పట్ల చర్యలు తీసుకునే దిశగా కూడా ప్రయత్నం చేస్తున్నాం.

ఉ.11.10

## రాష్ట్రంలోని చౌకధరల దుకాణాలు

ప్రశ్న నెం.7269(119)
శ్రీ బి.చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు,  ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని చౌకధర దుకాణాల హేతుబద్ధీకరణ కోసం ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసిందన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకోసం అనుసరించిన విధి విధానాలు ఏమిటి?

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత):

అ) అవునండీ.

ఆ) చౌకధర దుకాణాల హేతుబద్ధీకరణ ప్రక్రియలో క్రింది చర్యలను పాటించాల్సి ఉంది.

(i) కార్డుదారుని నివాసానికి ఒక కిలోమీటరు వ్యాసార్థంలో చౌక ధర దుకాణాన్ని ప్రారంభించే నియమాన్ని పాటించాలి.

(ii) మునిసిపాలిటీలు/మునుపటి తాలూకు ప్రధాన కార్యస్థానాలలో (పట్టణ) ప్రతి చౌకధర దుకాణాలు కనిష్టంగా 500 బిపిఎల్ కార్డులను కలిగి ఉండాలి.

(iii) మండల ప్రధాన కార్యస్థానాలలో ప్రతి చౌకధర దుకాణాలు కనిష్టంగా 500 బిపిఎల్ కార్డులు, 250 గులాబి రంగు కార్డులు కలిగి ఉండాలి. ఇప్పటికే జారీ చేసిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుంటూ, ఆవశ్యకత ఆధారంగా క్రొత్త చౌకధర దుకాణాలను ప్రారంభించాలి.

(iv) గ్రామీణ ప్రాంతాలలో, ప్రతి గ్రామ పంచాయితి (గ్రామం) కనిష్టంగా 400 బిపిఎల్ కార్డులు, 50 ఎపిఎల్ కార్డులతో కనీసం ఒక చౌకధర దుకాణం ఉండాలి. ఒకవేళ, గ్రామంలో కనిష్ట సంఖ్య అంటే 400 బిపిఎల్, 50 ఎపిఎల్ కార్డుల కంటే ఎక్కువ ఉన్నప్పుడు రెండు చౌకధర దుకాణాలు ఉంచి, అదే గ్రామంలో 600 కార్డులు తక్కువ కాకుండా మొత్తం బిపియల్ కార్డుల సంఖ్యను సమకూర్చి, బిపిఎల్ మరియు ఎపిఎల్ కార్డుల మొత్తాన్ని రెండు చౌక ధర దుకాణాలకు సమానంగా సర్దుబాటు చేయాలి.

శ్రీ బి.చంగల్ రాయుడు : అధ్యక్షా, జీ.ఓ.యం.యస్ నెం. 35, 17.9.2000తేదీతో ఒక జీ.ఓ. ఇష్యూ చేశారు. అందులో ఈ మార్గదర్శకాలన్నింటినీ పొందుపరిచారు. అయితే ఇప్పటివరకూ ఈ రాష్ట్రంలో కొత్తగా వచ్చిన షాపులెన్ని? ఎక్కువ కార్డులు కలిగిన దుకాణాలెన్ని? తక్కువ కార్డులు కలిగిన దుకాణాలెన్ని? అదేవిధంగా ఈమధ్య ఆధార్‌ను అనుసంధానం చేసినందువల్ల గుర్తించిన బోగస్‌కార్డులు ఎన్ని? ఇప్పటివరకూ ఈ బోగస్‌కార్డులవల్ల లబ్ధిపొందిన వారిమీద ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? ఈ సమాచారం తెలియజేస్తే సంతోషిస్తాము.

శ్రీమతి పరిటాల సునీత : అధ్యక్షా, మేగ్జిమం 1100 నుండి 1200 వరకు, మినిమం 150 కార్డులవరకూ ఉన్నాయి. ఇందాక గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఆధార్‌కార్డుకు లింకుపెడితే బోగస్ కార్డులు ఎక్కువ వస్తాయన్నారు. ఆ ఉద్దేశంతోనే ఆధార్‌కార్డును కూడా లింక్ చేస్తున్నాము.

# విశాఖపట్నం జిల్లా, అడవివరంలోని భూములు

ప్రశ్న నెం.7295(120)
శ్రీ యం.వి.యస్ శర్మ, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) స్వాధీనదారులకు, నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే తదుపరి చర్య తీసుకోవాలని ప్రత్యేక డిప్యూటీ తహసిల్దారును (ఇనామ్స్) ఆదేశిస్తూ వేపగుంట గ్రామం సర్వే నెం. 19 నుండి 193, అడవివరం గ్రామం ఎస్.నెం. 31, 56 & 208, చీమలపల్లి గ్రామం ఎస్.నెం.13, 15, 19, 24 & 31 భూములకు సంబంధించి 03-04-2010 తేదీన ఉత్తరువులు జారీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి, ఈ ఉత్తరువులపై స్టే పొందిన విషయం వాస్తవమేనా?
ఇ) స్టేను తొలగించడానికి రెవిన్యూ శాఖ తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పి.మాణిక్యాలరావు):

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) ఈ విషయాన్ని సవివరంగా పరిశీలన చేసిన తర్వాత అవసరమైన చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎం.వి.యస్ శర్మ ః అధ్యక్షా, విజయనగరం జమిందారుగారు దేవస్థానానికి ఇనామ్‌గా ఇచ్చిన భూములలో అడవివరం, వేపగుంట, పురుషోత్తపురం, చీమలపల్లి వంటి అయిదు గ్రామాలు మొఖాసా గ్రామాలైనప్పటికీ ప్రభుత్వం వాటిని ఇనామ్ గ్రామాలుగా గుర్తించి వ్యవహరిస్తోందన్న విషయం వాస్తవమా? కాదా? అని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను. మొఖాసా గ్రామాల స్టాండింగ్స్ వేరుగా ఉంటుంది. ఆ భూములన్నీ ప్రభుత్వానికి చెందుతాయి. అలాగే ప్రభుత్వంలోని రెవెన్యూ, దేవాదాయ విభాగాల మధ్య ఒక లీగల్ వివాదం ఉన్న విషయం వాస్తవమా? కాదా? తెలియజేయండి. ప్రభుత్వం యొక్క రెండు విభాగాల మధ్య వివాదం ఉన్నప్పుడు పరిష్కరించడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? ముఖ్యమంత్రిగారు 90 రోజుల్లో దేవస్థానం భూముల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దానికి సంబంధించి నిర్దిష్టమైన చర్యలేమైనా తీసుకున్నారా?

శ్రీ పి.మాణిక్యాలరావు ః 419.54 ఎకరాలకు సంబంధించిన దేవాదాయశాఖ భూమిలో మొత్తం 12,149 కట్టడాలున్నాయి. దీనికి సంబంధించి వారికి పట్టాలివ్వాలని జూన్ 12వ తేదీన విశాఖపట్నంలో జరిగిన మొదటి కేబినెట్ సమావేశంలో నిర్ణయించింది. దానికి సమానమైన రెవెన్యూ భూమిని దేవాదాయశాఖకి ఇవ్వడానికి హైకోర్టులో ప్రొడ్యూస్ చేసి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా ఆ ప్రాసెస్ జరుగుతోంది. అలాగే 1996

సంవత్సరంలో 5 గ్రామాలు ఇనామ్ గ్రామాలుగా డిక్లేర్ చేయగా, హైకోర్టు కూడా దీనిని నిర్ధారించడం జరిగింది. ఈ 12,149 నిర్మాణాలకు సంబంధించి వారికి పట్టాలివ్వడానికి సంబంధించిన అన్ని రకాల చర్యలనూ ప్రభుత్వం అతి త్వరలోనే తీసుకుంటుంది.

శ్రీ ఎం.వి.యస్ శర్మ ః అధ్యక్షా, మంత్రిగారి దగ్గర పూర్తి వివరాలున్నట్లు లేవు. ఇవి మొఖాసా గ్రామాలా? ఇనామ్ గ్రామాలా అనే వివాదం మీద స్టేట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ట్రిబ్యునల్ ఇవి మొఖాసా గ్రామాలే అని తీర్పు చెప్పి చాలా రోజులైంది. ఇవి ప్రైవేటుభూములని హైకోర్టుకు వెళ్ళడంవల్ల అవి ప్రైవేటు భూములు కావని హైకోర్టు తీర్పు చెప్పింది. అవి ప్రభుత్వ భూములుగా పరిగణిస్తూ పొరపాటుగా ఉత్తర్వులు ఇచ్చినప్పుడు వాటిమీద వివాదాలు నడుస్తున్నాయి. ఆ వివాదాన్ని రెండు డిపార్టుమెంట్‌లు కూర్చుని పరిష్కరించడానికి ప్రయత్నం చెయ్యాలి కదా? హైకోర్టు ద్వారా పరిష్కరించుకోవడమంటే రెవెన్యూ డిపార్టుమెంట్‌మీద దేవాదాయశాఖ వారు హైకోర్టుకు వెళ్తున్నారు. ప్రభుత్వ పర్‌ఫార్మెన్స్‌కు ఇది ఏ రకంగా ఇండికేటర్? ప్రభుత్వం చేతిలోనే రెండు డిపార్టుమెంట్‌లు ఉన్నప్పుడు వాళ్ళు కూర్చుని పరిష్కరించుకొని, ఆ పరిష్కారాన్ని హైకోర్టులో పెట్టాలి. అలా చేయకపోవడంవల్ల ఇది పది, పన్నెండు సంవత్సరాలైనా పరిష్కారం కావడంలేదు. రెండు డిపార్టుమెంట్‌ల మధ్య పరిష్కారం కావలసిన సమస్యని హైకోర్టుకు ఎందుకు తీసుకెళ్ళాలి? వారు పరిష్కరించి ఇచ్చిన హామీ ప్రకారం తొందరగా చేస్తారా, లేదా చెప్పాలి.

డాక్టర్ బచల పుల్లయ్య ః అధ్యక్షా, మీ ద్వారా ఒక చిన్న విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో గతంలో వాయిదా తీర్మానంద్వారా కూడా మీకు సబ్మిట్ చేయడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో వేంకటేశ్వరస్వామివారి యొక్క సన్నిధిలో ఒక వంశంవారు ఎప్పటినుంచో సన్నిధిగొల్ల కైంకర్యాన్ని చేస్తున్నారు. అయితే, 1996 సంవత్సరంలో మిరాశీదారు వ్యవస్థని రద్దుపరిచినప్పటికీ కూడా వాళ్ళు ఇప్పటికీ తెల్లవారుఝామున ఒంటిగంట, ఒంటిగంటన్నర ప్రాంతంలో మొట్టమొదట తలుపులు తెరిచిన ఆలయంలోపలికి ప్రవేశించిన తరువాతనే మిగిలిన వాళ్ళందరూ కూడా దర్శనం చేసుకోవడం జరుగుతోంది. మేము ఈ మధ్య అక్కడికి వెళ్ళినప్పుడు వారు ఒక రెప్రజెంటేషన్ కూడా ఇస్తూ తమకు అన్యాయం జరుగుతోందనీ, వేతనాలు కూడా సక్రమంగా రావడంలేదనీ, మిగిలినవాళ్ళలాగా అలవెన్సులు రావడంలేదని చెప్పడం జరిగింది. ఈ అంశాన్ని పరిశీలించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 11.20

మిస్టర్ ఛైర్మన్ ః మీరు అడిగింది వేరే అంశం. దీనికి సంబంధం లేదు కదా?

శ్రీ ఎమ్. వి.ఎస్ శర్మ ః నేను అడిగిన అంశం దేవాలయాలకు సంబంధం కాదు.

డా. బచల పుల్లయ్య ః సంబంధం కాదు, కానీ దేవాదాయ శాఖా మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి అడుగుతున్నాను.

శ్రీ పి. మాణిక్యాలరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదైతే సూచించారో దానిని పరిశీలిస్తాము. రెవెన్యూ మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. వారితో కలిసి చర్చించి , ఏదైనా వారికి అక్కడ ఇబ్బంది లేకుండా చేయడానికి ప్రయత్నిస్తాము.

## రూల్స్ కమిటి నివేదిక సమర్పణ

## COMMITTEE REPORT

MR. CHAIRMAN: Item-II - Presentation of Committee Report. I request Sri K.E. Krishna Murthy, Deputy Chief Minister & Member of the Committee to lay on the Table a copy of the Report of the Committee on Rules.

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, I beg to lay on the Table a copy of the Report of the Committee on Rules, as required under Rule 257(1) of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

## GOVERNMENT MOTIONS

MR. CHAIRMAN: Now, Item-III - Government Motions. I request Sri K.E. Krishna Murthy, Deputy Chief Minister to move the Government Motions on behalf of Sri Yanamala Ramakrishnudu, Leader of the House.

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, on behalf of the Leader of the House, I beg to move:

> "That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2014-2015, in the manner as required under Rule 263 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

MR. CHAIRMAN: Motion moved.

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, on behalf of the Leader of the House, I beg to move:

> "That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2014-2015, in the manner as required under Rule 265 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

MR. CHAIRMAN: Motion moved.

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, on behalf of the Leader of the House, I beg to move:

> "That the Members of this House do proceed to elect 3 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2014-2015, in the manner as required under Rule 264 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

MR. CHAIRMAN: Motion moved.

## ANNOUNCEMENT

In accordance with the Regulations made by me for the conduct of Elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for the elections to

the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2014-2015:

| | | |
|---|---|---|
| Last date for filing of Nominations | : | Upto 3.00 P.M. on 03.09.2014 (Wednesday) |
| Date of Scrutiny of Nominations | : | At 11.00 A.M. on 04.09.2014 (Thursday) |
| Last date for withdrawal of candidatures | : | Upto 3.00 P.M. on 05.09.2014 (Friday) |
| Date on which a poll shall, if necessary, be held | : | Between 9.00 A.M. and 2.00 P.M. on 06.09.2014 (Saturday). |

Now, tea-break for 15 minutes.

(Then the House adjourned at 11.23 a.m. for 15 minutes tea-break)

***

మ.12.15

(తేనీటి విరామానంతరం సభ మ.12.15 ని.లకు పునః ప్రారంభమయ్యింది)
(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రత్యేక ప్రస్తావన

మిస్టర్ ఛైర్మన్: స్పెషల్ మెన్షన్ టేకప్ చేద్దాము. చంగల్ రాయుడు గారూ...

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా, కడప జిల్లాలో గృహ నిర్మాణానికి కావాల్సిన ఇసుక సమస్య చాలా ఉంది. గృహ నిర్మాణానికి కావాల్సినంత మేరకు కడప జిల్లాలో ఇసుక లభ్యత ఉంది. ముఖ్యంగా కోడూరు ప్రాంతంలో ఉంది. అయితే, రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఇసుక రవాణాపై చాలా ఆంక్షలు విధించి, ఒక్క ట్రాక్టరు కూడా బయటకు రాకుండా కట్టుదిట్టం చేసినందువల్ల రూ.2000/- కు దొరికే ఒక ట్రాక్టరు ఇసుకను సుమారు రూ.12,000 వరకు వెచ్చించి కొనాల్సొస్తోంది. ఈ హౌసింగ్ డిపార్టుమెంటు వాళ్లు గృహ నిర్మాణ పథకాల్లో భాగంగా ఒక ఇంటికి 75 బస్తాల సిమెంటు, ఆరు ట్రాక్టర్లకు ఇసుక కూపన్లు ఇచ్చినా, వాటిని కూడా పట్టుకుని, ట్రాక్టర్లను సీజ్ చేసి అక్రమ రవాణా క్రింద కేసులు బనాయించడం వంటివి చేస్తున్నారు.

కాబట్టి, మీ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేదేమంటే – ఇలాంటి చర్యల వల్ల భవన నిర్మాణ కాంట్రాక్టులన్నీ నిలబడి పోతున్నాయి. మా దగ్గర ఒక భవన నిర్మాణానికి థర్డ్ పార్టీ టెండర్లు పిలిచి పనులు అప్పగిస్తే, శ్లాబ్ వేసిన తరువాత పూత వేసుకునేందుకు కూడా ఇసుక దొరకని పరిస్థితి ఉంది. అది కూడా రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించిన బిల్డింగే. అదేవిధంగా ఆర్‌పిహెచ్ క్రింద గానీ, యూపిహెచ్ క్రింద గానీ గృహ నిర్మాణ శాఖ ద్వారా చేపట్టిన ఇళ్లు ఇసుక సరఫరా లేక ఆగిపోయాయి. కాబట్టి, తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకుని, ఈ గృహ నిర్మాణ శాఖకు, అదే విధంగా ప్రభుత్వ పనులు చేపట్టే కాంట్రాక్టర్లకు ఇసుకను అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## ప్రాథమిక విద్యపై లఘుచర్చ కొనసాగింపు

మిస్టర్ ఛైర్మన్: షార్ట్ డిస్కషన్ ఆన్ ప్రైమరీ ఎడ్యుకేషన్.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, ప్రాథమిక విద్య మీద ఈ చర్చకు అనుమతించినందుకు ప్రథమంగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రాథమిక విద్య అనేటటువంటిది చాలా ప్రాధాన్యత గలిగిన అంశమనేది మనకందరికీ తెలిసిన విషయమే. సాధారణంగా ప్రాథమిక విద్యలో చక్కటి పునాది ఉన్నట్లయితే, ఆ విద్యార్థి భవిష్యత్తు బంగారు బాటలో పయనించడానికి ఇది ఒక పునాదిగా ఉంటుందని ప్రగాఢంగా విశ్వసించేవాణ్ణి నేను. మరి ఈ ప్రాథమిక విద్యలో వస్తున్నటువంటి అనేకమైన మార్పులు, వాటికిచ్చేటటువంటి ప్రాధాన్యత గనుక గమనిస్తే, Primary Education is very prime in the Education అనేటటువంటిది నా భావన. కాబట్టి, ఈ విద్యార్థినీ విద్యార్థులు, మరీ ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే లక్షలాది మంది విద్యార్థినీ విద్యార్థులకు, ఈ మధ్యకాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేకమైనటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారనే విషయం మనకందరికీ తెలిసిందే. అంటే వారికి పాఠ్యపుస్తకాలు కావొచ్చు, మధ్యాహ్న భోజన పథకం కావొచ్చు, స్కాలర్‌షిప్పులు కావొచ్చు, ఇత్యాది సౌలభ్యాలన్నీ కల్పించి, తద్వారా విద్యా వ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వాలు గానీ, కేంద్ర ప్రభుత్వాలు గానీ కృషి చేస్తున్నటువంటి మాట వాస్తవం.

మ.12.20

2003వ సంవత్సరంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి, దానిద్వారా ప్రాథమిక స్థాయిలోని 5వ తరగతి వరకు మాత్రమే వర్తింప చేయడం, తదుపరి 2008 తరువాత దానిని 8వ తరగతి వరకూ పొడిగించడం జరిగింది. దానిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 65 : 35 నిష్పత్తిలో ఇస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత కృషి చేసినప్పటికీ బడుగు బలహీన వర్గాలు, అల్పాదాయ వర్గాలవారు వారికున్న ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలోనే చదువు మానివేసి, ఏదో ఒక పనిచేసుకుని తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటూ, బాలకార్మికులుగా తయారవుతున్నారు. ఏదేమైనప్పటికీ 2009వ సంవత్సరంలో విద్యాహక్కు చట్టం ద్వారా 6 నుండి 14 సంవత్సరముల వయసు ఉన్న పిల్లలకు ఖచ్చితంగా విద్యనందించాలని దృఢ సంకల్పంతో విద్యకు చట్టబద్ధత కల్పించడం జరిగింది. అయినా, పిల్లలకున్న సమస్యల వల్ల డ్రాపవుట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. స్కూలుకు వచ్చిన పిల్లలను ఏ విధంగానైనా సరే చదువుకునేలా చేయాలనే అంశాలలో మనం చాలావరకు సఫలీకృతమయ్యామనే చెప్పవచ్చు. రాష్ట్రంలో ఈనాడు సుమారు 6,38,500 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి చదువుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నారు. వీళ్లకి భోజన సదుపాయం కల్పించడం కోసం ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టి, ఇన్ని సంవత్సరాల నుండి నిర్వహించడం చాలా చక్కటి నిర్ణయమని చెప్పవచ్చు. అయితే, ఇందులో ఉన్న కొన్ని లోపాలు చూస్తే చాలా బాధ కలుగుతుంది. ఎందుకంటే, భోజనాన్ని ఎవరో తయారు చేయడం, తయారయిన భోజనం సరైన నాణ్యత కలిగి ఉండకపోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా లేకుండా బక్కచిక్కిపోయి చదువు మీద ఏకాగ్రత లేకుండా భవిష్యత్తులో ముందుకు వెళ్లలేకపోతున్నారు. వీరికి సరైన భోజనం కల్పించాలి. ఏదో పేపరు మీద లెక్కలు చూపిస్తున్నారు కానీ, వాస్తవంగా వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. పేద, బడుగు బలహీన వర్గాల వారి పిల్లలు ఎక్కువగా వస్తున్నటువంటి పాఠశాలల్లో సరైన వసతులు కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. ఇందుకు కేటాయించే

నిధులు తక్కువగా ఉన్నాయి. భోజనం తయారీ విషయంలో కూడా హైజీన్ గా ఉండడం లేదు. ఆ విషయంలో శ్రద్ధ వహించడం లేదు. తయారు చేసే భోజనం శుభ్రమైన పాత్రలలో చేయకపోవడం వల్ల పిల్లల అనారోగ్యం పాలవుతున్నారు. వంట చేసే వారికి, సహాయకులకు ఇచ్చే జీతాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. వంట చేసేవారికి వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. ఒక్కో భోజనానికి రూపాయి పావలా ఇస్తున్న విషయం ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పారు. ఈ విషయాలపై విశాల దృక్పథంతో ఆలోచించి ప్రభుత్వం నాణ్యమైన భోజనం పిల్లలకు కల్పించాలని నేను కోరుతున్నాను.

పాఠశాలల్లో సరైన క్రీడాప్రాంగణాలు లేకపోవడం వల్ల పిల్లలు శారీరక దృఢత్వం లేకుండా, అనారోగ్యంగా ఉండడం, పరిసరాలు దుర్భరంగా ఉండడం, కాంపౌండ్‌వాల్స్ లేకపోవడం కూడా మేము చూశాము. ప్రభుత్వం మాకు ఇచ్చిన సిడిపి నిధులు ఎక్కువగా నేను పాఠశాలల కాంపౌండ్ వాల్స్, మరుగుదొడ్లు, త్రాగునీటి కోసం ఖర్చు పెట్టాను. రోడ్లు వేయిస్తే నాలుగు నెలలు ఉండచ్చు, కానీ ఎదిగే పిల్లలకు ఉపయోగిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందనే ఉద్దేశ్యంతో, రాబోయే రోజులలో దేశానికి వెన్నెముక అయిన విద్యార్థులకు ఖర్చు పెడితే సమాజం బాగుంటుందని ఆ విధంగా పాఠశాలలకు, కళాశాలలకు ఇవ్వడం జరిగింది. కొన్నిచోట్ల పాఠశాలల్లో టాయిలెట్స్ లేక పిల్లలను చదువు మాన్పించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులను గమనించి ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయాలి. విద్యార్థులకు సరైన శారీరక పోషణ, సరైన మౌలిక వసతులు, ఆహ్లాదకరమైన పరిసరాలు ఉంటేనే ప్రాథమిక స్థాయిలో ఉన్నటువంటి విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన చదువును జీర్ణించుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి వెళ్లే అవకాశాలుంటాయి.

కొన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉండడం లేదు. ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల క్రమశిక్షణ లేకుండా వాతావరణం పాడైపోతున్నది. కాబట్టి, ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో ఉన్న ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రాథమిక విద్యకు సుమారుగా రూ.12,500కోట్లు ఇవ్వడమనేది సంతోషదాయకమే. ఖచ్చితంగా ఖర్చుపెట్టే విషయంలో ఎప్పటికప్పుడు నిఘా ఉండాలి. సంబంధిత ఎమ్ఈవోలు, డిఈవోలు ఎప్పటికప్పుడు వెళ్లి తనిఖీలు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి 2006 సంవత్సరంలో సుమారు 5,345 వంటగదులకు గాను ఒక్కో వంట గది కట్టడానికి రూ.60,000లు కేటాయించారు. అలకేట్ చేసిన మొత్తం సరిపోవని ఈ రోజుకీ చాలా చోట్ల వంటగదులు కట్టలేదు. కొన్ని చోట్ల మొదలు పెట్టినా వాటిని పూర్తిచేయలేదు. ఆ తరువాత ఆ సొమ్మును రూ.75,000లు, రూ. 1,50,000లు పెంచినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. ఇటువంటి పథకాన్ని తీసుకున్నప్పుడు ఖచ్చితంగా ఎంత డబ్బు అవసరమో అంత కేటాయించాలి తప్ప సగానికి సగం కేటాయిస్తే ఈ విధంగానే వృథా అయిపోతుంది.

మ.12.30

వర్షం వచ్చినపుడు పిల్లలు ఎక్కడ కూర్చోవాలో , ఎక్కడ వంట వండాలో తెలియని పరిస్థితి ఉంది. కలుషితమైన వాతావరణంలో వంట చేసినట్లయితే పిల్లల ఆరోగ్యం ఏ విధంగా ఉంటుందనే విషయాన్ని కూడా ఆలోచన చేయాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యంగా, క్రీడాస్థలాలు, మరుగుదొడ్లు, సరైన ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉండే విధంగా చూడాలి. ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇవ్వడంలో పీరియాడికల్‌గా వారికి శిక్షణ ఇవ్వవలసిన ఆవశ్యకత ఉంది. వారందరికీ మంచి శిక్షణ ఇస్తే తప్ప మంచి ఫలితాలు రావని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ విధంగా ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే రాబోయే రోజుల్లో రాష్ట్రంలో నాణ్యమైన విద్యార్థినీ, విద్యార్థులను తయారుచేయడానికి అవకాశముంటుంది. తద్వారా మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థినీ, విద్యార్థులను తయారుచేసి మన రాష్ట్రానికి మంచి పేరుప్రతిష్టలు తీసుకురావడానికి ఇవన్నీ కూడా దోహదపడతాయని మనం గుర్తెరగాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ప్రాథమిక విద్యపై మరింత శ్రద్ధ వహించి, భవిష్యత్తులో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వమే కాక, స్వచ్ఛంధ సేవా సంస్థలను కూడా ప్రోత్సహించాలి. మారుమూల గ్రామంలో మరుగుదొడ్లు లేకపోతే ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేనట్లయితే, స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థలను కూడా ప్రోత్సహించి వారితో చేయించవలసిన అవసరముంది. లేకపోతే, వాటిలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో చెప్పనలవి కాదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ప్రాథమిక విద్య అనేది ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశం. చదువుకోవడం వల్లనే ఒక మనిషి సాధికారత ఏ విధంగా ఉంటుందో అనేక సందర్భాలలో మనం చూశాము. ధనికుడు, పేదవాడు అనే తారతమ్యం లేకుండా ఎవరు బాగా చదువుకుంటే వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారనడానికి అనేక దృష్టాంతాలను మనం చూశాము. కావున, ప్రభుత్వం తరపునుంచి ప్రాథమిక విద్యకు ఒక చక్కని పునాదిని వేసుకుందాం, వారికి కావలసిన చక్కని సౌకర్యాలను కల్పించుకుందాం. తద్వారా ఈ రాష్ట్ర పురోగతికి మనమంతా పాటుపడదామని తెలియజేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి: అధ్యక్షా, నేడు ప్రపంచంలోనే విద్యకు ఎంతో ప్రాముఖ్యం ఉందనే విషయం అందరికీ తెలుసు. గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలు మరియు ప్రపంచంలో ఏదైనా అభివృద్ధి చెందుతుందంటే మొట్టమొదటగా విద్య మూలంగానే అని నేను తెలియజేస్తున్నాను. భూదానం, గోదానం, శ్రమదానం, రక్తదానం, విద్యాదానం ఇలా అనేక రకాల దానాలుంటాయి. అన్ని దానాలకంటే మిన్న విద్యాదానం. ఒకరికి మనం చదువు చెప్పిస్తే, వారు పదిమందికి, ఆ పదిమంది వందమందికి, ఆ వందమంది వెయ్యిమందికి, ఆ వెయ్యిమంది లక్షమందికి, ఆ లక్షమంది కొన్ని కోట్లమందికి దాటి నాగరికత పెరిగి దేశ అభివృద్ధికి, పురోగతికి, దేశ సంపదకు, గ్రామాల సౌభాగ్యానికి జిల్లాల్లో ప్రణాళికలు సిద్ధంచేసుకోవడానికి నేడు బడ్జెట్ రూపంలో కూడా కేంద్రం మరియు రాష్ట్రంలో మనం అభివృద్ధి చేసుకోవడానికి ఈ విద్య అనేది ఎంతో అవసరం. మంచి విద్య ద్వారా వారి స్వంత జీవితాలు బాగుకావడమే కాకుండా ఎంతోమందికి జీవనోపాధిని కల్పించడానికి, సమాజాన్ని బాగుచేయడానికి కూడా ఉపయోగపడుతుంది. అందువల్లనే ఎప్పుడూ కూడా విద్యాలయాలు లేని ఊరు ఉండకూడదని మనకు పెద్దలు చెబుతారు. చెట్ల కింద చదివే రోజుల నుంచి నేడు భవనాలు కలిగిన పాఠశాలలు వచ్చాయి. ఇప్పటికీ కొన్ని పాఠశాలలు సక్రమంగా లేవని నిన్నా, మొన్నా సభలో చర్చకు కూడా వచ్చింది. గోడల మీద మొక్కలు పెరిగి పాఠశాల భవనాలు కూలిపోతున్నా పట్టించుకునేవారు లేరని, పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగా ఉండడంలేదని, స్కూలు డ్రాపవుట్స్ లేకుండా చూసుకోవలసిన బాధ్యత కూడా ఉపాధ్యాయులపై ఉందని, ప్రయివేటు పాఠశాలలు విరాజిల్లుతున్నాయి, ప్రభుత్వ పాఠశాలలన్నీ కునారిల్లుతున్నాయని సభలో విద్యా వ్యవస్థపై చర్చకు వచ్చింది.

కాన్వెంటు చదువులు వచ్చిన తర్వాత బండెడు పుస్తకాలు చిన్నపిల్లల వీపుపై వేయడం, పోటీ పెరగడం జరిగాయి. కాన్వెంట్లు పెరగడం వల్ల ఇంగ్లీషు భాష పెరిగిపోయి తెలుగు భాష వెనుకబడి పోయింది. ఆ విధంగా కాకుండా, పిల్లల వీపుపై పుస్తకాల మోత తగ్గాలి, మెదడులో పదును ఎక్కువ కావలసిన అవసరముందని నేను భావిస్తున్నాను.

రెండవది, మధ్యాహ్న భోజన పథకం కూడా చాలా చోట్ల సక్రమంగా లేని పరిస్థితి ఉంది. కోడిగుడ్డు, పాలు కోసం ప్రభుత్వం కేటాయించిన బడ్జెటులో ఉన్నప్పటికీ కొన్ని చోట్ల అధికారులు, వార్డెన్‌లు దుర్వినియోగం చేయడం జరుగుతోంది. ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధ వహించాలని తమరిద్వారా నేను వారిని కోరుతున్నాను. సభలో ఒక ప్రశ్నకు నాలుగైదు అనుబంధ ప్రశ్నలు వచ్చినా చాలా చక్కగా సమాధానాలను విద్యాశాఖామంత్రిగారు చెబుతున్నారు. చాలా సంతోషం.

పాఠశాలల్లో అదనపు గదులను కేటాయించవలసిన అవసరం ఉందని నేను పదేపదే చెబుతున్నాను. పిల్లల సంఖ్య పెరిగినా కొన్ని పాఠశాలల్లో అదనపు గదులు లేవు. మంచినీరు సౌకర్యం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో సరిగాలేదు. పాఠశాలల్లో తప్పకుండా మినరల్ వాటర్ సౌకర్యాన్ని కల్పించాలి. మంచినీరు ఎక్కువ తాగితే మరుగుదొడ్లకు వెళ్లవలసి వస్తుందని ఆడపిల్లలు మంచినీరు కూడా సరిగా త్రాగడం లేదు. ఎందుకంటే, కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం కూడా సరిగాలేదు. ఆడపిల్లలు సరిగా నీరు త్రాగక అనారోగ్యానికి గురవడం, ఆ తరువాత వారు పాఠశాలలకు రావడం మానేస్తున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి. ఆ విధంగా కాకుండా, ఒక ఆటస్థలం, ప్రహరీగోడలు, ఆడపిల్లలకు భద్రత, ఆడపిల్లలకు మరియు టీచర్లకు మరుగుదొడ్లు, త్రాగునీరు సౌకర్యం మొదలైన సౌకర్యాలు ప్రతి పాఠశాలకు ఖచ్చితంగా ఉండాలి.

పాఠశాలల్లో కొంతమంది టీచర్లు గొడ్డును బాదినట్లుగా పిల్లలను బాదే సంఘటనల గురించి నిన్ననే సభలో చెప్పుకున్నాము. అటువంటి సంఘటనలు జరగకుండా పిల్లలను ప్రేమగా, ఆప్యాయంగా చూసే విధంగా ఉపాధ్యాయులుండాలి. "గురుర్‌బ్రహ్మ, గురుర్విష్ణు, గురుర్దేవో, మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైశ్రీ గురవేనమః" అని చెప్పి మనం అనుకుంటున్నాము. తల్లి, తండ్రి కంటే గురువే దైవమని మనం చెబుతున్నాము. అతి త్వరలోనే గురుపూజోత్సవం కూడా జరగబోతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు గురుపూజోత్సవాన్ని జరుపుకుంటారు. ఉపాధ్యాయులకు అవార్డులు, రివార్డులిచ్చే కార్యక్రమాన్ని మనం చేపడుతున్నాము. వారిలో ఎంతమంది నిజాయితీగా పనిచేస్తున్నారు? పాఠశాలల్లో లేదా కళాశాలల్లో పనిచేస్తూ ఎంతమంది నిర్లక్ష్యం వహిస్తున్నారు? పాఠశాలలకు సకాలంలో వారు వస్తున్నారా, లేదా అనే విషయాల గురించి కూడా చూడాలి. ప్రజాప్రతినిధులుగా మేము గ్రామాలకు వెళ్లినపుడు వారు ఏమి చెబుతారంటే, భార్యాభర్తలు ఇద్దరికీ ఒకేచోట పోస్టింగులు ఇవ్వడం లేదు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా, గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 మరియు గ్రూప్-4 ఉద్యోగాలు ఇచ్చేటపుడు కౌన్సిలింగు సిస్టమ్‌ను పెట్టి భార్యాభర్తలిద్దరూ ఒకేచోట ఉండే విధంగా అనేక మందిని నియమించడం జరిగింది. కానీ, గత పది సంవత్సరాల నుంచి ఈ ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడం, భార్యాభర్తలిద్దరూ ఒకచోట లేకపోవడం జరిగింది.

కొన్ని గ్రామాలకు వెళ్లడానికి రహదారులు కూడా సరిగా లేవని, రహదారులు లేకపోవడం వల్ల బస్సులు లేవు, బస్సులు లేకపోవడం వల్ల మేము ఆ పాఠశాలలకు సరిగా వెళ్లలేకపోతున్నామని కొంతమంది ఉపాధ్యాయులు చెబుతున్నారు. సరైన రహదారి, రవాణా సౌకర్యం లేకుండా ఉన్న ఆ గ్రామాలకు వెళ్లి పనిచేయడానికి మహిళలు ఇష్టపడడం లేదు. వారు ఉద్యోగంలో చేరే సమయంలో మేము ఏ గ్రామానికి అయినా వెళ్లి పనిచేస్తామని చెబుతారు. అటువంటివారు ఆ తరువాత ఎవరో ఒకరి సిఫారసుతో పట్టణాలకు బదిలీ చేయించుకుంటారు. ఆ గ్రామాల్లో ఉపాధ్యాయులు ఉండరు. ప్రతి జిల్లాలో కొన్ని వందల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలున్నాయి. పిల్లలకు సరిపోయేంతగా గ్రామాల్లో ఉపాధ్యాయులు లేరు. ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల పిల్లల సంఖ్య కూడా రోజురోజుకూ తగ్గిపోతోంది. ఒకసారి ఎన్ని టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయో పరిశీలించాలని తమరిద్వారా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

పాఠశాలలకు వెళ్లడానికి మాకు కనీస రవాణా సౌకర్యం కూడా లేదని టీచర్లు చెబుతున్నారు. అందుకని, ఒకదానికొకటి అనుబంధం ఉండాలి. ఒక పాఠశాల భవనం ఉండాలి, రహదారులు ఉండాలి, బస్సు సౌకర్యం కూడా ఉండాలి. మరో అంశం, భార్యాభర్తలు ఒకేచోట ఉండే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి చర్యలు తీసుకున్నప్పుడు వారు సక్రమంగా పనిచేయడానికి అవకాశముంటుంది. మరో మార్గం ఏమిటంటే, "ఎటువంటి సిఫారసులు పనికిరావు, మీరు గ్రామాలకు వెళ్లి పాఠశాలల్లో ఖచ్చితంగా పనిచేయవలసిందే" అని వారికి గట్టిగా చెప్పాలి.

ఒకే ఉపాధ్యాయుడు రెండు లేదా మూడు సబ్జెక్టులను బోధించవలసిన పరిస్థితి కూడా ఉంది. ఆ విధంగా కాకుండా ఎవరి సబ్జెక్టు వారు చెప్పే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషను విస్మరించకుండా, దానిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.

మధ్యాహ్న భోజన పథకం విషయంలో ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది కనుక మంచి భోజనాన్ని వారికి ఏర్పాటు చేయవలసిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఆ పథకం అమలు కోసం అధికారులు మరియు ప్రజాప్రతినిధులు కూడా ఆకస్మిక తనిఖీలను నిర్వహించవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను.

మ.12.40

అందుమూలంగా ఈ విద్యా విధానంలో మనం ఖచ్చితంగా కొన్ని విలువలు పాటించే విధంగా ఈ ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకుంటుందని, అందుకు అధికారులు కూడా సక్రమంగా పని చేసి తమ తోడ్పాటు అందించాలని, ప్రభుత్వానికి, సమాజానికి ప్రయోజనం చేకూరే విధంగా, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానం నెరవేరే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను. పాఠశాల విధానంలో పిల్లలు బాగా చదువుకునేందుకు తగు సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. కొన్ని పాఠ్యాంశాలు మరీ కఠినంగా ఉంటున్నాయి, దానికి తగ్గట్టుగా పిల్లలపై ఒత్తిడి తెస్తున్నారు. పిల్లల్లందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు (నా మనవడితో సహా). కొంతమంది మంది పిల్లలు చదవలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తున్నది. ఒక సైకోగా తయారయ్యే పరిస్థితి వస్తోంది. కనుక ఒక నియంత్రణ ఉండే విధంగా చూడాలని ఈ విధ్యావిధానంలో నూతన విధానం తీసుకువచ్చి మంత్రిగారు చక్కగా పరిపాలన సాగించాలని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, ఈ ప్రాథమిక విద్య పైన మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. “విద్యలేని వాడు వింత పశువు” అనేది ఒక నానుడి . మీరు కానీ, మేము కానీ ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే, అది విద్య వల్లనే సంక్రమించింది కానీ మరొక విధంగా వచ్చింది కాదని నా అభిప్రాయం. గతాన్ని ఒకసారి నెమరు వేసుకుంటే విద్యావిధానం గురించి, ఆ రోజుల్లో పెద్దబాలశిక్ష అనేది ఒక పుస్తకంగా ఉండేది. అది ప్రాథమిక విద్యకు చాలా ఉపయోగపడేది. అ ఆ ఇ ఈలు గాని, దీర్ఘాలు గాని, హల్లులు గాని ఆందులో చాలా చక్కగా పొందుపరిచే విధానం ఉండింది. దాన్ని చక్కగా చదువుకునే విధానం కూడా అందులో ఉండింది. అప్పట్లో పాఠశాలల్లో చదువు చెప్పే ఉపాధ్యాయులకు గానీ, విద్యార్థులకు గానీ ఒక అవినాభావ సంబంధం ఉండింది. ఒక విద్యార్థి ఒక రోజు బడికి రాకపోతే, ఆ అబ్బాయి ఎందుకు బడికి రాలేదని, జ్వరము వచ్చిందా, లేదా వారింట్లో పరిస్థితి ఏమిటి అని వారి తల్లిదండ్రులతో వాకబు చేసే వారు. అటువంటి ప్రేమ ఆప్యాయతలుండినాయి. చాలా వరకు పేదవారికి పాఠశాలలకు వెళ్లేటప్పుడు సరైన తిండి ఉండేది కాదు. టీచర్లే వాళ్ల దగ్గరున్న క్యారియర్‌లోని బోజనాన్నే సర్దుకు తినేవారు. టీచర్ల చరిత్ర గమనిస్తే చాలా మంది టీచర్లే వాళ్ల జీతంలో కొంత భాగం వెచ్చించి పేద పిల్లలను చదివించి మంచి ఉన్నత పదవులకు తీసుకురావడం జరిగరింది. ప్రస్తుతం రాబోయే రెండు రోజుల్లో 5-9-2014న మనం గురుపూజోత్సవంగా డా.సర్వేపల్లి రాధాకృష్ణగారి జయంతిని జరుపుకోబోతున్నాం. ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉపాధ్యాయునిగా పని చేశారు. మా అదృష్టమేమంటే, ఆయన అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కూడా లెక్చరర్‌గా పనిచేశారు. కాబట్టి ఆ రకమైన చదువులు, పెంపుదల అప్పట్లో ఉండింది. కానీ నేడు ఈ కంప్యూటరు విధానంలో సత్సంబంధాలు చాలా వరకు తగ్గిపోయాయని నా అభిప్రాయం. ఎందుకంటే, చిన్న పిల్లవాడు మూడు సంవత్సరాలు వచ్చినప్పటినుంచి కేజి, యుకేజి, ఫస్ట్ క్లాస్ అనుకుంటూ వెళ్లడమే జరుగుతుంది తప్ప, పిల్లలకు, తల్లిదండ్రులకు టీచర్లకు మధ్య సరైన సత్సంబంధాలు లేవు. పల్లెటూళ్లలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించినట్లయితే అవి చాలా దయనీయంగా ఉన్నాయి. టీచర్లు సరిగా లేరు, ఒకవేళ టీచర్లు ఉన్నా చదువు బడి భవనంలో కూకుండా చెట్ల క్రింద చెపుతున్నారు. అక్కడ పాడుపడిన పాఠశాల భవనాలు ఆ గ్రామ కామందుల పశువుల కొట్టాలుగా, ఎరువుల మూటలను పెట్టుకునే గొడౌన్లుగా ఉంటున్నాయి. కేవలం అక్కడున్న పరిస్థితులను బట్టే తలిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలలకు పంపడంలేదు. కూలి చేసుకునే తలిదండ్రులైనా పది రూపాయాలు ఖర్చు పెట్టి ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారంటే అర్థమేమిటి? ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొని ఉన్న పరిస్థితులు, విద్యావిధానమే కారణం. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నామంటున్నారు, మరొక వైపు కాన్వెంట్ స్కూల్స్‌కి అనుమతి ఇస్తున్నారు. ఆ కాన్వెంట్ స్కూల్స్‌ను ఐదారంతస్తుల భవనాల్లో ఏర్పాటు చేస్తున్నారు. పిల్లలు 5కేజిల నుంచి 10 కేజిల బరువును తీసుకొని, వీపునేమో పుస్తకాల సంచి, మరలా చేతిలో క్యారియర్ బ్యాగును పట్టుకొని ఐదు అంతస్తులు ఎక్కి అక్కడ చదువుకొని రావాలి. పిల్లలు మధ్యలో రావడానికి, పోవడానికి చాలా కష్టం. వాడు ఉదయం 8 గంటలకు పైకి ఎక్కితే మరలా సాయంకాలమే క్రిందికి దిగే పరిస్థితి ఉంది. అందులో ఆట స్థలం కూడా ఉండటంలేదు. ఎక్కడ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు, ఆ పాఠశాల విధానం ఎలా ఉంది అనే విషయమై కూడా దయచేసి ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. పిల్లల ఆరోగ్యం చాలా అవసరం. ఆరు సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వరకే ఎముకల ఎదుగుదల జరుగుతుంది.

పిల్లవాడి బరువు కంటే పుస్తకాల బరువు ఎక్కువగా ఉంటుంది. ఆ పిల్లవాడు బరువును మోసి,మోసి గూని వస్తోంది. పిల్లవాడు కాన్వెంట్ స్కూల్లో చదువుతున్నాడని వాని గూనిని బట్టే చెప్పొచ్చు. కనుక పిల్లల ఆరోగ్యం మేధస్సు, ఎముకల ఎదుగుదల ఆరు సంవత్సరాలనుండి 12 సంవత్సరాల వరకు ఉంటుంది, కాబట్టి ప్రభుత్వం పాఠశాలలకు అనుమతి ఇచ్చేటప్పుడు ఆ పాఠశాల యొక్క పరిసరాలను, పరిస్థితులను గమనించి అనుమతి జారీ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డిఎస్సీ అనేది, చంద్రబాబునాయుడు గారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన విధానం. జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుడు పనిచేస్తున్నప్పుడు, పిల్లలు కూడా ఆయనతోపాటే అక్కడ చదువుకుంటుంటారు. కానీ మహిళా ఉపాధ్యాయులను ఎక్కడో ఉన్న మారుమూల గ్రామాలకు అంటే మడకశిరి తరువాత, పుట్టపర్తి తరువాత పోస్టింగ్ ఇస్తున్నారు. అంటే అయ్యవారమ్మ ఉదయమే లేచి 7.30 గంటలకు పాఠశాలకు వెళ్లాలంటే భర్తకు, పిల్లలకు వారి అవసరాలను చక్క బెట్టి హైదరాబాదు నుంచి పుట్టపర్తికి వచ్చే ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్‌లో బయలదేరడానికి, మేమందరం ప్రశాంతినిలయ ఎక్స్‌ప్రెస్‌లో పుట్టపర్తిలో దిగేసరికి 7.30 గంటలకే అయ్యవారమ్మలందరూ రైలు కొరకు కాచుకొని ఉంటారు. అంటే ట్రైన్‌లో పుట్టపర్తికి వెళ్లి, పుట్టపర్తినుంచి మరలా రెండు ఆటోలు మారి పాఠశాలకు వెళ్లి చదువు చెప్పి రావాలంటే, ఆ మహిళా ఉపాధ్యాయురాలి పరిస్థితి ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పిల్లవాడికేమైనా జబ్బు చేస్తే ఆమె బాధ చెప్పలేని పరిస్థితి, అయ్యో నేను రాత్రి ఎనిమిదింటి వరకూ ఇల్లు చేరలేకపోతున్నానే, పిల్లవాడు ఎలా ఉన్నాడో అని బాధపడే పరిస్థితుల్లో ఆమె ఏ విధంగా పాఠాలను బోధించగలదు? కనుక డిఎస్సీ విధానంలో పోస్టుల భర్తీ చేస్తున్నప్పుడు కానీ, బదిలీలు చేస్తున్నప్పుడు కానీ, జిల్లాలలకు దగ్గర మండలాల్లో మహిళా ఉపాధ్యాయులను వేయాల్సిందిగా కోరుతున్నాను. దూర ప్రాంతాలకు మగవారు వెళ్లినా, సాయంత్రమయ్యే సరికి వారు ఇళ్లు చేరుకుంటారు. కనుక ఈ విధంగా చేయడం వల్ల ఆమెకు మనం రక్షణ ఇచ్చినట్లుంటుంది, సహాయమూ చేసినట్లుంటంది. 'మళ్లీ బడికిపోదాం రా' అనే పథకం క్రింద చంద్రబాబునాయుడు గారు డ్రాపవుట్స్ పిల్లలందరికోసం అప్పట్లో కొన్ని బ్రిడ్జ్ పాఠశాలలను ప్రారంభించారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి, విద్యావిధానాన్ని ఒక అంశాంగా తీసుకుంటున్నారు కాబట్టి పాఠశాలల పరిస్థతిని పరిశీలించాలని కోరుతున్నాను. కాన్వెంట్ స్కూళ్లలో సగం హోమ్ తలిదండ్రులే చేయాల్సి వస్తుంది. ఆ చిన్న పిల్లవాడికి అంత హోమ్ వర్క్ ఇస్తే ఎలా చేయగలుగుతాడు? పొద్దున్నుంచీ సాయంత్రం వరకూ పాఠశాలలోనే ఉండాలి, మరలా రాత్రి 10 గంటల వరకు హోమ్ వర్క్ చేయాలంటే ఆ పిల్లవాడికి విశ్రాంతి ఎప్పుడుంటుంది? తలిదండ్రులకూ విశ్రాంతి లేదు, అటు విద్యార్థులకూ విశ్రాంతి లేదు. కనుక కాన్వెంట్ పాఠశాలలో హోమ్ వర్క్ తగ్గించాలి.

మ 12.50

గతంలో 1,245 ప్రభుత్వ స్కూళ్ళను తీసేస్తున్నామని చెప్పారు. కానీ వాటిని తిరిగి తెరిపించి, అవి సక్రమంగా నిర్వహించడానికి భవనాలను కూడా సరిగా చేయాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు కొత్తగా కస్తూరిబా స్కూళ్ళు, మోడల్ స్కూళ్ళు అని ఊరికి 4, 5 కిలోమీటర్ల దూరంలో కట్టించారు. కస్తూరిబా స్కూలు అనేది కేవలం ఆడపిల్లలకే. అందులో తల్లిదండ్రులులేని పిల్లలు, బీదపిల్లలు విద్యనభ్యసిస్తున్నారు. ఇటీవల ఒక కస్తూరిబా స్కూలుకు వెళ్ళాము. అది ప్రారంభించి నాలుగైదు నెలలైంది. కొత్తగా ప్రారంభించినదైనా అక్కడి

బాతురూమ్‌లోని ఫ్లోరింగ్ అంతా కూడా చెడిపోయి అనారోగ్యకరంగా ఉంది. ఈ పాఠశాలల్లో వార్డెన్స్ ఎవరూ లేరు. ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు. వార్డెన్స్‌ను నియమించి సరైన పరిరక్షణ, పరిశుభ్రత, భోజన వసతివంటి బాధ్యతలను అప్పజెప్పితే ఆ పాఠశాలలు సక్రమంగా నిర్వహించడానికి వీలవుతుంది.

మోడల్‌స్కూల్స్ కూడా సరైన పరిరక్షణ లేకుండా ఉంది. పర్యవేక్షణ చాలావరకు కరువైంది. కాబట్టే పిల్లలక్కడ వారి ఇష్టానుసారంగా ఆడుకోవడం జరుగుతోంది. ఆమధ్య ఒక స్కూలుకు వెళ్ళినప్పుడు ఒక మహిళా అటెండర్ ఆ స్కూలుని పర్యవేక్షిస్తోంది. గత మంత్రిగారి బంధువు, ఆ మంత్రిగారే నియమించారు కాబట్టి ఆమె పెత్తనమే జరుగుతోంది. కాబట్టి అటువంటివాటిని పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాము.

పాఠశాలలకు ఆటస్థలము చాలా ముఖ్యమైనది. వ్యాయామాలు లేక పిల్లలు ఎంతో అనారోగ్యానికి గురవుతున్నారు. వాళ్ళని ఆహ్లాదకరంగా ఉంచాలంటే వారికి ఒకటి, రెండు గంటలు వ్యాయామం అవసరం. కాన్వెంటు స్కూళ్ళకు ఆటస్థలం లేదు కాబట్టి ఎక్కడో ఉన్న ఆటస్థలానికి బస్సులో తీసుకెళ్ళి అక్కడ ఆడిస్తున్నారు. ఆ విధానాన్ని మార్చి కొన్ని రూల్స్‌ను పెట్టాల్సిన అవసరముంది. ఈ స్కూళ్ళకు మేము పర్మిషన్ ఇవ్వాలంటే ఆటస్థలము, అవసరమైన క్లాసు రూములు, ఉపాధ్యాయులుండాలనీ, బహుళ అంతస్తులు ఉండకూడదనే రూలు పెట్టి పటిష్టంగా అమలుచేయాల్సిన పరిస్థితి ఈరోజుంది.

సిలబస్ కూడా చాలావరకు మార్చాల్సిన అవసరముంది. ఎందుకంటే చిన్న ఉదాహరణ చెప్తాను. మా మనవరాలు రెండవ తరగతి చదువుతోంది. ఒకసారి వచ్చి అమ్మమ్మా మా టీచర్ ఫుడ్ మీద పద్యం వ్రాసుకురమ్మంది కాబట్టి ఫుడ్ మీద ఒక పద్యం చెప్పమంది. ఫుడ్ మీద ఏమి పద్యముంటుంది? ఏదో సుమతీ శతకంలాంటివి చదివిన వాళ్ళము ఫుడ్ మీద ఏమి పద్యముంటుంది? ఏమంటే ఇప్పుడు అదే కొత్త విధానం అంటారు. లడ్డూ బంతిలా గుండ్రంగా ఉంది. కానీ బంతి లడ్డు కాదు అనేది ఒక పద్యం. దానివల్ల ఈ పిల్లకి ఏమి అర్థమవుతుంది? ఈ పిల్లకి మెదడులోకి ఏమి పోతుంది? ఆ అమ్మాయికి ఏమి ఉపయోగకరంగా ఉంటుందో అర్థంకాదు. కానీ సిలబస్‌లో ఉంది కాబట్టి ఇది చదవాలి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఇవన్నీ నాలెడ్జికి సంబంధించిన అంశాలు. వాళ్ళకి నాలెడ్జ్ పెరుగుతుంది.

శ్రీమతి పమిడి శమంతకమణి : ఇంక సర్వశిక్షా అభియాన్ అని పెట్టారు. సర్వశిక్షా అభియాన్‌ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలకు పుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుంది. కానీ, ఆ పుస్తకాలు సకాలంలో అందడంలేదు. ఇక యూనిఫామ్స్ అయితే యూనివర్సల్ కొలతలు. కొంతమందికి ఆ యూనిఫామ్ లూజుగా ఉండడం, మరికొంతమందికి బిగుతుగా ఉండడంవల్ల ఒక చేత్తో పుస్తకాలను, మరోచేత్తో యూనిఫామ్‌ను లాక్కుంటూ వెళ్ళడం, లేదా ఇబ్బందిపడడం జరుగుతోంది. ఏ వయసు పిల్లలకి ఆ వయసు రీత్యా కొలతలిచ్చి ఆ యూనిఫామ్‌ను కుట్టిస్తే బాగుంటుంది. వాళ్ళు పుస్తకాలే మోస్తారా? యూనిఫామ్‌నే సరిచేసుకుంటూ వెళ్తారా? కాబట్టి వీటన్నిటిమీదా దృష్టి పెట్టాల్సిన అవసరముంది.

ప్రాథమిక విద్య అనేది జీవితంలో, విద్యా విధానంలో ఒక తొలిమెట్టు. ఆ మెట్టు సక్రమంగా ఎక్కి నాలుగుమెట్లు పైకి ఎక్కితే బాగుంటుంది కానీ తొలిమెట్టే జారుడు మెట్టు అయినప్పుడు ఆ విద్యావిధానంలో ఏ ఒక్కడూ ముందుకు రాలేడు. మొన్ననే బడి పిలుస్తోందని మన విద్యాశాఖమంత్రిగారు అనంతపూర్‌కు వచ్చి మన ముఖ్యమంత్రిగారితో ప్రారంభించడం జరిగింది. బడి పిలుస్తోంది అనగానే గంట కొట్టగానే గ్రామంలో ఉన్న పిల్లలంతా ఉత్సాహంగా వెళ్ళడానికి, తల్లిదండ్రులుకూడా ఉత్సాహంగా పంపడానికి వారికి కావలసిన సదుపాయాలు, ప్రభుత్వంద్వారా వచ్చే పారితోషకాలను, సంక్షేమ కార్యక్రమాలను చక్కగా అమలుచేసి వారిని ప్రోత్సహిస్తే బడి పిలుస్తోందనేదానికి సంపూర్ణ అర్థాన్ని చేకూర్చినట్లుంటుంది కాబట్టి మంత్రిగారు ఈ విషయాల మీద శ్రద్ధ పెట్టి ఈ ప్రాథమిక విద్యను మీరు ఘంటాపథంగా గంటకొట్టినట్లుగా తీసుకొస్తే కళాశాల విద్య, ఉన్నత విద్యవరకు మొదట్లో మీరిచ్చిన చిటికెన వ్రేలు ప్రోత్సాహం పెద్దయ్యాక భుజంమీద చెయ్యి వేసుకునే విధంగా వారు అభివృద్ధి చెందుతారని తెలియజేస్తూ ఈ అవకాశాన్నిచ్చిన మీకు నా ధన్యవాదాలు.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు : సార్, స్పెషల్ మెన్షన్ గురించి.

MR CHAIRMAN : Chandra Sekhara Rao Garu you can't force me to deviate from the rule. After Tea break, first item was Special Mention. In fact, I have called loudly as Special Mention. How can I deviate from the existing procedure? When I called you are not present in the House. Moreover, you are insisting me. You are a senior Member, you should not behave like that.

శ్రీ యం.వి.యస్ శర్మ : మంత్రిగారి సమాధానం అయిపోయిన తరువాత అయినా స్పెషల్ మెన్షన్‌కు అవకాశమివ్వండి. Sir, he went out side on some public work.

MR. CHAIRMAN : Mr. Sarma also recommending him to take up Special Mention. Let us give tomorrow morning. I will take special interest.

SRI P.J.CHANDRA SEKHARA RAO : Okay, Sir.

మిస్టర్ చైర్మన్ : ప్రాథమిక విద్యమీద ఇంకా గోవిందరెడ్డిగారు మాట్లాడాల్సి ఉంది. సతీష్‌రెడ్డిగారు, శ్రీనివాసులురెడ్డిగారు ఇప్పుడే పేరిచ్చారు. రెండు రోజుల నుంచి చర్చ నడుస్తోంది అప్పుడే ఎందుకు పేరివ్వలేదు?

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : చర్చ కొనసాగించారు కాబట్టి ఈ రోజు అవకాశామివ్వాలని అడిగాను సార్.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానిక సంస్థలు, అనంతపురం): ప్రాథమికవిద్య చాలా ముఖ్యమైనది. కొన్ని సలహాలు మాత్రం చెప్తాను. ఇప్పుడే శమంతకమణిగారు కూడా చెప్పారు. మూడు సంవత్సరాల వయసున్న విద్యార్థులు కూడా పెద్ద పెద్ద బ్యాగులు మోస్తున్నారు. దీనిపై కమిటీ వేసి ఈ బరువులను తగ్గించాలని దినపత్రికలలో కూడా వచ్చింది. అయినా దీనిపై చర్యతీసుకోలేదు. కానీ 5వ తరగతి వరకు హోమ్‌వర్కు ఇవ్వకూడదని ప్రభుత్వం ఒక చట్టం కూడా చేసింది.

మ. 01.00

ప్రైవేటు స్కూల్స్‌లో యూనిఫామ్స్ చాలా ఖరీదయ్యాయి. వాళ్లే యూనిఫామ్స్‌ని తయారు చేస్తారు, బయట మార్కెట్‌లో దొరకవు. ఒక్కొక్క విద్యార్థినుండి యూనిఫామ్స్ కోసం రూ. 2,000 వరకూ తీసుకుంటూన్నారు. పుస్తకాల విషయంలో కూడా ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్‌లో ఒకే సిలబస్ ఉండే విధంగా అవకాశం ఉందా? అదే విధంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్‌లో వేరు వేరు యూనిఫామ్స్ కాకుండా ఒకే యూనిఫామ్ పెట్టేందుకు వీలుంటుందా అని మీద్వారా కోరుతున్నాను. అదే విధంగా మన స్కూల్స్‌లో మంచి బిల్డింగులు, ఆటమైదానాలు ఉన్నాయి. మంచి ఉపాధ్యాయులున్నారు. మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం, మంచి యూనిఫామ్స్ ఇస్తున్నాము, పుస్తకాలన్ని ఉచితంగా ఇస్తున్నాము కానీ విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం లేదు. ప్రైవేటు స్కూళ్లలో ఈ సదుపాయాలేవీ ఉండవు, అధిక ఫీజులు చెల్లించాలి. అయినా కూడా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లకే వెళుతున్నారు. కాబట్టి మన విద్యావిధానంలో ఏదో లోపం ఉంది, ఆ లోపాన్ని సరిచేయడానికి మన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. మన పాఠశాలల్లో రాజీవ్ విద్యా మిషన్ వచ్చిన తరువాత భవనాలు అన్నీ బాగున్నాయి, కానీ మరుగుదొడ్ల సదుపాయాలు అరకొరగా ఉన్నాయి. మరుగుదొడ్ల సదుపాయాలు మెరుగుపరిచి, విద్యావిధానం కూడా కార్పోరేట్ స్థాయిలో వృద్ధి చేసినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థుల సంఖ్య మెరుగుపడుతుంది. మధ్యాహ్న భోజన పథకం విషయంలో కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. కర్ణాటకలో ఇస్కాన్ ద్వారా దాదాపుగా నాలుగు లక్షల మందికి భోజనం సరఫరా చేస్తున్నారు. వారు సరఫరా చేసే భోజనం మంచి పోషకవిలువలు కలిగి ఉంటుంది. మన ప్రభుత్వం వారు కూడా ఇస్కాన్ గురించి ఆలోచించాలని కోరుతున్నాను. పిల్లల పుస్తకాల భారం తగ్గించడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుంది. పిల్లల యూనిఫామ్స్ కూడా చాలా అధ్వానంగా ఉన్నాయి. ఆ కలర్స్ చూస్తే నాకే ఆశ్చర్యం వేసింది. ఆ కలర్ సెలక్షన్ ఎవరిదో తెలియదు. నిక్కరు ఒక కలర్‌లో ఉంది, చొక్కా ఒకలా ఉంది. కానీ ప్రైవేటు స్కూల్స్‌లో యూనిఫామ్ చక్కగా ఉంటుంది. ఈ విషయాలన్నింటిమీద ఒక కమిటీ వేసి, ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుంది. పాఠశాల విద్యకోసం దాదాపుగా రూ. 12,500 కోట్లు ఖర్చుపెట్టినప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. ఇక్కడున్న ప్రతీ ఒక్కరూ కూడా ఒక్కొక్క మండలంలో ఉండే స్కూల్స్‌ని తీసుకుని అక్కడ కావలసిన సదుపాయాలను కల్పించి విద్యావిధానాన్ని మెరుగుపరచగలిగితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. మనల్ని ఆదర్శంగా తీసుకుని మిగతావారు కూడా అలా చేస్తారని చెబుతూ, ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, ప్రాథమిక విద్యమీద మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రాథమిక విద్యమీద లఘు చర్చ నిన్న ప్రారంభమయ్యింది, ఈ రోజు కూడా కొనసాగుతోంది. ఉపాధ్యాయుడిగా పనిచేసిన నేను కూడా ఈ విషయం మీద మాట్లాడితే బాగుంటుందని ఈరోజు మాట్లాడుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఉపాధ్యాయులుగా పనిచేసిన అనుభవం ఉన్న లక్ష్మణరావుగారు, బాలసుబ్రమణ్యం గారు, అందరూ మాట్లాడారు. ఆ విషయానికి వస్తే శర్మగారే ఈ విషయం గురించి బి.ఎ.సి లో ప్రపోజ్ చేసింది.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : ప్రాథమిక విద్యా రంగం, విద్యారంగం లఘు చర్చలలో చాల కీలకమైనది. ఈ చర్చకు అనుమతించి ప్రతిపాదనలు చేసిన పెద్దలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ప్రాథమిక విద్యారంగంలో ఎన్ని ప్రతిపాదనలు చేసినా కూడా, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎన్ని పథకాలు అమలు పరిచినా, ప్రాథమిక విద్యారంగం రోజు రోజుకు వెనక్కి వెళుతోంది. కాబట్టి దీని మీద చర్చించే సందర్భమే కాకుండా, దీని మీద ప్రత్యామ్నాయాలు, భవిష్యత్తు ప్రణాళికకు కూడా ఈ రోజు రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేస్తున్న సందర్భం ఇది. ఈ యొక్క సందర్భంలో ప్రాథమిక పాఠశాలకు సంబంధించి నాకు తెలిసి, యాక్సెస్ పాఠశాలల పేరుతో అనేక పాఠశాలలని కోరుకున్నాం. ఆరోజుకి ఆ ప్రక్రియ బాగుంది. కానీ, later on ఈ pupil teacher ratio కు సంబంధించి అరవై మందికి ఇద్దరు ఉపాధ్యాయులు, తొంభై మందికి ముగ్గురు ఉపాధ్యాయులు ఆ పేరుతో ప్రధానమైన ప్రాథమిక పాఠశాలల్లో ఉదాహరణకు మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉండే పాఠశాలల్లో కూడా కాస్త ఉపాధ్యాయుల సంఖ్య తగ్గడం జరిగింది. ఆ ఉపాధ్యాయుల సంఖ్య తగ్గడంతో అటు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల వైపు తల్లిదండ్రుల ఆకర్షణ పెరిగింది. దీనిని ఎలా తప్పు పట్టడం అనే విషయంలో నిన్న సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పారు. రొంపిచెర్ల అనే గ్రామంలో రెండు వందల విద్యార్థులతో ఉండేది. ఇప్పుడు వందకు తగ్గింది. ఆ సందర్భంగా అక్కడ unemployees కి అవకాశం కల్పిస్తే, తిరిగి రెండు వందల మంది ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం జరిగింది. పదే, పదే ఈ మాట ఎందుకు చెబుతున్నామంటే, ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్ కొరత ఉన్నప్పుడు ఆ సబ్జెక్ట్ టీచర్స్ కొరత తీరి, అవి ఈరోజు చాలా ప్రగతి దాయకంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఫలితాలు కూడా ప్రగతి దాయకంగా వస్తున్నాయి. పదవ తరగతి ఫలితాలను బేరీజు వేసుకున్నప్పుడు, ఆ ఫలితాలు చాలా బేస్‌గా ఉన్నాయని అనుకుంటున్నారు. ఈరోజు ప్రాథమిక పాఠశాలల్ని ప్రగతి బాటలో నడిపించడానికి అనేకమైన ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆర్‌విఎమ్ అలాగే అంతకుముందు ఉన్నటువంటి డిపెప్ ద్వారా అనేక వేల కోట్లు పెట్టుకున్నప్పటికీ కూడా ఎందుకు వెనుకబడిపోతున్నాం. మన దేశంలో ప్రభుత్వ విద్యా రంగంలో చదువుతున్న ప్రాతిపదికగా అత్యధికంగా ఉన్నటువంటి ఫలితాలున్నటువంటి కేరళ లో 98శాతం, తమిళనాడు రాష్ట్రాలు మనకంటే కూడా చాలా ముందున్నాయి. ప్రపంచ దేశాల్లో అన్నీ కూడా ఈయొక్క విద్యారంగాన్ని దాదాపుగా ఆయొక్క ప్రభుత్వాలే మోస్తున్నాయి. దాంతో ఆయా దేశాలు ముందుకు పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితి చూసినట్లయితే విద్యారంగంలో అంతర్జాతీయంగా 74 దేశాలు పోటీ పడితే, మనది 73వ స్థానంలో ఉంది. మన దేశంలో మన రాష్ట్ర పరిస్థితి కూడా 17 వ స్థానంలో ఉంది. కారణమేమిటంటే ఈ సింగిల్ టీచర్ విధానం అంటే ఎంతమంది విద్యార్థులు ఉంటే దానిని బట్టి టీచర్ల సంఖ్యని నిర్ణయించడం. యాక్సెస్ పాఠశాలలు ఇప్పుడు ఎక్సెస్ అయ్యి, ఇప్పుడు ఇబ్బంది గా తయారయ్యింది. ప్రస్తుతం తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు కూడా లేని పరిస్థితి ఉంది. తరగతి గదికి కనీసం ఒక ఉపాధ్యాయుడిని కల్పించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ఆలోచన చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం వద్ద ఒక ప్రతిపాదన ఉంది, దాని గురించి ఆలోచిస్తున్నారని మాకు తెలిసింది. ఈ రోజు ప్రతీవిషయానికి చాలా యాక్టివ్‌గా, చురుకుగా స్పందిస్తున్న మన గౌరవ మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు ఇక్కడే ఉన్నారు. వీరి హయాంలో ప్రాథమిక విద్యావిధానం ఏ విధంగా పటిష్ట పరచాలో ఆలోచించాలి. ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చుపెడుతున్నప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. మొన్న కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఆవేదన వ్యక్తం చేసింది.

మ.01.10

రూ.55,000 కోట్లు సర్వశిక్షా అభియాన్ ద్వారా ఖర్చుపెడుతున్నప్పటికీ ఈ పర్యాయం కూడా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదనే ఆందోళనను కూడా కేంద్రం వ్యక్తపరచడం జరిగింది. అయితే, వీటన్నింటికీ ప్రతిబింబంగా ఉన్నటువంటి పరిస్థితులపై పెద్దలందరూ చర్చించారు. అయితే, నేను వాటి లోతుపాతుల్లోకి వెళ్లదల్చుకోలేదు. ఒకే ఒక్క మాట నేను మనవి చేస్తున్నాను. మన పొరుగు దేశమైన శ్రీలంకలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రాథమిక విద్యకయ్యే ఖర్చునంతా వంద శాతం ప్రభుత్వమే భరిస్తోంది. మనకంటే వెసులుబాట్లు ఏ మాత్రం అధికంగా ఉన్న దేశం కూడా కాదది. కాబట్టి, ఈ అవకాశాన్ని ప్రాతిపదికగా తీసుకుని, పూర్తి స్థాయిలో కనీసం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు కాకపోయినా, ప్రాథమిక విద్యారంగం అని దేన్నైతే మనం భావిస్తున్నామో, దాంట్లో ప్రయోగాత్మకంగా ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు అయ్యే ఖర్చును వంద శాతం పూర్తిగా ప్రభుత్వమే భరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఎందుకంటే, ప్రభుత్వ సెక్టార్ విద్యారంగాన్ని ఎక్కడ కేటాయించుకునిందో, అక్కడే ఇంటలెక్చువల్ క్రీమ్ అనేది వచ్చింది. అది సుస్పష్టంగా మనకు లభిస్తోన్న సమాచారం. విదేశాలతో పోల్చుకున్నప్పటికీ, మన దేశంలో ఉన్న సౌలభ్యం మేరకు, ఇతర రాష్ట్రాలతో పోల్చుకున్నప్పటికీ ఈ పరిస్థితి ఇక్కడ ఉన్నది. అందువల్ల ఈ దిశగా పూర్తి ప్రయోగాత్మకంగా ఉన్నత పాఠశాలలను బలపరుచుకోవడంలో సబ్జెక్టు టీచర్లు, ఫిజికల్ సైన్స్, ఇంగ్లీషు టీచర్లు అదనంగా వచ్చినప్పటికీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు అదనంగా కేటాయింపబడినప్పటికీ, 2004 తరువాత ఈ రోజు ఉన్నత పాఠశాలల పరిస్థితి చాలా మెరుగ్గా ఉందని గానీ, అత్యద్భుతంగా ఉందని గానీ చెప్పే సాహసం మేం చేయలేం. కానీ, చాలా మటుకు మెరుగ్గా ఉంది. అదే విధమైన అవకాశాలు ప్రాథమిక పాఠశాలల్లో కల్పించే క్రమంలో పర్యవేక్షణ కోసం ఒక ప్రధానోపాధ్యయుడి పోస్టును అక్కడ ఏర్పాటు చేసి, ఖచ్చితంగా తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నట్లుగా, ఈ రోజున ఉన్న పరిస్థితిని బట్టి, ఇంగ్లీషు టీచరుతోబాటు, ఇంకా తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం రెండూ కూడా స్కూళ్లలో ఉండేటట్టు చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది ఒక అభిప్రాయంగా నేను చెబుతున్నాను.

అదే విధంగా ఇందాక యూనిఫామ్స్ విషయంలో చాలా సూచనలు వచ్చాయి. యూనిఫామ్స్‌కు ఇచ్చే అమౌంట్‌ని తల్లిదండ్రులకే ఇచ్చి, వారు ఆ రెండు జతల బట్టలను కుట్టిస్తున్నారా, లేదా అనే దానిపై పర్యవేక్షణ ఉంచి, యూనిఫామ్స్‌కు కేటాయించే డబ్బు తల్లిదండ్రులకే ఇస్తే, వాళ్లు నాణ్యమైన గుడ్డని తీసుకుని ఆ కొలతలతో యూనిఫామ్స్ కుట్టిస్తారు. అలాగే, స్టిచ్చింగ్ చార్జెస్‌తో సహా వాళ్లకే డబ్బులిస్తే బాగుంటుందనేది కూడా మాకున్న అభిప్రాయం.

ఇకపోతే ఈ మిడ్ డే మీల్స్‌కు సంబంధించిన కార్యక్రమాన్ని కొన్ని సంస్థలకు అప్పజెప్పడం వల్ల, అవి చాలా మెరుగ్గా పని చేస్తున్నాయని, చాలా మంచి ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నాయని చెబుతున్నారు. కానీ, స్థానిక అవసరాలను బట్టి, తాజాగా వండిన ఆహారాన్నే ఆయా ప్రాంతాలను బట్టి, ఆ బిడ్డలకు అందజేసి, సౌకర్యవంతంగా ఆ మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తే బాగుంటుందనేది నా సూచన. అదే దిశగా సుప్రీంకోర్టు యొక్క ఆదేశాలు కూడా మనకున్నాయని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే – ఆయా ఆవాసంలో

పిల్లలుంటే, తల్లిదండ్రులుంటే, టీచర్ రిలేషన్‌షిప్ ఎక్కడ బాగా మెయిన్‌టెయిన్ అవుతుందో, అక్కడ ఆవిధమైన వసతులు కల్పించడానికి టీచర్–పేరంట్ అసోసియేషన్, టీచర్–పేరంట్–స్టూడెంట్ అసోసియేషన్ మొదలైనవన్నీ ప్రాథమిక విద్యలో గానీ, సెకండరీ విద్యలో గానీ ప్రధాన భూమిక పోషించవలసిన పరిస్థితి ఉన్నది.

అదేకాకుండా, అమెరికాలో ఎడ్యుకేషన్ సిస్టంని చూడండి. ఏ ఆవాసంలో ఉంటే, ఆ ఆవాసంలో మాత్రమే పిల్లల్ని చేర్చాలి. వారి విద్యాభ్యాసాన్ని ఎక్కడా నియంత్రణ చేయాలన్నది కాదు. ఎందుకంటే, పేరంట్‌కు టీచర్‌తో సంబంధం కొనసాగించుకునేందుకు ఆ విధానం అక్కడ చూపారు. ఇప్పుడున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రాథమిక విద్యారంగం పతనావస్థలో ఉంది. సెకండరీ ఎడ్యుకేషన్ కాస్త మెరుగ్గా ఉంది. హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మన చేతుల్లో లేదు. కనీసం ప్రాథమిక విద్యారంగాన్నైనా ఒక కృత నిశ్చయంతో, దీర్ఘ కాలిక ప్రణాళికగానే కాకుండా దీన్ని ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకోవాల్సిన అవసరముంది. ఆనాడు మాత్రమే ఇంటలెక్చువల్ క్రీమ్ అనేది వస్తుందనేదీ మాకున్న అభిప్రాయం.

తరువాత, ఈ విధి విధానాలు రూపొందించడం, పర్యవేక్షణకు సంబంధించిన అంశాలు పరిశీలిస్తే, వీటన్నింటికీ ప్రతిబంధకంగా జఠిలమై కూర్చుంటున్న సర్వీసు రూల్స్, కోర్టు ఆదేశాలు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటినీ అతిక్రమించే అవకాశం మనకిప్పుడు కలిగింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన సందర్భంలో, ప్రత్యేకమైన సర్వీసు రూల్స్ ద్వారానో, ఒక విధానం ద్వారానో, పేర్లు మార్చుకునే క్రమం ద్వారానో మనం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఎందుకంటే, మాకు తెలిసి ప్రాథమిక విద్యా రంగానికి సంబంధించి, మండల విద్యాధికారి పోస్టు అనేది లోకల్ బాడీ ఫెసిలిటీకి లోబడి ఉన్నది కాదు. గతంలో ఉన్న డి.ఐ. పోస్టులు మాత్రమే లోకల్ బాడీ ఫెసిలిటీ కలిగి ఉండేవి. ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఎందుకంటే, పర్యవేక్షణే లేకపోతే చాలా జఠిలమైన సమస్యలు వస్తున్నాయి. ఇదే సందర్భంలో ప్రత్యేక రాష్ట్రంగా మన నుండి వేరుపడిన తెలంగాణా రాష్ట్రం కూడా ఈ విద్యారంగ సమస్యల్ని పరిగణనలోకి తీసుకోవడంలోను, విధివిధానాలు రూపొందించుకోవడంలోను ఒక అడుగు ముందుకు వేస్తోంది. మరి ఆ అడుగుల్లో మెరుగులున్నాయా, పొరపాట్లున్నాయా అనేది పరిశీలించి, ఆచితూచి అడుగులు వేసే పరిస్థితుల్లో మన మంత్రివర్యులు, అధికారులు కూడా ఆలోచన చేస్తున్నారు. ఈ సమస్యలన్నింటినీ మరింత దీర్ఘకాలికంగా కొనసాగకుండా, స్పాంటేనియస్‌గా వాటిని సెటిల్ చేసే విధంగా సమస్యల పరిష్కారంలో కాస్త ముందు జాగ్రత్తతో, వేగవంతంగా వ్యవహారం ఉండాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో క్వార్టర్లీ పరీక్షలు దాదాపుగా దగ్గరకు వస్తున్నాయి. ఈ పరిస్థితి సందర్భంగా చాలా కీలకమైన నిర్ణయాల్లో అందరి అభిప్రాయాలను కూడా నేరుగా పరిశీలనలోకి తీసుకుని, కొన్ని అంశాలను ఇప్పటికే మంత్రివర్యులు చాలా నిక్కచ్చిగా చెప్పారు. ఉపాధ్యాయ వర్గాల ఎం.ఎల్.సి.లతో వారు చర్చలు జరిపిన సందర్భంలో, అకడమిక్ ఇయర్‌కు ఎటువంటి ఇబ్బందీ రాని విధంగా ఈ రేషనలైజేషన్స్, ట్రాన్స్‌ఫర్స్ ఉండాలని కోరుతున్నాను.

ఇంకొకటేమంటే – ఒక టీచర్ మధ్యలో రిటైరైతే పరిస్థితేంటన్నది చూడాలి. ప్రస్తుతం రిటైర్మెంట్ వయోపరిమితి మరో రెండేళ్లు ఉంది కాబట్టి, ఆ సమస్య ఉత్పన్నం కాకపోవచ్చు. కానీ, భవిష్యత్తులో ఎప్పుడైనా, ఎక్కడైనా అకడమిక్ ఇయర్ మధ్యలో టీచర్ రిటైరైతే, అతన్ని అకడమిక్

ఇయర్ చిట్టచివరి వరకు కంటిన్యూ చేసే ఒక పద్ధతి ఉండాలి. ఇది గతంలోనూ కొనసాగింది. ఆ పద్ధతిని కూడా తిరిగి చూడాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ ప్రాథమిక విద్యని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలంటే కృత నిశ్చయంతో కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణను అడ్డుకునే దిశగా మన ప్రయత్నాలుండాలి. పూర్తిగా అడ్డుకోవాలని చెప్పలేం గానీ, వాటిని అధిగమించే దిశగా మన పాఠశాలలు రూపకల్పన కావాలి.

ఈ రోజు పాఠశాలలను చూడండి. డ్రాపౌట్స్ లేవనుకుంటున్నాము గానీ, డ్రాపౌట్స్ ఉంటున్నారు. సంచార జీవనం చేస్తున్న వారి బిడ్డలు ఎక్కడుంటున్నారు, వారి జీవనం, వారి నివాసం ఎక్కడుంటుందో కూడా మనం తేల్చుకోలేని పరిస్థితి ఉంది. సంచార జీవనం చేస్తున్న వారికి ఆవాసమేర్పరిచి, మైగ్రేషన్ ఎక్కువౌతున్న ఈ పరిస్థితుల్లో పట్టణ ప్రాంతాల్లో అవుట్‌స్కర్ట్స్‌లో ఉండే ప్రాంతాలకు పోతే విపరీతమైన విద్యార్థులు అక్కడుంటున్నారు.

నేనైతే, తిరుపతి సరిహద్దుల్లో ఉన్న రెండు, మూడు స్కూళ్లను చూశాను. అక్కడ రెండు తరగతి గదులు, 150 మంది పిల్లలున్న కరకంబాడి ప్రాథమిక పాఠశాలను చూశాను. ఇది నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యింది. అట్లాంటివి అవుట్‌స్కర్ట్స్‌లో చాలా పాఠశాలలుంటున్నాయి. ఇక్కడ చదివే వాళ్లు ఎవరయ్యా అనంటే – వ్యవసాయం సంక్షోభంలో పడి, ఆర్థికంగా నష్టపోయి ఎక్కడోచోట తలదాచుకోవాలని వచ్చిన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతుల బిడ్డలే వీరంతా. కాబట్టి, ఆ అవుట్‌స్కర్ట్స్‌లో ఉంటున్న పాఠశాలలకు కావాల్సిన ఉపాధ్యాయులని నియమించడంలో గానీ, తరగతి గదులను కేటాయించడంలో గానీ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రభుత్వం వ్యవహరించవలసిన ప్రత్యేకమైన పరిస్థితి ఉన్నదనే విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ అవుట్‌స్కర్ట్స్‌లో ఉన్న పాఠశాలలకు తగు ప్రయారిటీ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

ఈ విద్యా రంగంలో అనేక మేనేజ్‌మెంట్లు కొనసాగుతున్నాయి. ఏ జీఓ వచ్చినా తరువాత పంచాయతీ రాజ్ సంస్థల సంఖ్య ఎక్కువగా ఉంది కాబట్టి.. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన మేనేజ్‌మెంట్లకు తక్షణం జీతాలు వస్తుంటాయి. కానీ ఎయిడెడ్ స్కూళ్లకు, మున్సిపాలిటీ స్కూళ్లకు మాత్రం రావు. ఐదారు నెలల పాటు జీతాల కోసం యుద్ధం చేయాల్సిన ప్రత్యేకమైన పరిస్థితులు రాష్ట్రంలో ఉంటున్నాయి. అటువంటి పరిస్థితులు తలెత్తకుండా, విద్యా రంగానికి సంబంధించిన మేనేజ్‌మెంట్లు వివిధ రకాలుగా ఉంటున్నా కూడా, చిట్టచివరికి జీతాలు తీసుకునేది మాత్రం ప్రభుత్వం వద్ద నుండే కాబట్టి, రకరకాల పద్దుల్లో, రకరకాల విధానాలతో అయినా కూడా తక్షణం వాళ్లకు జీతాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు ఒక ప్రత్యేకమైన మార్గాన్ని ఎంచుకోవాలని, నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు మంత్రివర్యులను కోరుకుంటున్నాను.

1.20 & 1.30 pm

అధ్యక్షా, ప్రాథమిక విద్యా రంగాన్ని పరిరక్షణ కోసం చేసే వ్యూహంలో క్లస్టర్ స్కూల్స్‌లో అన్ని వసతులను కల్పించి, ఆ స్కూల్స్ లో 5 తరగతి గదులు ఉండేటట్లు, పాఠశాల ఆవరణ ఉండేటట్లు, ఆట స్థలం ఉండేటట్లు, అక్కడకు వస్తూనే ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి తీరాలని తల్లిదండ్రులు అనుకునే విధంగా ఒక ప్రయత్నం చేయడానికి ఈరోజు మనకు ఒక అవకాశముంది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇతర ఉపాధ్యాయ సంఘాలతోపాటు మేము కూడా ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటామని తెలియజేస్తున్నాము. అటువంటి

అవసరాలను తీర్చగలిగినటువంటి స్కూల్సను మోడల్ స్కూల్స్ అనండి, ఇంకొకటి అనండి, ప్రాథమిక స్థాయిలో తీసుకురావాల్సిన ప్రత్యేక పరిస్థితి ఉంది. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున ఉంటే అద్భుతమైన లక్ష్యాలను ప్రాథమిక విద్య లోపల సాధించి తీరగలుగుతామనే ఒక సంపూర్ణమైన విశ్వాసం నాకుంది. హైస్కూల్‌లోనే నా ఉపాధ్యాయ జీవితం ప్రారంభమైంది. ఆ సంపూర్ణమైన విశ్వాసంతో నేను చెబుతున్నాను. ఎందుకంటే.. సబ్జెక్ట్ టీచర్ల కొరత తీరిన తరువాత ఉన్నత పాఠశాలలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో చూశాం. ఈరోజు స్టూడెంట్స్, ఉపాధ్యాయుడు రేషియోతో నిమిత్తం లేకుండా తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి ఆ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణ ఉండే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ఆలోచన చేయాలని, ఆ దిశగా అడుగులు వేయడానికి సంపూర్ణమైన ప్రయత్నాలు ఉంటున్నాయని, ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ఇంకా నా ప్రసంగాన్ని ఏ మాత్రం ముందుకు తీసుకుపోకుండా, రిపిటీషన్స్ లేకుండా మాట్లాడి ఉంటాను. వీటన్నిటిని కూడా క్రైటీరియాగా తీసుకొని ప్రాథమిక విద్యను అందరూ పరిరక్షించండని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎందుకంటే నిన్న, ఈరోజు బాలసుబ్రహ్మణ్యం గారితో మొదలు పెట్టి, శ్రీనివాసులు రెడ్డి గారు, శ్రీనివాసులు నాయుడు గారు, లక్ష్మణరావు గారు, రామ మోహన్ గారు, చంద్రశేఖరరావు గారూ, నాగేశ్వరరావు గారు, రుద్రరాజు పద్మరాజు గారు, నన్నపనేని రాజకుమారి గారు, శమంతకమణి గారు, గోవింద రెడ్డి గారు, ఇంకా మరికొంతమంది సభ్యులు మాట్లాడి చాలా విలువైన సమాచారాన్ని ఇచ్చారు. వారందరికి ముందుగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇప్పుడు ఒక చిన్న కొటేషన్‌ను చెబుతాను. 'అందరం దగ్గరకు చేరడం ఒక ఆనందం, అందరం కలసి ఉండడం ఒక ప్రగతి, అందరం కలసి పనిచేయడం ఒక విజయం' ఈరోజు ఇక్కడ అందరం కలసి ఒక మంచి ఆలోచన చేసి పనిచేయాలనుకోవడం ఇది ఒక ప్రారంభమని అనుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : కొటేషన్ బాగుంది.

(హర్షధ్వానాలు)

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, మనందరికి కూడా తెలుసు. కచ్చితంగా ప్రాథమిక విద్యలో సంస్కరణలను తీసుకువచ్చి ప్రక్షాళన చేయడమనేది నిజంగా ఒక మహా యజ్ఞంలాగా ఉంది. ఎందుకు ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతను ఇవ్వాలంటే.. ప్రాథమిక విద్య అనేది ఒక భవనానికి ఫౌండేషన్ ఎలాంటిదో విద్యకు ప్రాథమిక విద్య అలాంటిది. ఫౌండేషన్ బాగుంటేనే బిల్డింగుకు లైఫ్ ఉంటుంది. దీర్ఘకాలం మన్నుతుంది. దానిపైన ఎన్ని అంతస్తులను వేసుకున్నా నిలబడగలుగుతుంది. సభ్యులు చెప్పినట్లుగా ప్రాథమిక విద్య దశలోనే వ్యవస్థ లోపభూయిష్టంగా ఉంటే మనం ఏమి చేసినా తరువాత ఆ లక్ష్యాలను చేరే విధంగా ఉండదు కాబట్టి ఈ ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసరముంది. ఒక సుదీర్ఘ ప్రయాణాన్ని అయినా తొలి అడుగుతోనే మొదలుపెట్టాలి. కచ్చితంగా తొలి అడుగుతోనే సంస్కరణలను తీసుకువస్తామని నాకైతే నమ్మకం ఉంది. ప్రాథమిక విద్య అభివృద్ధి కోసం ఇంతమంది పెద్దల సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రత్యేకించి ఈ హౌస్‌కున్న ప్రాధాన్యత ఏమిటంటే.. సభ్యులలో చాలామంది గ్రాడ్యుయేట్స్, టీచర్లు ఉన్నారు కాబట్టి వాళ్లు ప్రాక్టికల్‌గా ఇన్నేళ్ల అనుభవంతోటి వారు ఇచ్చిన

సలహాలను, సూచనలను చాలా సీరియస్‌గా కన్సిడర్ చేయాల్సిన అవసరముంది. అందుకే, నేను మంత్రిగా పదవీ, భాధ్యతలు చేపట్టిన తరువాత ముందుగా ఆంధ్రా యూనివర్శిటీలో 15 యూనివర్శిల ఉప-కులపతులతోనూ, రిజిస్ట్రార్లతోనూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉన్నత విద్యకు సంబంధించి ఎటువంటి ఇన్‌పుట్స్ కావాలి, ఏ విధమైన రిమార్కులు చేయాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలని చెప్పి వాళ్ల అభిప్రాయాలను సేకరించడానికి దాదాపు ఏడెనిమి గంటల పాటు సమావేశాన్ని నిర్వహించి ప్రతి యూనివర్శిటీ ప్రొఫైల్ ఎప్పుడు స్టార్ అయింది, ఎలా ఉంది, వాళ్ల యొక్క ఇనిషియేటీవ్స్ ఏమిటి? వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి అనే వాటి మీద వివరంగా అడిగి ఒక రిపోర్టును తీసుకోవడం జరిగింది. అది అయిన తరువాత, ప్రాథమిక విద్యకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఎంఈవోలతో ఒక సమావేశం పెట్టడం జరిగింది. బహుశా నాకు తెలిసి, విద్యా శాఖ మంత్రి స్థాయిలో నేరుగా ఎంఈవోలతో సమావేశం పెట్టినట్లు ఎక్కడా లేదు. అటువంటిది, మా ప్రిన్సిపుల్ సెక్రటరీ, డైరెక్టర్ కలిసి మూడేసి జిల్లాల డీఈవోలు, ఆర్జేడీలు, ఎంఈవోలతో ఒక వర్క్‌షాపును పెట్టి exactగా మీకున్న సమస్యలేమిటి? ఎందుకు ప్రాథమిక విద్య మీద ఫిర్యాదులు వస్తున్నాయి? వాటిని పరిష్కరించడానికి ఏమి చేయాలని ఫీల్డ్ లెవల్లో ఉన్న వారితో కూడా ఒక మీటింగ్‌ను పెట్టడం జరిగింది. తరువాత ప్రాథమిక విద్యా రంగానికి సంబంధించి అన్ని ముఖ్యమైన ఉపాధ్యాయ సంఘాలను పిలిచి వారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? సర్వీస్ రూల్స్ కావచ్చు, మిగతా సమస్యల గురించి వారితో మాట్లాడడం జరిగింది. ఆరోజు మన గౌరవ సభ్యులు కూడా ఆ సమావేశానికి రావలసి ఉన్నా ఇక్కడ ముఖ్యమంత్రి గారి రిప్లై ఉన్నందున మిస్ అయ్యారు. తరువాత కూడా టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సీలందరితో కూడా ఎప్పటికప్పుడు ఇష్యూల మీద మాట్లాడుతూనే ఉన్నాం. ఎందుకంటే.. ఫీల్డ్ లెవల్లో అనుభవమున్న వాళ్లు కాబట్టి, పాజిటివ్ సజెషన్స్ ఇచ్చే వాళ్లు కాబట్టి వాళ్ల సలహాలను కూడా పాజిటివ్‌గానే తీసుకుంటాము. భవిష్యత్తులో కూడా వాళ్లందరి ఆలోచనలతో ముందుకు వెళ్లి ప్రాథమిక విద్యలో సంస్కరణలను తీసుకురావడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సభ్యులు మాట్లాడుతూ మలాల గారు చెప్పిన మాటను కోట్ చేశారు. “A Teacher, a Book, a Pen, a Pencil can change the whole world” మార్పు తీసుకువస్తుందని చెప్పారు. తప్పకుండా దానిని దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఆలోచిస్తున్నాం. అయితే, ఇక్కడ ఒక చిన్న విషయాన్ని చెప్పవలసిన అవసరముంది. మన ఆలోచనలేమో ఆకాశంలో ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి పాతాళంలో ఉంటున్నాయి. ప అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం. ప్రాథమిక విద్యలో సంస్కరణలను మొదలు పెట్టాలంటే అది ఒక్క ప్రభుత్వం యొక్క ఇనిషియేషనే కాదు, విద్యా శాఖ మంత్రితోపాటు, అధికారులు, యూనియన్ లీడర్లు, తల్లిదండ్రులు, స్కూల్స్ మేనేజ్‌మెంట్ ప్రతి ఒక్కరు కూడా దీనిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. ఇది ఏ ఒక్క వ్యక్తి వల్ల అయ్యేది కాదు. ప్రభుత్వం ఇనిషియేట్ చేసి కొన్ని చట్టాలను తీసుకువచ్చి రూల్సును తయారుచేస్తుంది. కొన్ని ఆర్డర్స్‌ను పాస్ చేయవచ్చు. కాని, దాని ఇంప్లిమెంటేషన్ దగ్గరకు వచ్చేసరికి క్షేత్ర స్థాయిలో అందరి సహకారం కావాలి. అదృష్టం కొద్దీ ఇక్కడున్న సభ్యులంతా చాలా పాజిటివ్‌గా మీరు మంచి చేయండి, మేము సపోర్ట్ చేస్తామని అంటున్నారు. దానిని కూడా నేను పాజిటివ్‌గా తీసుకొని ఈ రిఫార్మ్స్‌ను తప్పనిసరిగా మొదలుపెడతాం. నిన్న చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ చాలా సెన్సిబుల్‌గా ఒక మాట అన్నారు. లక్షలాది మంది మంత్రులు వచ్చారు, పోయారు, మీరు కూడా ఆ కోవలోనే ఉంటారా లేక మీరు అన్న మాటను నిలబెట్టుకుంటారా అని అనడం జరిగింది. తప్పనిసరిగా మన హయాంలో విద్యా శాఖలో ఒక మార్పును చూపిద్దామని అనుకుంటున్నాం కాబట్టి అందరూ సహకరించాలని కోరుతున్నాను. తప్పకుండా చేసి చూపిస్తాం.

ఆలాగే ఈ సందర్భంగా ఈ రాష్ట్రం యొక్క విజన్ ఏమిటి, విద్యా రంగానికి ఎటువంటి ప్రాధాన్యతలను ఇవ్వవలసిన అవసరం ఉందనే విషయం మీద చర్చించాల్సిన అవసరముంది. రాష్ట్రం విడిపోయిన తరువాత బడ్జెట్‌కు సంబంధించి మనం డెఫిసిట్‌లో ఉన్నాం. రాష్ట్రం విడిపోయిన తరువాత రెండవ నెల నుండి, మూడవ నెల నుండి ఉద్యోగులకు జీతాలు ఎలా ఇవ్వాలనేది తెలియని పరిస్థితిలో ఉన్నాము. అటువంటి పరిస్థితిలో కూడా చంద్రబాబునాయుడు గారు ఒక మాట చెప్పారు. ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైన అంశం. ప్రాథమిక విద్య ఫౌండేషన్ కాబట్టి దానిలో మనం కాంప్రమైజ్ కావడం లేదు. దానికి లిమిట్స్ లేవు. మీరు ఎటువంటి ఇన్నోవేటివ్ స్కీమ్స్‌ను పెట్టాలని ఆలోచన చేస్తున్నారు, మీరు ఎటువంటి కొత్త స్కీంలను తీసుకురావాలని ప్లాన్ చేస్తారో చేయండి. దానికి బడ్జెట్ లిమిట్ లేదని చెప్పడమే కాదు బడ్జెట్‌లో ప్రాథమిక విద్యకు దాదాపు రూ.11వేల కోట్లను కేటాయించడం జరిగింది. అంతే కాకుండా, రాష్ట్రంలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత, సాంకేతిక ఇలా రకరకాల శాఖలతో విద్యా శాఖ ఉండి ఒక సమన్వయం లేకుండా ఉంది. ఏదైనా ఒక ఇష్యూను ఫైనలైజ్ చేయాలంటే ఇది మా శాఖ క్రిందకు రాదు, మా శాఖ క్రిందకు రాదు అనేది కాకుండా ఉండడానికి విద్యా శాఖలన్నింటిని ఒకే గొడుగు క్రిందకు తీసుకువచ్చి దానికి మానవ వనరుల అభివృద్ధి శాఖ అని పేరు పెట్టడం, దానికి ఒకే మంత్రిని పెట్టి మొత్తం అంతా సమన్వయంతో ముందుకు వెళ్లాలని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో హ్యూమన్ రిసోర్సెస్ మంత్రి ఉండడం ఇదే మొదటిసారి. ఈ విధంగా పెట్టి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి, ప్రక్షాళన చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న చంద్రబాబునాయుడు గారికి కూడా ఈ సందర్భంగా మనస్పూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. నిన్న, ఈరోజు ప్రాథమిక విద్య మీద చాలా చర్చ జరిగింది. సభ్యులు చాలా విలువైన సలహాలను, సూచనలను ఇచ్చారు. అయితే ఇది అసెంబ్లీలోనో, శాసన పరిషత్తులోనో చర్చ సందర్భంగా కాకుండా నిరంతరాయంగా జరగవలసిన ప్రాసెస్. ఎందుకంటే మనం ఎప్పటికప్పుడు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ దానిని అప్‌డేట్ చేసుకుంటూ సంస్కరణలను చేసుకోవాలి. మార్పులను తీసుకురావాలి కాబట్టి అందుకే హ్యూమన్ రిసోర్స్‌కు సంబంధించి ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. దానికి ఫ్రీ యాక్సిస్ పెడుతున్నాం. ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సీలు, టీచర్లు, ప్రజలు, విద్యార్థులు ఎవరైనా చెప్పవచ్చు. ఎప్పటికప్పుడు వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి మనం ఏ విధంగా ఓవర్‌కం కావాలి, క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను అందించడానికి ఏ విధంగా మార్పులు తీసుకురావాలనే దాని మీద నేరుగా చెప్పేదానికి ఒక వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. వెబ్‌సైట్ ఓపెన్ చేసిన తరువాత అందరికి తెలియజేయడం జరుగుతుంది. ఈ ప్రభుత్వం యొక్క వయస్సు 85, 86 రోజులు మాత్రమే. ఈ 85 రోజులలో కూడా నేను విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత చేసిన పనులలో నాలుగైదింటిని ముందుగా సభ దృష్టికి తీసుకువచ్చిన తరువాత సభ్యులు చెప్పిన వాటి గురించి మాట్లాడుకుందాం.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మార్కులను జెఈఈ ర్యాంకుల కోసం కలపకపోవడం వల్ల మన తెలుగు విద్యార్థులు నష్టపోవడం జరుగుతుందని చెబితే వెంటనే కేంద్ర హ్యూమన్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంట్ మంత్రి గారికి లెటర్ వ్రాయడం, దానికి వారు కూడా వెంటనే అంగీకరించి మొదటి సంవత్సరం మార్కులను కూడా కలపడం వల్ల ఎన్నో వేల మంది తెలుగు విద్యార్థులు జెఈఈ మెయిన్స్‌కు వెళ్లడానికి అవకాశం దొరికింది. అలాగే, ఎంసెట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వంతో ఏర్పడిన వివాదాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ప్రభుత్వం యొక్క వాదనను

సమర్థవంతంగా తెలపడం వల్ల మనకు అన్యాయం జరగకుండా చూడడం జరిగింది. అలాగే, తెలంగాణ ప్రభుత్వం కోరిన విధంగా కౌన్సిలింగ్‌ను పొడిగించకుండా ఆదేశాలు ఇచ్చారు. దానితోపాటు, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం మనకు ఏవైతే 11 ఇనిస్టిట్యూట్స్ వచ్చాయో వాటిని ఎక్కడ పెట్టాలనే విషయం మీద 13 జిల్లాల కలెక్టర్లతో చర్చించడం, ఏ ఏ ఇనిస్టిట్యూట్‌కు ఎంత భూమి కావాలనే దాని మీద మ్యాపింగ్‌ను తయారు చేసి, ఏ ఏ ఇనిస్టిట్యూషన్లను ఎక్కడ పెట్టాలో ఐడెంటిఫై చేసి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ ఆ సైట్స్‌ను విజిట్ చేసి వాటిని ఫైనలైజ్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను.

తరువాత, అల్లూరి సీతారామరాజు గారి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా చేస్తే బాగుంటుందనే డిమాండ్ చాలా సంవత్సరాలుగా ఉంది. ఆయన జయంతి ఉత్సవాలను ఈ సంవత్సరం అధికారికంగా చేయడం జరిగింది. దానికి బ్రహ్మాండంగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఆయన మనకు ఒక మంచి ఇన్స్పిరేషన్. ఆయన జీవితం స్టూడెంట్స్‌కు రోల్ మోడల్‌గా ఉంటుందని దానిని ప్రభుత్వ కార్యక్రమంగా చేపట్టడం జరిగింది. అంతే కాకుండా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటి చేపట్టిన అక్షర కార్యక్రమం బడి పిలుస్తోంది అనే కార్యక్రమం. ఏదైతే, డ్రాపవుట్స్, మీడ్‌డే మీల్, అలాగే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిగతా అన్ని సమస్యలకు సంబంధించి అడ్రస్ చేస్తూ ఒక స్పెషల్ డ్రైవ్ పెడితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఈ బడి పిలుస్తుందనే ప్రోగ్రాంను అనంతపూర్‌లో స్టార్ట్ చేసి నెల్లూరులో క్లోజ్ చేయడం జరిగింది. ఒక ఏడు రోజులు స్పెషల్ డ్రైవ్ పెట్టి చేయడం జరిగింది. రికార్డు ప్రకారం వాళ్లు చెప్పిన ఫిగర్స్ కొద్దిగా అటు, ఇటూ ఉండవచ్చు కాని, తప్పనిసరిగా దాని ఇంపాక్ట్ ఉంది. డ్రాపవుట్స్ తగ్గాయి. ఆ కార్యక్రమమంలో ఫిజికల్‌గా ఎం.ఎల్.ఏలు., ఎం.ఎల్.సీలు, కలెక్టర్లు, టీచర్లు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు కాబట్టి ఫీల్డ్ లెవల్లో ఉన్న సమస్యలు ఏమిటో వాళ్ల నోటీసుకు వచ్చాయి. అలాగే అధికారులు కూడా దీనిలో యాక్టివ్‌గా రోల్ ప్లే చేసి ఉన్న సమస్యలను సార్ట్ అవుట్ చేయడం జరిగింది. ఆ ఒక్క వారం మాత్రమే పెట్టడం కాకుండా కంటిన్యూయస్‌గా ఆ స్పిరిట్‌ను కంటిన్యూ చేయాలని నిర్ణయం తీసుకుంటున్నాము. అలాగే, విద్యా రంగానికి సంబంధించిన ఎం.ఎల్.సీలు ఎవరైతే ఉన్నారో వారితో, అధికారులతో త్వరలోనే ఒక సమావేశం పెట్టబోతున్నాం. సమావేశం పెట్టి మనం ఏమైతే చేయాలని ఆలోచిస్తున్నామో వాటన్నిటిని ఆచరణలోకి తీసుకువచ్చే విధంగా మనం ఎక్కడ నుండి మొదలు పెట్టాలనే దాని మీద నిర్ణయం తీసుకుందాం. ఎందుకంటే అన్నింటిని ఒకేసారి స్టార్ట్ చేసినా కూడా ప్రాక్టికల్‌గా చేయలేము. కాబట్టి దేనితో స్టార్ట్ చేద్దాం, దేనిని ముందు మొదలు పెడదామనే దాని మీద గౌరవ సభ్యులతో కూడా మాట్లాడి గైడ్‌లైన్స్‌ను తయారుచేసుకొని ముందుకు వెళతామని తెలియజేస్తున్నాను.

దీనితోపాటు, ముఖ్యంగా విద్యారంగంలో మనం తీసుకోబోతున్న చర్యలు ఏమిటనే వాటి మీద చెప్పాల్సిన అవసరం ఉంది. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న డిఎస్సీని పెడతామని ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆచరణలోకి తీసుకువస్తూ రేపు 5 వ తేదీన డిఎస్సీ అనౌన్స్‌మెంట్ ఇవ్వాలనే కృత నిశ్చయంతో ఉన్నాము. రేషనలైజేషన్ విషయానికి వస్తే, రేషనలైజేషన్ మీద ప్రతి ఒక్క సభ్యుడు ఫీల్ అవుతున్నారు. దాదాపు 15500 మంది అన్‌వాంటెడ్ సర్‌ప్లస్ టీచర్లున్నారు. అంటే టీచర్, విద్యార్థుల నిష్పత్తి ఒక చోట 1:10 ఉంటే, మరొకచోట 1: 200 రేషియోలో ఉంది. సాక్షాత్తు, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం అయిన కుప్పంలో చూస్తే 900 పోస్టులలో 572 ఖాళీలున్నాయని అధికారులు డేటా ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్‌: అవి ఎప్పటి నుండి ఖాళీగా ఉన్నాయి?

శ్రీ గంటా శ్రీనివాసరావు: నేను మంత్రి అయిన తరువాత కనుక్కుంటే గత మూడు సంవత్సరాల నుండి 572 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇది ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం. దాదాపు 60, 70 శాతం పోస్టులు ఖాళీగా ఉంటే ఎలాంటి విద్యను ఆశించవచ్చో మనం అర్థం చేసుకోవచ్చు. ఖాళీలున్నాయని తెలిసినా కూడా మనం ఏమీ చేయలేని పరిస్థితులు అప్పుడున్నాయి. కొంచెం కష్టమైనా సరే, ఇబ్బంది అయినా సరే అందరూ సహకరించాలని కోరుతున్నాను. తప్పనిసరిగా ప్రాథమిక విద్యా రంగంలో మనం మార్పులు తీసుకువద్దాం. దీనిని కచ్చితంగా ఇంప్లిమెంట్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ డిఎస్సీ సెలక్షన్ అయి ఉపాధ్యాయుల నియామకానికి కొంత టైం పడుతుంది కాబట్టి వచ్చే విద్యా సంవత్సరం లోపు డ్రాపవుట్స్ లేకుండా చూడడానికి విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు రోజుల క్రితం జీ.ఓ కూడా జారీ చేయడం జరిగింది కాబట్టి విద్యా వాలంటీర్లను నియమించుకోవడం జరుగుతుంది.

దీనితోపాటు ఒక అకౌంటబిలిటీ, రెస్పాన్సిబిలిటీ ఉండే విధంగా టీచర్ల యొక్క పరిస్థితి ఏమిటి? పిల్లల యొక్క పరిస్థితి ఏమిటి? వాళ్లు అసలు పాఠశాలకు వస్తున్నారా? లేదా? వస్తే ఎంత సేపు ఉంటున్నారు, ఎప్పుడు వెళ్లిపోతున్నారనే విషయాలను ట్రాన్సపెరెంట్‌గా ఉండే దానికి బయోమెట్రిక్ సిస్టంను ప్రవేశ పెట్టాలనుకుంటున్నాం. దాని కోసం ప్రయోగాత్మకంగా పశ్చిమ గోదావరి జిల్లాను ఎంపిక చేయడం జరిగింది. ఆ జిల్లాలో బయోమెట్రిక్ సిస్టంను ప్రవేశ పెట్టి దాని రిజల్టును చూసి ఫీడ్ బ్యాక్ బాగుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేద్దామనేది ప్రభుత్వం యొక్క ఆలోచన. ఆధార్ లింక్‌తో మొత్తం టోటల్ విద్యా వ్యవస్థకు సంబంధించి ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు, అన్ని కార్యక్రమాల వివరాలను కంప్యూటరైజ్ చేసి అకౌంటబిలిటీ వచ్చే విధంగా చేస్తాం.

దానితోపాటు ఆడియో, వీడియో లెర్నింగ్‌ను ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాం. ఇప్పుడు ఎడ్యుకేషన్ సిస్టం ఎలా ఉందంటే.. గ్లోబలైజేషన్ తరువాత ప్రపంచ స్థాయిలో పోటీ విపరీతంగా పెరిగింది. మనం ఇంకా పాత పద్ధతులను, ట్రెడిషనల్ సిస్టమ్స్‌ను అవలంభిస్తున్నాము. దానిలో కొన్ని మంచే ఉంది. కాదనను. అయితే దీనితోపాటు, మనం వరల్డ్ లెవల్లో పోటీ పడాలంటే ఇ-టెక్నాలజీని కూడా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. దాని కోసం విశాఖపట్టణం జిల్లాలోని మధురవాడలోని సక్సెస్ స్కూల్లో ఆడియో, వీడియో లెర్నింగ్‌ను ప్రారంభించడమే కాకుండా నేరుగా రెండు గంటలు అక్కడ ఉండి ఆ ఆడియో, వీడియో డెమాన్‌స్ట్రేషన్‌ను చూసిన తరువాత పిల్లలతో మాట్లాడాను. అలాగే, తల్లిదండ్రులతో మాట్లాడాను. టీచర్లతో మాట్లాడాను. అందరూ చాలా పాజిటివ్‌గా రెస్పాన్స్ ఇచ్చారు. వింటే దానిని మరల జ్ఞప్తికి తెచ్చుకోవాలి. కాని చూస్తే దానికి సంబంధించిన ఇంపాక్ట్ కనపడుతుందని, మాకు మెమరీ బాగా ఉంటుందని, యూజ్‌ఫుల్‌గా ఉంటుందని విద్యార్థులు చెప్పడం జరిగింది. పైలట్ ప్రాజెక్టు క్రింద ముందు ఒక జిల్లాలో చేసి దాని రిజల్టును చూసి రాష్ట్ర వ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేయాలని అనుకుంటున్నాం.

దానితోపాటు, కొన్ని వర్క్‌షాపులను కండక్ట్ చేస్తే బాగుంటుందని మన వాళ్లు కొంతమంది చెప్పారు. ఆ వర్క్‌షాపులను కూడా కచ్చితంగా కండక్ట్ చేస్తాము. తరువాత, స్కూల్స్ మేనేజ్‌మెంట్ కమిటీలను re-construct చేయాలనే ఆలోచన కూడా ఉంది. దానిలో సభ్యులు చెప్పిన విధంగా ఎన్‌జీఓలను, వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ను ఇన్‌వాల్వ్ చేస్తూ, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాము. దానితోపాటు డైట్, ఎస్‌ఈఆర్టీని బలోపేతం చేయాలని చెప్పారు. వాటి గురించి సభ్యులతో మరల మాట్లాడడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వాటిని బలోపేతం చేయాలంటే ఏ విధంగా చేయాలో సభ్యుల అభిప్రాయాలను తీసుకొని చేస్తామని తెలియజేస్తున్నాను. దీనితోపాటు ఎన్‌ఆర్‌ఐలను కూడా ఇన్‌వాల్వ్ చేస్తే బాగుంటుందని, వాళ్లు స్కూల్స్ అడాప్ట్ చేసుకుంటే బాగుంటుందని చెప్పారు. మొన్న జరిగిన బడి పిలుస్తుందనే కార్యక్రమానికి నెల్లూరు జిల్లా కొవ్వూరు నియోజకవర్గానికి నేను వెళ్లినప్పుడు ఆరోజు మీటింగ్‌లో కూడా చెప్పాం. దీని మీద ఇప్పటికే ముఖ్యమంత్రి గారు పాజిటివ్‌గా ఓ.కె అని చెప్పి  ఆయనే స్వయంగా ఒక లెటర్ తయారు చేసి అప్పీల్ చేద్దామని చెప్పారు. ఎన్‌ఆర్‌ఐలే కాదు,  ఇక్కడున్న వాళ్లు కూడా ఎవరైతే టోటల్ రెస్పాన్సిబిలిటీ తీసుకుంటారో అంటే  ఒక వ్యాపారవేత్త కావచ్చు, సీనియర్ పొజిషన్‌లో ఉన్న ఆఫీసరు కావచ్చు, ప్రతి ఒక్కరు కూడా తాము చదువుకున్న స్కూలుకు కొంత కంట్రిబ్యూట్ చేయమని, అడాప్ట్ చేసుకొమ్మని, ఒక క్లాస్ రూంను కాని, ఒక బ్లాకును కాని నిర్మించడానికి కంట్రిబ్యూట్ చేయమని అప్పీల్ చేస్తూ ఒక లెటర్‌ను వ్రాద్దామని ఆలోచిస్తున్నాం. దానికి కొన్ని నార్మ్స్‌ను పెట్టి సపోజ్ రూ.10లక్షలు ఇస్తే ఆ క్లాసు రూంను వాళ్ల పేరున, లేకపోతే ఇంకా కొంచెం ఎక్కువ అమౌంట్‌ను ఇస్తే ఒక బ్లాక్, లేదు ఇంకా ఎక్కువ మొత్తం ఇస్తే స్కూల్ బిల్డింగు మొత్తాన్ని ఆయన పేరు మీద పెట్టేటట్లుగా  కొన్ని గైడ్‌లైన్స్‌తో ప్రిపేర్ చేస్తున్నాము. నారాయణ గారు నెల్లూరులో ఓరుగంటి రుక్మిణమ్మ అనే స్కూల్‌ను అడాప్ట్ చేసుకున్నారని చెప్పాను.  ఒకప్పుడు 30, 40 మంది పిల్లలున్న స్కూల్‌ను ఆయన ఆడాప్ట్ చేసుకొని ప్రకటనలు ఇస్తే ఈరోజు అది మాగ్జిమమ్ స్ట్రెంగ్త్‌కు వచ్చి, ఈరోజు ఆ స్కూల్లో అడ్మిషన్లకు డిమాండ్ వచ్చింది. ఆయన  సక్సెస్‌ఫుల్‌గా ప్రూవ్ చేసి చూపించారు. కాబట్టి కమిట్‌మెంట్‌తో చేస్తే ఏ పని అయినా తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం నాకు కూడా ఉంది కాబట్టి తప్పకుండా చేద్దామని తెలియజేస్తున్నాను.

అన్నింటికన్నా ముఖ్యమైనది స్కిల్స్ అప్‌గ్రెడేషన్. ఇది చాలా విలువైన పాయింట్.  ఈరోజు మన పిల్లలు ఎలా ఉంటున్నారంటే.. బాగా  చదువుకుంటున్నారు. అకడెమిక్‌గా 10కు 10 పాయింట్లు, లేకపోతే నూటికి నూరు మార్కులు వస్తున్నాయి తప్ప extra curricular activities పిల్లలకు ఉండడం లేదు. 10 వ తరగతిలో మొదటి ర్యాంకు వచ్చిన పిల్లవాడు బయటకు వెళ్లి చిన్న సమస్య ఏదైనా వస్తే దానిని ఎదుర్కొనే పరిస్థితి అతనికి ఉండడం లేదు. దానికి కారణం  కేవలం ఒక రోబోలాగానో, ఒక మిషన్ లాగానో అతనిని సాన బెట్టి, మార్నింగ్ నాలుగు గంటల నుండి రాత్రి పది గంటల వరకు చదివించడం ద్వారా అకడమిక్‌గా ఉంటున్నారు తప్ప extra curricular activities ప్లే స్కూల్స్ కాని, గ్రౌండ్స్ కాని లేకపోవడం,  డ్రాయింగ్ కావచ్చు, క్రాఫ్ట్స్ మొదలైనవి లేకపోవడం కావచ్చు.  క్రియేటివిటీ ఉండడం  లేదు. ఒక మూస పోసిన విధానంలో విద్య ఉంటుంది కాబట్టి దానిని  కచ్చితంగా మార్చవలసిన అవసరం ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను తయారుచేసి అమలుపరచాలనుకుంటున్నాము. విశాఖపట్టణంలో మనకు స్టీల్ ప్లాంట్, పోర్టు, షిప్ యార్డు ఇటువంటివి చాలా ఉన్నాయి. దాని కోసం నేను విశాఖ పట్టణం కలెక్టర్ గారితో మాట్లాడుతున్నాను. వాళ్లందరూ కూడా కార్పోరేట్ రెస్పాన్సిబిలిటీ క్రింద కొంత కంట్రి బ్యూట్ చేయాల్సిన అవసరం ఉంది. సుధా ఫౌండేషన్స్ లాంటి వరల్డ్ వైజ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఉన్న ఫౌండేషన్ వాళ్లను  స్కిల్డ్

డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూషన్స్ ఒక దానిని విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి లాంటి పట్టణాలలో మనం ఏర్పాటు చేసి స్కిల్డ్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలను కండక్ట్ చేసుకుంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఇనిషియేట్ చేశాం. దానిని కూడా వర్కవుట్ చేస్తున్నాం.

మ. 1.40

వీటితోపాటుగా అక్షరాస్యతా శాతం పెరగడానికి, డ్రాపౌట్స్ తగ్గడానికి ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అనుకున్నాము. మధ్యాహ్న భోజన పథకంలో అనేక సమస్యలు ఉన్న మాట వాస్తవం. ఒకచోట నేను విజిట్ చేసినప్పుడు చాలా ఆశ్చర్యకరమైన సంఘటనలు కనిపించాయి. ధరలను బట్టి కూడా మెనూ ఉంటోంది. కాబట్టి, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకుని అమౌంట్ ఎంత పెంచాలనే దానిపై కూడా సమీక్షించి, మార్చవలసిన అవసరం ఉన్నది. గౌరవ సభ్యులు శ్రీ మెట్టు గోవిందరెడ్డి గారు చెప్పినట్లు, కొన్ని ప్రైవేటు ఏజెన్సీల ద్వారా, ఇస్కాన్, అక్షయపాత్ర వంటి కొన్ని స్వచ్ఛంద సంస్థలు, లాభాపేక్ష లేని సంస్థల ద్వారా విద్యార్థులకు ఏ విధంగా మేలు చేయవచ్చు అనేది కూడా మేము ప్రయత్నం చేస్తాము.

ఉపాధ్యాయుల సర్వీసు రూల్సుకు సంబంధించి చాలా అడ్డంకులు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో ఏదైనా ఇన్‌క్లూడ్ చేయాలన్నా, ఇంప్లిమెంట్ చేయాలన్నా ఎమ్ఈవోలు చాలా అవసరం. అటువంటి ఎమ్ఈవో పోస్టులు దాదాపు 60, 70 శాతం ఖాళీలు పెట్టుకుని మనం ఇక్కడ నుండి ఏ ఆదేశాలు జారీ చేసినా కష్టమే. న్యాయపరమైన కేసులు కూడా ఉంటున్నాయి. ఏదో ఒక సంవత్సరమంటే ఫరవాలేదు. కానీ, 5, 6 సంవత్సరాల కంటే ఎక్కువగా ఈ లీగల్ కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. అవసరమైతే అందరితో మాట్లాడి, out of the court సెటిల్ చేసుకోవడానికి మనం ప్రయత్నం చేయాలి. సర్వీసు రూల్సును కూడా మనం సార్టవుట్ చేసుకోవాలి. గౌరవ సభ్యులందరూ అంగీకరించి, సహకరిస్తే performance linked encouragement guidelines తయారు చేద్దాము. అది నా స్థాయి నుండి కింద స్థాయి వరకూ ఎవరైనా సరే బాధ్యతగా పనిచేస్తే ఎంకరేజ్ చేద్దాము, పనిచేయకపోతే శిక్షిద్దాము. ఇందులో మళ్ళీ, అసోసియేషన్లు, గ్రూపులు లేకుండా చూడాలి. ఈ విధానంలో పారదర్శకంగా ఉండి ఎవరైతే బాధ్యత తీసుకుని పనిచేస్తారో వారికి ఇంక్రిమెంట్లు ఇచ్చి, లేదా better placement choice ఇచ్చి, పనిచేయని వాళ్లకి punishment ఇచ్చే విధానం లేకపోతే ఈ విధానంలో జవాబుదారీతనం రాదు. ఇందుకు సహకరించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను. వీటన్నిటితోపాటు విద్యావ్యవస్థలో మోరల్స్, ఎథిక్స్ చాలా ప్రధానమైనవి. విద్యార్థి దశ నుండి నైతిక విలువలను పెంపొందించడం చాలా అవసరం. Education is for life not for living. ఏదో ఒక వ్యవస్థలో ఉన్నామనేది కాకుండా పిల్లవాడు బయటకు వెడితే వాళ్ల attitude ఎలా ఉందనే విధానాన్ని మనం ప్రాథమిక విద్యా స్థాయి నుండే పెంపొందించాలి. అమెరికాలో ఒక పాఠశాలలో ఒక పిల్లవాడు రివాల్వర్ తీసుకుని కొంతమందిని పిట్టలను కాల్చినట్లు కాల్చేశాడు. ఆ పిల్లవాడి బిహేవియర్ ఎందుకలా ఉందని అంచనా వేయగలిగినవాడు ఉపాధ్యాయుడే. అందుకని ముందు నుండి పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి. గతంలో టి.వి., ఇంటర్నెట్‌లు లేవు. పెద్ద బాలశిక్ష చదువుకునేవారు. ఉమ్మడి కుటుంబాలలో అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్య భోజనం అయ్యాక కథలు చెప్పేవారు. చందమామ కథలు, బాలమిత్రలు ఉండేవి. వాటిలో ప్రతికథలోనూ మనం ఎలా ఉండాలనే నీతి ఉండేది. ఇప్పుడవన్నీ పోయాయి. ఐ.టి. రివల్యూషన్ వచ్చిన తరువాత మంచి ఎంత ఉన్నదో, చెడు కూడ అంతే

ఎక్కువైంది. ఇంట్లో తల్లితండ్రులు టి.వి.లో వార్తలు చూస్తుంటే, పిల్లలు ఇంటర్నెట్ చూస్తున్నారు. మానవ సంబంధాలు కూడా ఈ విధంగా తయారవుతున్నాయి. వీటిని ఖచ్చితంగా మనం మార్చవలసిన అవసరం ఉంది. పేపర్లలో అడ్వర్టైజ్‌మెంట్‌లు కూడా చూస్తుంటే ఆల్ ఇండియా నెం. 1, పదవ తరగతిలో 10కి 10 పాయింట్లు అని హోరెత్తిస్తున్నారు. వీటిపై మనం తగు చర్యలు తీసుకోవాలి. మా స్కూలులోంచి బయటకు వచ్చిన వాళ్లు మంచి మార్కులతోపాటు, మంచి నైతిక విలువలతో బయటకు వస్తారని ప్రచారం చేసుకునేలా చేయాలి. ఒక మంచి పౌరుడుగా విద్యార్థి బయటకు వస్తాడని చెప్పినప్పుడు విద్యావ్యవస్థలో మంచి మార్పు వచ్చినట్లే అధ్యక్షా.

MR. CHAIRMAN: Now-a-days, no parent prefers to send their wards to Government Schools.

శ్రీ గంటా శ్రీనివాసరావు ః అది కొంత వరకు వాస్తవమే అయినప్పటికి ప్రస్తుతం ప్రాథమిక విద్యలో 62 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. కొన్ని అస్తవ్యస్త పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం పాఠశాలల్లో కొన్ని మంచి క్వాలిటీలు ఉన్నాయి. మంచి ఫ్యాకల్టీ ఉన్నది. క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారు. గతంలో బ్రతకలేక బడిపంతులు అయితే, ఇప్పుడు బ్రతుకు చూపించేవాడు బడిపంతులు అనుకోవచ్చు. Teachers are academic leaders. విద్యార్థికి ఏం కావాలన్నా అందుకు తగ్గట్లుగా మలచేది ఉపాధ్యాయుడే. విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రభావం చాలా ఉంటుంది. ఇంతకుముందు శ్రీమతి నన్నపనేని రాజకుమారి అన్నట్లు –

“గురుర్బ్రహ్మా, గురుర్ విష్ణు ః, గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః “

దైవం కంటే ముందు గురువు పేరు చెప్పారు పెద్దలు. కొన్ని చోట్ల ఉపాధ్యాయులు విద్యార్థులను ఇబ్బంది పెట్టవచ్చు, గ్రీన్ ఫీల్డ్ లాంటి పాఠశాలల్లో కొన్ని సంఘటనలు కూడా జరిగాయి. ఏవో కొన్ని సంఘటనలు జరిగినప్పటికీ ఎక్కువ భాగం ఉపాధ్యాయులే మార్గదర్శకులనడంలో ఎటువంటి సందేహం లేదు. రాష్ట్రపతి అయినా, ఛైర్మన్ అయినా ఎవరైనా సరే గురువు ఎదురయితే నమస్కారం పెట్టవలసిందే. అటువంటి ఉన్నతమైన ప్రొఫెషన్ ఇది. తమిళనాడు, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో విద్యావిధానం ఏ విధంగా ఉన్నదో చూసి అధ్యయనం చేయడానికి ఒక కమిటీని వేసి, అవసరమైతే ఆ ఫీల్డ్‌లో ఉన్నవారిని కూడా ఇన్‌క్లూడ్ చేసుకుని చేయాలనే ఆలోచన ఉన్నది. దాంతో పాటు దేవాదాయ శాఖను కూడా కలుపుకొని వెళ్లాలనే ఆలోచన ఉన్నది. సింహాచలం దేవస్థానం వంటి దేవస్థానాల ఆర్థిక సహాయంతో K.G. to P.G. లేదా ఒక ఇంజనీరింగ్ కాలేజీ వంటివి ఇన్‌వాల్వ్ చేస్తాము.

గౌరవసభ్యులందరూ చక్కటి సలహాలు ఇచ్చారు. ఆర్‌టిఏ యాక్టును అమెండ్ చేసి 6 నుండి 14 సంవత్సరాలు కాకుండా, వయసును తగ్గించాలని అంటే 6 సంవత్సరాలు కాకుండా 3 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు చేయాలని సభ్యులు కోరారు. అయితే, ఇందుకు సంబంధించి ఎక్కువ భారత ప్రభుత్వ గైడ్‌లైన్స్ ఉంటాయి. దానిని మార్చడం అంత త్వరగా సాధ్యం కాదు. ఇది చాలా సున్నితమైన అంశం. అయినా, చేయవలసిన అవసరం ఉన్నది. విద్యా కమీషన్ అనేది ఏర్పాటు చేయాలని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. అయితే, అది విద్యా కమీషనా లేక ఎక్స్‌పర్ట్స్ కమిటీనా అనేది కొంచెం ఆలోచించి చేస్తాము. మెజారిటీ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకుని అధికారులతో సంప్రదించి చేస్తాము. Almost same wave length లో మేము

కూడా ఆలోచిస్తున్నాము. వీటన్నిటికంటే ముఖ్యంగా క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేసే విషయంలో ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది. అయితే, 5 కి.మీ. రేడియస్‌లో పెడదామా, 10 కి.మీ. రేడియస్‌లో పెడదామా అనే విషయాలు పరిశీలించి, మంచి ఫాకల్టీ, మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని అనుకుంటున్నాము. కెరీర్ కోసం, బయటకు వెళ్లి మెరుగవడానికి గాను విద్యార్థికి ఇంగ్లీషు విద్యకు ప్రాధాన్యతనివ్వాలి. At the same time తెలుగు భాష ఆప్షన్ కాకుండా కంపల్సరీ చేయాలనేది మా ఉద్దేశ్యం.

పాఠశాలల్లో మౌలికసదుపాయాలను, కాంపౌండ్ వాల్స్‌ను, డ్రింకింగ్ వాటర్‌ను, టాయిలెట్స్‌ను కల్పించేందుకు మా అధికారులు జిల్లా స్థాయి నుండి పూర్తి స్థాయి నివేదికలు తెప్పించుకుంటున్నారు. దీనితోపాటు టీచర్లు ఎక్కడైతే పనిచేస్తున్నారో అక్కడే వారు నివాసముండేలా చర్యలు తీసుకోమని కొంతమంది సభ్యులు సలహాలు ఇచ్చారు. అది కూడా మేము మాట్లాడి టీచర్లు కనీసం మండల హెడ్‌క్వార్టర్స్‌లోనైనా ఉండేట్లు చర్యలు తీసుకుంటాము. విద్యా సంవత్సరం వృథా కాకుండా చూడాలని కొందరు మిత్రులు కోరారు. దానిని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము. యూనిఫామ్ విషయంలో కూడా సభ్యులు చక్కటి సూచనలు సలహాలు ఇచ్చారు. కొన్ని చోట్ల ఓవర్ సైజ్ కావడం, సరిపోకపోవడం, స్టిచింగ్ ఊడిపోవడం వంటివి చూస్తున్నాము. ఇప్పటి వరకూ కూడా స్థానికంగా ఉండే స్కూలు వాళ్లకే ఇచ్చేశాము.

మ.01.50

స్కూలు ఐడెంటిటీ ఉండే విధంగా వారు రకరకాలుగా చేస్తూ ఉన్నారు. సైజులు ఆ విధంగా ఉండడానికి అవసరం లేదు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలు ఎవరు, వారి వయస్సు, వారి ఫిజిక్ ఆధారంగా దుస్తులను ముందుగా ప్లాన్ చేసుకుని చేయవచ్చు. పిల్లల పేరెంట్స్‌కు ఇస్తే ఎలా ఉంటుందని గౌరవసభ్యులు అన్నారు. అది కూడా ఒక మంచి ఆలోచన. దానిని కూడా పరిశీలిస్తామని నేను తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు ఇంకా అనేక విషయాల గురించి చెప్పారు. నా ఉద్దేశ్యం ఒక్కటే. మనం చేసే ప్రయత్నాలు విజయం సాధించడం కోసం అందరూ కలిసి కృషి చేద్దాము. ప్రస్తుతం మంత్రిగారి పిల్లలూ ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం లేదు, శాసనసభ్యుల పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదవడంలేదు. ఆ పాఠశాలల్లో చదువుచెప్పే ఉపాధ్యాయుల పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలలనేవి ఛైర్మన్‌గారి మనవలు, మనవరాళ్లు, ఇక్కడున్న అందరి పిల్లలూ, IAS అధికారుల పిల్లలూ కూడా ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే పరిస్థితి రావాలి. కాబట్టి, ప్రభుత్వ పాఠశాలలకు ఏమి చేయాలో ఆ విధంగా చేయవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం ఒక విజన్‌తో ముందుకు వెళుతుంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు మన రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ హబ్‌గా చేయాలని ఎంతో ఆసక్తిగా ఉన్నారు. “బడ్జెట్‌కు పరిమితి లేదు. కమిట్‌మెంట్‌తో ప్లాన్ చేయండి” అని విద్యారంగాన్ని ఆయన ప్రోత్సహించడం జరుగుతోంది. ఖచ్చితంగా ఆయన విజన్‌కోసం మన రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ చేయడం కోసం అందరి సహకారంతో ఒక మంచి ప్రయత్నంతో ముందుకు వెళదామని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖరరావుకి మరొకసారి తెలియజేస్తున్నాను, “సవాలక్ష మంత్రులలో ఒక మంత్రిగా నేను ఉండకుండా నాదైన మార్కును చూపించి” ఒక మంచి విద్యాశాఖమంత్రిగా నేను ముందుకు వెళతానని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The House is adjourned to meet tomorrow at 10.00 a.m.

(Then the House adjourned at 1. 52 p.m. to meet again
on 04.09.2014 at 10.00 a.m.)

***